www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

బుధవారం | 5-6-2024 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 21 సంచిక (Issue) : 156 | శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, వసంతరుతువు, వైశాఖమాసం, బహుళపక్షం; తిథి: చతుర్దశి రా. 7.55 తదుపరి అమావాస్య నక్షత్రం: కృత్తిక రా. 9.16 తదుపరి రోహిణి; వర్జ్యం: ఉ. 9.55-11.26; దుర్ముహూర్తం: ఉ. 11.47-12.39; అమృతఘడియలు: రా. 6.59-8.30; రాహుకాలం: మ. 12.00-1.30; సూర్యోదయం: 5.43; సూర్యాస్తమయం: 6.43 | రాజమహేంద్రవరం సిటీ

Rajamahendravaram | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

ప్రభంజనం

ఏపీ తీర్పు @ 2024

మంత్రుల పరాజయం


పినిపే విశ్వరూప్
అమలాపురం


చెల్లుబోయిన వేణు
రాజమండ్రి రూరల్


దాడిశెట్టి రాజా
తుని


తానేటి వనిత
గోపాలపురం

వైసీపీ ఎమ్మెల్యేలంతా ఓటమి


చిర్ల జగ్గిరెడ్డి
కొత్తపేట


తోట త్రిమూర్తులు
మండపేట


పొన్నాడ సతీష్
ముమ్మిడివరం


విప్పర్తి వేణుగోపాల్
పి.గన్నవరం


పిల్లి సూర్యప్రకాష్
రామచంద్రపురం


గొల్లపల్లి సూర్యారావు
రాజోలు


తోట నరసింహం
జగ్గంపేట


ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి
కాకినాడ సిటీ


కురసాల కన్నబాబు
కాకినాడ రూరల్


దవులూరి దొరబాబు
పెద్దాపురం


వంగా గీత
పిఠాపురం



వరుపుల సుబ్బారావు
ప్రత్తిపాడు


నాగులాపల్లి ధనలక్ష్మి
రంపచోడవరం


సత్తి సూర్యనారాయణరెడ్డి
అనపర్తి


తలారి వెంకటరావు
కొవ్వూరు


జి.శ్రీనివాసనాయుడు
నిడదవోలు


మార్గాని భరత్‌రామ్
రాజమండ్రి సిటీ


జక్కంపూడి రాజా
రాజానగరం

ఎమ్మెల్యే విజేతలకు డిక్లరేషన్ ఫారాలు


డిక్లరేషన్ ఫారం అందుకుంటున్న కాకినాడ సిటీ ఎమ్మెల్యే విజేత వనమాడి కొండబాబు


కాకినాడ రూరల్ ఎమ్మెల్యే విజేత పంతం నానాజీ


పెద్దాపురం ఎమ్మెల్యే విజేత నిమ్మకాయల చినరాజప్ప


జగ్గంపేట ఎమ్మెల్యే విజేత జ్యోతుల నెహ్రూ


ప్రత్తిపాడు ఎమ్మెల్యే విజేత వరుపుల సత్యప్రభ


డిక్లరేషన్ ఫారం అందుకుంటున్న తుని ఎమ్మెల్యే విజేత యనమల దివ్య


పిఠాపురం ఎమ్మెల్యే విజేత పవన్‌కల్యాణ్ తరఫున డిక్లరేషన్ ఫారం అందుకుంటున్న నాగబాబు, వర్మ

అభ్యర్థుల ఓట్ల శాతం వివరాలు

అసెంబ్లీ	పోలైన ఓట్లు	గెలిచిన పార్టీ	అభ్యర్థి	మెజారిటీ	టీ/జ/బీ ఓట్లు	శాతం	వైసీపీ ఓట్లు	శాతం	కాంగ్రెస్ ఓట్లు	శాతం	ఇతరులు	శాతం	నోటా	శాతం
1.కాకినాడ సిటీ	1,77,184	టీడీపీ	వనమాడి కొండబాబు	56,572	1,13,014	63.78	56,442	31.85	2,138	1.20	4,144	2.33	1,446	0.81
2. కాకినాడ రూరల్	2,06, 439	జనసేన	పంతం నానాజీ	72,040	1,34,414	65.11	62,374	30.21	2,205	1.06	5,663	2.74	1,783	0.86
3. పిఠాపురం	2,07,169	జనసేన	కొణిదల పవన్‌కల్యాణ్	70,279	1,34,394	64.87	64,115	30.94	1,231	0.59	5,402	2.60	2,027	0.97
4. పెద్దాపురం	1,78,849	టీడీపీ	నిమ్మకాయల చినరాజప్ప	40.45	1,05,685	59.09	65,234	36.47	2,168	1.21	3,742	2.09	2,020	1.12
5. ప్రత్తిపాడు	1,76,485	టీడీపీ	వరుపుల సత్యప్రభ	38,768	1,03,002	58.36	64,234	36.39	1,354	0.76	5,313	3.01	2,582	1.46
6. జగ్గంపేట	1,93,979	టీడీపీ	జ్యోతుల నెహ్రూ	52,676	1,13,593	58.55	60,917	31.40	1,457	0.75	16,084	8.29	1,928	0.99
7. తుని	1,89,445	టీడీపీ	యనమల దివ్య	15,177	97,206	51.31	82,029	43.29	1,923	1.01	4853	2.56	3,434	1.81

అసెంబ్లీ	పోలైన ఓట్లు	గెలిచిన పార్టీ	అభ్యర్థి	మెజారిటీ	టీ/జ/బీ ఓట్లు	శాతం	వైసీపీ ఓట్లు	శాతం	కాంగ్రెస్ ఓట్లు	శాతం	ఇతరులు	శాతం	నోటా	శాతం
1.రాజమండ్రి సిటీ	1,82,151	టీడీపీ	ఆదిరెడ్డి శ్రీనివాస్	71,404	1,23,291	67.68	51,887	28.48	1,918	1.05	3,486	1.91	1,569	0.86
2. రాజమండ్రి రూరల్	2,02,058	టీడీపీ	గోరంట్ల బుచ్చయ్యచౌదరి	64,090	1,29,060	63.87	64,970	32.15	2,728	1.35	2,601	1.28	2,699	1.33
3. రాజానగరం	1,90,938	జనసేన	బత్తుల బలరామకృష్ణ	34,049	1,05,995	55.51	71,946	37.68	1,901	0.99	8,121	7.66	2,975	1.55
4. అనపర్తి	1,96,754	బీజేపీ	నల్లమిల్లి రామకృష్ణారెడ్డి	20,850	1,05,720	53.73	84,870	43.13	1,300	0.66	1,759	0.89	3,105	1.57
5. కొవ్వూరు	1,59,111	టీడీపీ	ముప్పిడి వెంకటేశ్వరరావు	33,946	92,743	58.28	58,797	36.95	1,897	1.19	3,209	2.01	2,465	1.54
6. నిడదవోలు	1,82,503	జనసేన	కందుల దుర్గేష్	33,304	1,02,699	56.27	69,395	38.02	1,495	0.81	6,770	3.70	2,144	1.17
7. గోపాలపురం	2,11,659	టీడీపీ	మద్దిపాటి వెంకట్రాజు	26,084	1,14,420	54.05	87,636	41.40	2,387	1.12	2,716	1.28	4,500	2.12

అసెంబ్లీ	పోలైన ఓట్లు	గెలిచిన పార్టీ	అభ్యర్థి	మెజారిటీ	టీ/జ/బీ ఓట్లు	శాతం	వైసీపీ ఓట్లు	శాతం	కాంగ్రెస్ ఓట్లు	శాతం	ఇతరులు	శాతం	నోటా	శాతం
1.అమలాపురం	1,77,636	టీడీపీ	అయితాబత్తుల ఆనందరావు	38628	104022	58.55	65394	36.81	1357	0.76	4730	2.66	2133	1.20
2. ముమ్మిడివరం	2,07,321	టీడీపీ	దాట్ల సుబ్బరాజు	38736	118687	57.24	79951	38.56	1342	0.64	5436	2.62	1865	0.89
3. కొత్తపేట	2,17,629	టీడీపీ	బండారు సత్యానందరావు	56479	134286	61.70	77807	35.75	1169	0.53	2292	1.05	1575	0.72
4. రాజోలు	1,58,840	జనసేన	దేవ వరప్రసాద్	39011	95514	60.13	56503	35.57	1435	0.90	3760	2.36	1628	1.02
5. పి.గన్నవరం	1,68,202	జనసేన	గిడ్డి సత్యనారాయణ	33367	96108	57.13	62741	37.30	1583	0.94	6019	3.57	1751	1.04
6. మండపేట	1,94,046	టీడీపీ	వేగుళ్ల జోగేశ్వరరావు	44435	116309	59.93	71874	37.03	1484	0.76	2811	1.44	1568	0.80
7. రామచంద్రపురం	1,75,388	టీడీపీ	వాసంశెట్టి సుభాష్	26291	97652	55.67	71361	40.68	1173	0.66	3574	2.03	1608	0.91

అసెంబ్లీ	పోలైన ఓట్లు	గెలిచిన పార్టీ	అభ్యర్థి	మెజారిటీ	టీ/జ/బీ ఓట్లు	శాతం	వైసీపీ ఓట్లు	శాతం	కాంగ్రెస్ ఓట్లు	శాతం	ఇతరులు	శాతం	నోటా	శాతం
1.రంపచోడవరం	2,10,508	టీడీపీ	మిరియాల శిరీష	9139	90087	42.79	80948	38.45	21265	10.10	10934	5.19	7269	3.45

పార్లమెంట్ విజేతలకు డిక్లరేషన్లు


డిక్లరేషన్ ఫారం అందుకుంటున్న రాజమహేంద్రవరం పార్లమెంట్ విజేత దగ్గుబాటి పురందేశ్వరి


అమలాపురం పార్లమెంట్ విజేత గంటి హరీష్‌మాధుర్


కాకినాడ పార్లమెంట్ విజేత తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్

చిన్నమ్మకు గోదారోళ్ల పట్టం


స్వీటు తినిపిస్తున్న కుమారుడు

రాజమహేంద్రవరం, జూన్ 4(ఆంధ్రజ్యోతి): చిన్నమ్మకు గోదారోళ్ల పట్టం కట్టారు. ఎన్టీఆర్ కుమార్తెపై ఉన్న అభిమానంతో ఓట్లు వెల్లువలా కురిశాయి. రాజమండ్రి ఎంపీగా దగ్గుబాటి పురందేశ్వరికి గోదావరి తీరం అద్భుతమైన విజయాన్ని అందించింది. తొలి నుంచి స్పష్టమైన ఆధిక్యం చూపుతూ పురందేశ్వరి దూసుకుపోయారు. ఎక్కడా మడమ తిప్పలేదు. గతంలో రాజమండ్రి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి ఎవరూ సాధించలేని ఆధిక్యాన్ని బీజేపీ తన ఖాతాలో వేసుకుంది. ఓట్ల లెక్కింపులో ఏ ఒక్కసారి కూడా పురందేశ్వరి వెనక్కి తగ్గలేదు. ఆమె ఓట్ల పరుగును సమీప వైసీపీ ప్రత్యర్థి గూడూరి శ్రీనివాస్ ఏ దశలోనూ అందుకోలేకపోయారు. ప్రతి దశలోనూ వేలల్లో ఓట్లు పురందేశ్వరికి జత కలుస్తూ వచ్చాయి. పురందేశ్వరి విజయం ముందు నుంచీ ఊహించిందే అయినా బంపర్ మెజార్టీతో విజయం సాధించడం ఎక్కువ ఆనందాన్ని ఇచ్చింది. మహిళగా 1989లో జమున(కాంగ్రెస్) తర్వాత మళ్లీ ఇన్నాళ్లకు పురందేశ్వరి రాజమండ్రి పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల గొంతుకను ఢిల్లీలో వినిపించనున్నారు. అయితే జమున కంటే పురందేశ్వరికి ఇప్పుడు సుమారు ఐదు రెట్ల మెజార్టీ ఎక్కువగా వచ్చింది. పార్టీపరంగా చూస్తే 1998లో గిరజాల వెంకట స్వామి నాయుడు, 1999లో ఎస్‌బీపీబీకే సత్యనారాయణ తర్వాత మళ్లీ 2024లో కమలం విరిసింది.

పురందేశ్వరి సమీప ప్రత్యర్థి గూడూరి శ్రీనివాస్‌పై 2,39,139 ఓట్ల ఆధిక్యం సాధించారు. చారిత్రాత్మక రాజమహేంద్రవరం పార్లమెంట్ నియోజకవర్గంలో ఇదో చరిత్ర అని చెప్పవచ్చు. ఉదయం ఓట్ల లెక్కింపు మొదలైన కాసేపటికే 5 వేల పైచిలుకు అధిక్యంతో పురందేశ్వరి జైత్రయాత్ర మొదలు పెట్టారు. 10 గంటల సమయానికి సమీప ప్రత్యర్థిపై 50 వేలు దాటేసి 11.15 గంటలకు 1,07,031 నమోదు చేసుకున్నారు. మరో గంట అంటే 12 గంటలకు 1,53,210 ఆధిక్యంతో పరుగు సాగించారు. ఆమె ఫలితాల సునామీని చూసి అప్పటికే విజయం ఖాయమనే భరోసా వచ్చేసింది. మధ్యాహ్నం ఒంటి గంటకు మెజార్టీ 2లక్షలు దాటిపోయింది. సాయంత్రం 5గంటల సమయానికి పురదేశ్వరికి విజయం దక్కిందని ప్రకటించారు. మొత్తం 13,25,297 ఓట్లు పోలవగా పురందేశ్వరికి 7,26,515(54.82%) 4,87,376 (36.77%) ఓట్లు దక్కాయి. ఇతరులకు 54463, నోటాకు 24435 ఓట్లు పడ్డాయి.

ఎవరికెన్ని ఓట్లు

రాజమండ్రి పార్లమెంట్ నియోజకవర్గంలో నోటాతో కలిపి మొత్తం 13 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. మొత్తం 13,25,297 ఓట్లు పోల్ అయ్యాయి. దగ్గుబాటి పురందేశ్వరి (బీజేపీ) 726515, డా.గూడూరి శ్రీనివాస్ (వైసీపీ) 487376, గిడుగు రుద్రరాజు (కాంగ్రెస్) 32,508, గణేశ్వరరావు పరమట(బీఎస్పీ) 20,409, బత్తుల బాలరామకృష్ణ (నవరంగ్ కాంగ్రెస్ పార్టీ) 17008, సాలోపంతుల రాఘవేంద్రరావు (స్వతంత్ర) 3278, డా.మేడిసి రత్నారావు (స్వతంత్ర) 3115, మోహనరావు సింగులూరు (జై భారత్ నేషనల్ పార్టీ) 2833, మేడా శ్రీనివాసరావు (ఆర్‌పీసీ సెక్యులర్) 2429, బొమ్మనబోయిన వీఎస్‌ఆర్ మూర్తి (స్వతంత్ర) 2179, భానుచంద్ర కురువెల్ల (స్వతంత్ర) 1958, జల్లి బాల నవీన(స్వతంత్ర) 1254 ఓట్లు దక్కించుకోగా.. నోటాకు 24,435 ఓట్లు పడ్డాయి. మొత్తం ఓట్లలో 1.84% నోటాకు పోల్ కావడం గమనార్హం.

అభినందనల వెల్లువ

రాజమహేంద్రవరం అర్బన్, జూన్ 4 : రాజమండ్రి ఎంపీగా ఘన విజయం సాధించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరికి మంగళవారం అభినందనలు వెల్లువెత్తాయి. పురందేశ్వరి తన భర్త వెంకటేశ్వరావు, కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం ఉదయం నుంచి తన నివాసం వద్దనే ఎన్నికల ఫలితాల సరళిని పరిశీలించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన భారీ తెరపై పార్టీ నాయకులు, అభిమానులతో కలిసి ఫలితాలను వీక్షించారు. పోలింగ్ సరళి కూటమికి అనుకూలంగా రావడంతో అక్కడున్న వారిలో ఆనందం వెల్లివిరిసింది. ఈ క్రమంలో పురందేశ్వరికి ఆమె కుమారుడు, కుమార్తె స్వీటు తినిపించి ఆనందం పంచుకున్నారు. పార్లమెంట్ నియోజకవర్గానికి చెందిన ముఖ్యనేతలు, పదాధికారులతో బుధవారం రాజమహేంద్రవరం బీజేపీ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు సమావేశం నిర్వహించనున్నట్టు ఆమె తెలిపారు. పార్టీ నాయకులు రేలంగి శ్రీదేవి, బొమ్ముల దత్తు, అడబాల రామకృష్ణారావు, వీరాంజనేయులు, క్షత్రియ బాలసుబ్రహ్మణ్యసింగ్, ఇతర నాయకులు పురందేశ్వరికి అభినందనలు తెలిపారు.

అభివృద్ధి పథంలో నడిపిస్తా


రాజమహేంద్రవరం, జూన్ 4(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరం పార్లమెంట్ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని ఎంపీగా విజయం సాధించిన దగ్గుబాటి పురందేశ్వరి స్పష్టం చేశారు. భారీ మెజార్టీతో విజయం సాధించిన సందర్భంగా మీడియాతో ఆమె మాట్లాడారు. 'కూటమి అభ్యర్థులకు ప్రజలు అనూహ్య విజయం కట్టబెట్టారు. రాజమండ్రి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీతో నన్ను ప్రజలు ఆదరించారు. అన్ని విధాలా- ఆధ్యాత్మికంగానూ అభివృద్ధి చేస్తాను. దేశవ్యాప్తంగా కూటమికి కొన్ని సీట్లు తగ్గినా కూటమిలో ఉన్న అన్ని పార్టీల సహకారంతో దేశాన్ని మరింత అభివృద్ధి చేస్తాం" అన్నారు.


పవన్ కుటుంబ సభ్యుల భావోద్వేగం





పిఠాపురం, జూన్ 4: ఎన్నికల కౌంటింగ్ వేళ జనసేన ప్రధాన కార్యదర్శి కె.నాగబాబు ఫలితాలను టీవీలో వీక్షిస్తూ గడిపారు. ఉదయం 8గంటలకు కౌంటింగ్ ప్రారంభమయిన దగ్గర నుంచి నాగబాబు తన సతీమణి పద్మజ, సోదరి, ఇతర బంధువులు, జనసేన జాతీయ మీడియా అధికార ప్రతినిధి వేములపాటి అజయకుమార్‌తో కలిసి పిఠాపురంలోనూ, గొల్లప్రోలు మండలం చేబ్రోలులోని పవన్ నివాసంలోనూ టీవీ స్క్రీన్లపై ఎన్నికల ఫలితాలను వీక్షించారు. ఆ సమయంలో నాగబాబు, ఆయన సతీమణి పద్మజ, సోదరి, ఇతర బంధువులు భావోద్వేగానికి గురయ్యారు. పవన్ భారీ మెజార్టీతో విజయం సాధించిన విషయాన్ని చూసి ఆనంద భాష్పాలు కార్చారు.





తూర్పుగోదావరి జిల్లా



గోరంట్ల బుచ్చయ్యచౌదరి	ఆదిరెడ్డి శ్రీనివాస్	నల్లమిల్లి రామకృష్ణారెడ్డి	కందుల దుర్గేష్	బత్తుల బలరామకృష్ణ	ఎం.వెంకటేశ్వరరావు	ముద్దిపాటి వెంకటరాజు	వనమాడి కొండబాబు	జ్యోతుల నెహ్రూ	పంతం నానాజీ
రాజమండ్రి రూరల్ : టీడీపీ	రాజమండ్రి : టీడీపీ	అనపర్తి : బీజేపీ	నిడదవోలు : జనసేన	రాజానగరం : జనసేన	కొవ్వూరు : టీడీపీ	గోపాలపురం : టీడీపీ	కాకినాడ : టీడీపీ	జగ్గంపేట : టీడీపీ	కాకినాడ రూరల్ : జనసేన
మెజార్టీ : 64,090	మెజార్టీ : 71,404	మెజార్టీ : 20,850	మెజార్టీ : 34,799	మెజార్టీ : 34,049	మెజార్టీ : 33,946	మెజార్టీ : 26,784	మెజార్టీ : 55,478	మెజార్టీ : 52,775	మెజార్టీ : 71,822

కాకినాడ జిల్లా

కొణిదెల పవన్ కల్యాణ్
జనసేన అధినేత
అసెంబ్లీ : పిఠాపురం
మెజార్టీ : 70,279



నిమ్మకాయల చినరాజప్ప
పెద్దాపురం : టీడీపీ
మెజార్టీ : 40,815

వరుపుల సత్యప్రభ
ప్రత్తిపాడు : టీడీపీ
మెజార్టీ : 38,768



యనమల దివ్య
తుని : టీడీపీ
మెజార్టీ : 15,861

కోనసీమ జిల్లా

ఐ.ఆనందరావు
అమలాపురం : టీడీపీ
మెజార్టీ : 38,628



బండారు సత్యానందరావు
కొత్తపేట : టీడీపీ
మెజార్టీ : 56,479

వేగుళ్ల జోగేశ్వరరావు
మండపేట : టీడీపీ
మెజార్టీ : 44,435



దాట్ల సుబ్బరాజు
ముమ్మిడివరం : టీడీపీ
మెజార్టీ : 38,736

వాసంశెట్టి సుభాష్
రామచంద్రపురం : టీడీపీ
మెజార్టీ : 26,291



గిడ్డి సత్యనారాయణ
పి.గన్నవరం : జనసేన
మెజార్టీ : 33,367

దేవ వరప్రసాద్
రాజోలు : జనసేన
మెజార్టీ : 39,011

ఎం.శిరీషాదేవి
రంపచోడవరం : టీడీపీ
మెజార్టీ : 9,139



దగ్గుబాటి పురందేశ్వరి - రాజమండ్రి ఎంపీ
పార్టీ : బీజేపీ - మెజార్టీ : 2,39,139



గంటి హరీష్ మాధుర్ - అమలాపురం ఎంపీ
పార్టీ : టీడీపీ - మెజార్టీ : 3,42,196



తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్ - కాకినాడ ఎంపీ
పార్టీ : జనసేన - మెజార్టీ : 2,29,491

కూటమి సునామీ..



గోదారి ఓట్ల వరదలో ఫ్యాన్ గల్లంతు

- అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో వైసీపీని ఛీకొట్టిన జనం
- ఉమ్మడి తూ.గో. జిల్లాలో 22 సీట్లలో ఘోర పరాజయం
- ఎక్కడా కనీస పోటీ కూడా ఇవ్వలేక చతికిలపడ్డ ఫ్యాన్
- కూటమి క్లీన్‌స్వీప్..శపథం నిలబెట్టుకున్న పవన్
- తొలి రౌండ్ నుంచి కూటమి అభ్యర్థుల దూకుడు
- పిఠాపురంలో పవన్‌కు 70వేల పైచిలుకు మెజార్టీ
- తొలిసారి ఎమ్మెల్యేలుగా నెగ్గిన పది మంది అభ్యర్థులు
- మంత్రులు విశ్వరూప్, వేణు, రాజా, వనిత ఓటమి
- ఎంపీ సీట్లు మూడుకు మూడు కూటమి ఖాతాలోనే



ఆనందమానందమాయే : రాజమహేంద్రవరంలో మహిళా కార్యకర్తల పసుపు పండుగ

(కాకినాడ, రాజమహేంద్రవరం, అమలాపురం-ఆంధ్రజ్యోతి)

వైసీపీని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఓటర్లు ఓటుతో ఊచకోత కోశారు. ఫ్యాన్ రెక్కలను కసిగా, కోపంగా విరిచి పారేశారు. పార్టీని నామరూపాల్లేకుండా తొక్కి. నార తీశారు. ఐదేళ్ల అరాచక పాలనను అంత మొందించారు. అధికారం అండతో విర్రవీగిన వైసీపీకి చరమగీతం పాడారు. అధికారంలోకి వచ్చింది మొదలు వేధించడమే పనిగా పెట్టుకున్న ఫ్యాన్‌ను ప్రజలంతా ఓటుతో ఛీకొట్టారు. వైసీపీని కట్టకట్టి బంగాళాఖాతంలో పడేశారు. మళ్లీ తిరిగి లేవకుండా భూస్థాపితం చేసేశారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఏకంగా 22 సీట్లలోనూ వైసీపీని కసిగా ఓడించారు. ప్రతి రౌండ్‌లోను వేలల్లో ఓట్ల ఆధిక్యతతో కూటమి అభ్యర్థులు వైసీపీని కుమ్మేసి కుమ్మేశారు. ఫలితంగా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో మొత్తం 22 అసెంబ్లీ సీట్లలోను టీడీపీ కూటమి విజయదుందుభి మోగించింది. క్లీన్ స్వీప్ చేసేసింది. ఫలితాల ప్రభంజనంలో మంత్రులు విశ్వరూప్, చెల్లుబోయిన వేణు, దాడిశెట్టి రాజా, తానేటి వనిత నలుగురూ ఘోర పరాజయంపాలయ్యా రు. సిట్టింగ్ ఎమ్మెల్యేలను మార్చినచోట సైతం వైసీపీ చిత్తుచిత్తుగా ఓడిపోయింది. అటు టీడీపీ, జనసేన అభ్యర్థులు ఉమ్మడి జిల్లా చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా విజయం సాధించారు. పిఠాపురంలో పవన్ కల్యాణ్ ఏకంగా 70వేలకుపైగా ఓట్ల మెజార్టీ సాధించారు. తొలిసారిగా ఎమ్మెల్యే అయి అసెంబ్లీలో అడుగుపెడుతున్నారు. మరో పది మంది తొలిసారి ఎమ్మెల్యేలుగా గెలిచారు. ఉమ్మడి జిల్లాలో ఏపార్టీకి ఎక్కువ సీట్లు వస్తే ఆపార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందన్న నానుడిని జిల్లా మరోసారి నిజం చేసింది. ఉమ్మడి జిల్లాలో వైసీపీకి ఒక్క సీటు కూడా రానివ్వనన్న పవన్ శపథం ఈ ఫలితాలతో నెరవేరింది.


మూడుకు మూడు...

ఉమ్మడి జిల్లాలో రాజమహేంద్రవరం, కాకినాడ, అమలాపురం ఎంపీ స్థానాలను కూటమి సునాయాసంగా గెలుపొందింది. ఆరంభం నుంచి రాజమహేంద్రవరం బీజేపీ ఎంపీగా పురందేశ్వరి భారీ మెజార్టీతో ముందుకుసాగారు. 2,39,139 ఓట్లతో అఖండ విజయం సాధించారు. కాకినాడ నుంచి జనసేన ఎంపీగా తంగెళ్ల ఉదయశ్రీనివాస్ 2,23,783 ఓట్లతో విజయ దుందుభి మోగించారు. అమలాపురం టీడీపీ ఎంపీగా గంటిహరీష్ మాధుర్ రికార్డు స్థాయిలో 3,35,673 ఓట్లతో గెలిచారు.ఈ మూడు పార్లమెంట్ స్థానాల్లో వైసీపీ ఎంపీ అభ్యర్థులు కనీస పోటీ ఇవ్వలేకపోయారు.నాలుగోసారి కాకినాడ వైసీపీ ఎంపీ టికెట్ దక్కించుకుని బరిలోకి దిగిన చలమశెట్టి సునీల్‌కు ఈ సారి కూడా అదృష్టం కలిసిరాలేదు. వరుసగా నాలుగోసారి ఓడిపోయారు. అమలాపురం నుంచి రాజోలు అసెంబ్లీ టికెట్ ఆశించి చివరకు భంగపడ్డ రాపాక వరప్రసాద్ అయిష్టంగానే అమలాపురం ఎంపీ అభ్యర్థిగా బరిలోకి దిగి కనీస పోటీ ఇవ్వలేక చతికిలపడ్డారు. ఉమ్మడి జిల్లాలో వైసీపీ ఈసారి ఎలాగైనా గెల వాలనే లక్ష్యంతో రూ.800 కోట్ల వరకు వెచ్చించింది. డబ్బుమద్యంతో ఓటర్లను ప్రలోభపెట్టింది. వలంటీర్లను ఉపయోగించి వారి ద్వారా ఓట్లు రాబట్టాలని చూసింది. కానీ ఇవేవీ వైసీపీ దారుణ పరాజయాన్ని ఆపలేకపోయాయి.

ఊచకోత అలా ఇలా లేదు..

అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో సైకిల్ ప్రభంజనం సృష్టించింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాను కూటమిగా కలిసి స్వీప్ చేసింది. జిల్లా ఎన్నికల ఫలితాల చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా అన్ని సీట్లను కైవసం చేసుకుంది. అధికార వైసీపీని మట్టి కరిపించింది. ఓటర్లు సూటిగా, స్పష్టంగా తమ తీర్పును ఏకపక్షంగా ప్రకటించారు. కూటమిని పీఠంపైకి కూర్చోబెట్టారు. ఐదేళ్ల అరాచక పాలనకు చరమగీతం పలికారు. మంగళవారం వెలువడిన ఫలితాల్లో ప్రజల కసి,కోపం స్పష్టంగా కనిపించింది. ఐదేళ్ల కిందట ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన వైసీపీ అడుగడుగునా ప్రతిపక్షాలను, ప్రజలను వేధిస్తూ, వేటాడుతూ పాలన సాగించింది. ఇన్నేళ్లు భరించిన ఉమ్మడి జిల్లా ప్రజలు ఓటుతో ఫ్యాన్‌ను ముక్కలు ముక్కలు చేసి మూలకు విసిరేశారు. ఉదయం 8.30 గంటలకు కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాల్లో ఈవీఎంల కౌంటింగ్ ప్రారంభమైనప్పటి నుంచి టీడీపీ,జనసేన అభ్యర్థులకు స్పష్టమైన మెజార్టీలు మొదలయ్యాయి. మెజార్టీలు అడుగడుగునా ప్రతి రౌండ్‌కు వేలల్లో చేరాయి.

పవన్‌కు ఓట్ల ప్రభంజనం...



పిఠాపురం నుంచి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ భారీ మెజార్టీతో విజయం సాధించారు. తనను గెలిపించి అసెంబ్లీకి పంపించాలని నియోజకవర్గంలో పలుసార్లు పవన్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో పిఠాపురంలో ఓటర్లు పవన్‌కు బ్రహ్మ రథం పట్టారు. ఏకంగా 70,279 ఓట్ల మెజార్టీతో పవన్‌ను గెలిపించారు. ఇక్కడ పవన్‌ను ఓడించడానికి అధికార వైసీపీ ఓటర్లకు రూ.3వేల చొప్పున పంపిణీ చేశారు.మద్యం ఏరులై పారించింది.కడప బృందాలను మోహరించింది. దీంతో ప్రజల్లో వైసీపీ తీరుపై ఏవగింపు కలిగింది.ఆఖర్లో ముద్రగడను ప్రయోగించడం,సీఎం జగన్ వచ్చి పిఠాపురంలో సభ ఏర్పాటు చేయడం, ఎమ్మెల్యే అభ్యర్థి వంగా గీత మొసలి కన్నీరు కార్చడం వంటివన్నీ ప్రజలు ఛీకొట్టారు.అటు సీటు త్యాగం చేసిన మాజీ ఎమ్మెల్యే వర్మ పవన్ కోసం గట్టిగా పనిచేశారు.బూత్‌స్థాయిలో పార్టీ క్యాడర్‌ను జనంలోకి వెళ్లేలా చేయడంతో పాటు తను సైతం కుటుంబంతో కలిసి ప్రచారం చేశారు.మరో పక్క తనను గెలిపిస్తే పిఠాపురాన్ని భారీగా అభివృద్ధి చేస్తానని పవన్ అజెండా ప్రకటిం చారు.ఇవన్నీ ప్రజల్లో పవన్‌కు భారీ మద్దతు లభించేలా చేసింది.

22 నియోజకవర్గాల్లోనూ కూటమే..

ఉమ్మడి జిల్లాలో ఓట్ల లెక్కింపు మొదలుకాగానే తొలి ఫలితం రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం నుంచి ప్రారంభమైంది. ఇక్కడ టీడీపీ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి తొలి రౌండ్ నుంచే సుమారు వెయ్యి ఓట్ల మెజార్టీతో విజయ ప్రస్థానం ప్రారంభించారు. 20 రౌండ్ల ఈవీఎం ఓట్ల లెక్కింపు ముగిసేసరికి 64,090 ఓట్ల ఆధిక్యతతో విజయం సాధించారు. ప్రత్యర్థి వైసీపీ మంత్రి చెల్లుబోయిన వేణు దారుణంగా ఓడిపోయారు. ఓటమి భయంతో ఈయన్ను రామచంద్రపురం సిట్టింగ్ ఎమ్మెల్యే స్థానం నుంచి తప్పించి ఇక్కడకు తీసుకువచ్చినా వేణుకు ఓటమే గతైంది. రాజమహేంద్రవరం సిటీ నుంచి టీడీపీ అభ్యర్థి ఆదిరెడ్డి వాసు 71,404 ఓట్లతో విజయం సాధించారు. అనపర్తి నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తొలిరౌండ్‌లో కొంత వెనుకబడ్డా ఆ తర్వాత 17వ రౌండ్ వరకు వెనుదిరిగి చూడలేదు. 20,850 ఓట్లతో విజయం సాధించారు. రాజానగరం నుంచి జనసేన అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ 34,049 ఓట్లతో విజయం సాధించారు. నిడదవోలు నుంచి జనసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కందుల దుర్గేష్, కొవ్వూరు నుంచి ముప్పిడి వెంకటేశ్వరరావు గెలిచారు. గోపాలపురంలో కూటమి అభ్యర్థి మద్దిపాటి వెంకటరాజు హోం మంత్రి తానేటి వనితపై విజయం సాధించారు.అమలాపురం అసెంబ్లీ స్థానంలో మంత్రి విశ్వరూప్ కూటమి అభ్యర్థి ఆనందరావు చేతిలో ఓడిపోయారు. తునిలో మంత్రి దాడిశెట్టి రాజా ఓటమిపాలయ్యారు.టీడీపీ అభ్యర్థి యనమల దివ్య ఇక్కడి నుంచి 15,861 ఓట్లతో విజయం సాధించారు. 15 ఏళ్ల తర్వాత తునిలో టీడీపీ విజయం సాధించినట్లయింది. ప్రత్తిపాడు, పిఠాపురం,జగ్గంపేట,గన్నవరం నియోజకవర్గాల్లో వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యేలను తప్పించి వారి స్థానాల్లో వేరే వారికి టికెట్లు ఇచ్చింది. తాజా ఫలితాల్లో వీరంతా దారుణ పరాజయం పాలయ్యారు. మరోపక్క మిగిలిన అన్ని నియోజకవర్గాల్లోను వైసీపీ పూర్తిగా బోల్తాపడింది. కాకినాడసిటీలో వైసీపీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డికి దారుణ పరాభవం జరిగింది. ఈయన టీడీపీ అభ్యర్థి వనమాడి కొండబాబు చేతిలో దారుణంగా ఓడిపోయారు. తొలిరౌండ్ నుంచి ఇక్కడ టీడీపీ ఆధిక్యతలో కొనసాగింది. కొండబాబు మొత్తం 55,478 ఓట్లతో భారీ విజయం సాధించారు. పంతం నానాజీ తన సమీప ప్రత్యర్థి మాజీ మంత్రి కన్నబాబుపై ఏకంగా 72,040 ఓట్ల ఆధిక్యతతో విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో టీడీపీ,జనసేన నుంచి తొలిసారి ఎమ్మెల్యేలుగా పది మంది విజయం సాధించారు. ప్రత్తిపాడు నుంచి వరుపుల సత్యప్రభ, కాకినాడరూరల్ నుంచి పంతం నానాజీ, పిఠాపురం నుంచి పవన్ కల్యాణ్, తుని నుంచి యనమల దివ్య, రాజమహేంద్రవరం సిటీ నుంచి ఆదిరెడ్డి వాసు, రాజానగరం నుంచి బత్తుల బలరామకృష్ణ, పి.గన్నవరం గిడ్డి సత్యనారాయణ, రాజోలు దేవవరప్రసాద్, రామచంద్రపురం టీడీపీ ఎమ్మెల్యేగా వాసంశెట్టి సుభాష్,రంపచోడవరం నుంచి టీడీపీ ఎమ్మెల్యేగా శిరీషాదేవి తొలి ప్రయత్నంలోనే ఎమ్మెల్యేలుగా భారీ మెజార్టీలతో విజయం సాధించారు.

కూటమి అధికారంలోకి రావడం, ఉమ్మడి జిల్లాలో మొత్తం అన్ని స్థానాలను కైవసం చేసుకోవడంతో మంగళవారం మధ్యాహ్నం నుంచే జిల్లావ్యాప్తంగా నియోజకవర్గాల్లో టీడీపీ, జనసేన నేతలు సంబరాలు చేసుకున్నారు. పెద్దఎత్తున బాణసంచా కాల్చారు. కేకులు కోసి ఆనందం పంచుకున్నారు. అటు టీడీపీ, జనసేన అభ్యర్థులు కౌంటింగ్ కేంద్రాల్లో తమ విజయం అనంతరం అనుచ రులతో కలిసి సంబరాలు చేసుకున్నారు. స్వీట్లు పంచుకున్నారు. డప్పులతో నాట్యాలు చేశారు. పిఠాపురంలో పవన్ విజయం సాధించడంతో నియోజకవర్గవ్యాప్తంగా సంబరాలు మిన్నంటాయి. గొల్లప్రోలు నివాసంలో పవన్,నాగబాబు కుటుంబ సభ్యులు ఫలితాలను టీవీలో వీక్షించారు. పవన్ విజయం సాధించిన వెంటనే అంతా సంబరాలు జరిపారు.

ఆంధ్రజ్యోతి
▲ తమసోమా జ్యోతిర్గమయ

పదును చూపిన ప్రజల విజ్ఞత

ఉత్కంఠకు, ఆకాంక్షలకు తగ్గట్టుగానే, ఎన్నికల ఫలితాలు సంభ్రమాశ్చర్యాలు కలిగించాయి. ఉక్కుపాదాల నుంచి, ఉక్కపోతల నుంచి, దుష్పరిపాలనల నుంచి ఉపశమనం కలిగించాయి. ఆగ్రహానికి, నిరాదరణకు పాత్రులైన నాయకులను, వారి ప్రభుత్వాలను నిర్దాక్షిణ్యంగా ప్రజారంగం నుంచి నెట్టివేశాయి. తిరుగులేని, ఎదురులేని నాయకులనుకున్న వారి ఒడ్డూపొడువూ కత్తిరించి బుద్ధి చెప్పాయి. 2024 ప్రజల తీర్పు భారత రాజకీయరంగాన్ని తిరిగి సంచలనశీలంగా మార్చింది. పదేళ్ల ఏకపక్ష పాలన స్థానంలో తిరిగి సంకీర్ణ రాజకీయాలను ప్రవేశపెట్టింది. జాతీయ రంగస్థలం మీద తెలుగువారి ప్రమేయానికి పట్టం కట్టింది.

భారతీయ జనతాపార్టీకి మెజారిటీ బహుదూరంలోనే నిలిచిపోయింది. ఎన్‌డీఏలోని భాగస్వామ్యపక్షాల సహకారంతో మాత్రమే తిరిగి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలదు. ఆంధ్రప్రదేశ్‌లో జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించి సాగనంపారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి కనీవినీ ఎరుగని ఘనవిజయం సాధించింది. కేంద్రంలోని కొత్త ప్రభుత్వంలో తెలుగుదేశం, ఆ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు కీలకపాత్ర పోషించనున్నారు. తెలంగాణలో అధికార కాంగ్రెస్‌కు నిరుత్సాహకరమైన ఫలితాలు వచ్చాయి. గత లోక్‌సభలో నాలుగు స్థానాలు పొందిన తెలంగాణ బీజేపీ తన బలాన్ని రెట్టింపు చేసుకుంది. గత సభలో మూడు స్థానాల బలమే ఉన్నప్పటికీ, ఇటీవల రాష్ట్రంలో అధికారం పొందినందున, మెరుగైన ఫలితాలు సాధించవలసిన కాంగ్రెస్ తన సంఖ్యను ఎనిమిదికి మించి పెంచుకోలేకపోయింది.

వైసీపీ ప్రభుత్వం ఘోరపరాజయం పూర్తిగా స్వయంకృతం. ప్రత్యర్థులు ఎన్నికల ప్రచారంలో ఏకరువు పెట్టిన జగన్ ప్రభుత్వ దుర్మార్గాలకంటే, ప్రజల అనుభవంలోకి వచ్చినవి కొన్ని రెట్లు ఎక్కువ అని ఈ ఫలితాలు చెబుతున్నాయి. వైసీపీ ని అనేక జిల్లాలనుంచి ఏకమొత్తంగానూ తుడిచిపెట్టారంటే, దుష్పరిపాలన తీవ్రత ఎంతటిదో అర్థం చేసుకోవచ్చు. రెండంకెల సంఖ్యకు కూడా చేరుకోలేక కునారిల్లుతూ, ప్రతిపక్ష స్థాయి కూడా దక్కనంత స్వల్పమైన ఉనికి మిగిలిన ఆ పార్టీ తన దుస్థితికి కారణాలను సమీక్షించుకుని సుదీర్ఘ కాలం నిరీక్షించవలసిందే.

కూటమి 21 లోక్‌సభ స్థానాలను సాధించగా, అందులో తెలుగుదేశం సొంతంగా 16 స్థానాలు సంపాదించింది. కేంద్రంలో మెజారిటీ కొరవడిన బీజేపీకి టీడీపీ ఇప్పుడు అత్యంత అవసరమైన, కీలకమయిన భాగస్వామి. బీజేపీ తరువాత అత్యధిక స్థానాలు సాధించిన ఎన్‌డీఏ భాగస్వామి తెలుగుదేశమే. గత రెండు పదవీకాలాల్లో కూడా పేరుకు ఎన్‌డీఏ ప్రభుత్వమే అయినా, తనకు సొంతంగా మెజారిటీ ఉన్నందున నామమాత్రపు సంకీర్ణంగా మాత్రమే వ్యవహరించిన బీజేపీ, ఈసారి అనివార్యంగా భాగస్వామిక రాజకీయాలను అంగీకరించవలసి వస్తుంది. తెలుగుదేశంపార్టీకి, బిహార్‌కు చెందిన జనతాదళ్ యునైటెడ్‌కు వాస్తవ అర్థంలో తగినప్రాధాన్యం విధిగా ఇవ్వవలసి ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి విషయంలో అలక్ష్యం చూపుతున్నందుకు, బీజేపీ ఇతర విధానాలపై నిరసనగాను గతంలో ఎన్‌డీఏ ప్రభుత్వం నుంచి వెలుపలికి వచ్చిన తెలుగుదేశం పార్టీకి, ప్రస్తుత విజయాలు మంచి సానుకూలతను సమకూర్చాయి. రాజధాని, పోలవరం వంటి అభివృద్ధి అంశాల మీద కేంద్రం నుంచి తగిన స్పందనను రాబట్టగలిగే శక్తి టీడీపీకి ఇప్పుడున్నది. చంద్రబాబు నాయుడుకు ఉన్న అపారమైన అనుభవం, కార్యదక్షత వల్ల జాతీయ రంగంలో కూడా ఆయన క్రియాశీల బాధ్యతలు నిర్వహించగలరని, బీజేపీ ప్రభుత్వం దూకుడుకు కళ్లెం వేయగలిగేది కూడా చంద్రబాబేనని ఆశాభావాలు వ్యక్తమవుతున్నాయి.

బీజేపీ ఎనిమిది విజయాలను, బీఆర్ఎస్ సున్నా స్కోర్‌తో కలిపి చూస్తేనే తెలంగాణ ఫలితాలు అర్థమవుతాయి. గత ఏడాది చివరలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో పరాజిత బీఆర్ఎస్‌కు వచ్చిన సుమారు 37 శాతం ఓట్లు పార్లమెంటు ఎన్నికలలో ఎవరికి మళ్లుతాయన్న చర్చ జరుగుతూ వచ్చింది. గణనీయభాగం బీజేపీకి పోయినట్టు అర్థమవుతోంది. కేంద్రంలో మహాబలంతో బీజేపీ ప్రభుత్వం ఉండి ఉంటే, ఈ గెలుపులు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఇబ్బందులు కలిగించి ఉండేవి. ఇప్పుడు, పరిమిత బలం కలిగిన కేంద్రమే ఉంటుంది కాబట్టి, తక్షణ ప్రమాదం లేదు కానీ, పరిస్థితిని మెరుగుపరుచుకోకపోతే కాంగ్రెస్‌కు, బీఆర్ఎస్‌కు కూడా ఇబ్బందులే ఎదురవుతాయి.



తెలుగు రాష్ట్రాల పరిణామాలకు మించిన ప్రాధాన్యం కలిగినవి, దేశ రాజకీయాల గతినే మార్చగలిగేవి పదిహేడో లోక్‌సభ ఎన్నికల ఫలితాలు. తెలంగాణలో బీజేపీ, ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే కూటమి ఘనవిజయం సాధించాయి కానీ, జాతీయస్థాయిలో బీజేపీకి తీవ్రమైన ఎదురుదెబ్బలు తగిలాయి. ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాలలో ఆ పార్టీ కొత్తగా అధికారంలోకి రాగలుగుతోంది, మధ్యప్రదేశ్, గుజరాత్, ఒడిశా, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలలోనూ ఘనవిజయాలు సాధించింది. కేరళ వంటి రాష్ట్రంలో ఒక స్థానం గెలవగలిగింది. ఈ విజయాలన్నిటి కంటె, మెజారిటీ ఎదురైన కొరతే బీజేపీకి అతి పెద్ద నష్టం. గత లోక్‌సభలో 303 స్థానాల బలమున్న బీజేపీ, కొత్త లోక్‌సభలో 240 దరిదాపుల్లో సంతృప్తిపడవలసి వచ్చింది. మైనారిటీ ప్రభుత్వాన్ని నడపడం బీజేపీకి కొత్త కాదు. 1999 ఎన్నికలలో బీజేపీ 182 స్థానాలు మాత్రమే గెలుచుకుంది. అయినా మిత్రపక్షాలతో కలిసి ఒకటో ఎన్‌డీఏ ప్రభుత్వం నడిపింది. కానీ, 2014లో 282, 2019లో 303 స్థానాలను గెలుచుకుని సంకీర్ణ ప్రభుత్వాల పేరుతో తన సొంత ప్రభుత్వాలనే నడిపింది. ఈ సారి, సొంతంగా 370 స్థానాలు గెలవాలని, మిత్రులతో కలసి 400 గెలవాలని ఆశించింది. అవి కేవలం సంఖ్యలు కావు. మూడింట రెండు స్థానాల మెజారిటీ కోసం 370, కాంగ్రెస్ 1984 రికార్డును అధిగమించడం కోసం 400 అంకెలను ఎంచుకున్నారు. అధిక మెజారిటీ కోరుకున్నది రాజ్యాంగ సవరణలకు వెసులుబాటు కోసమే కావచ్చు. ప్రతిపక్ష 'ఇండియా' కూటమికి అదే ఆయుధంగా మారింది. రాజ్యాంగాన్ని మార్చబోతున్నారని, రాజ్యాంగం అట్టడుగు వర్గాలకు కల్పించిన ప్రత్యేక రక్షణలను తొలగించబోతున్నారని ప్రతిపక్షం చేసిన ఆరోపణ ఓటర్ల మీద తీవ్రంగా ప్రభావం చూపినట్టు, సామాజికవర్గాల వారీ ఓటింగ్ శాతాలు సూచిస్తున్నాయి.

పదిహేనేళ్ల తరువాత కాంగ్రెస్ పార్టీ తన బలాన్ని దాదాపు రెట్టింపు చేసుకోగలగడానికి ఆ పార్టీ మిత్రపక్షాలతో చూపించిన సర్దుబాటు వైఖరి, రాహుల్ జోడో యాత్రలు, విస్పష్టమైన విధానాలతో వైఖరుల రూపకల్పన ముఖ్యమైన కారణాలు. బీజేపీ విస్తరణను అడ్డుకోగలిగిన మమతా బెనర్జీ, అఖిలేశ్ యాదవ్, శరద్ పవార్, ఉద్ధవ్ ఠాక్రేలను ప్రధానంగా చెప్పుకోవాలి. ప్రతిపక్ష పార్టీలను, మాజీ మిత్రపక్షాలను చీలికల ద్వారా బలహీనపరచాలనే ఆలోచనను ప్రజలు సమ్మతించరని మహారాష్ట్ర నిరూపించింది. ద్రవిడ వాదానికి తాను పెట్టనికోటనని తమిళనాడు మరోసారి నిరూపించుకుంది. దేశంలోని ఈ నాయక బాహుళ్యం ఎక్కడికక్కడ ఆత్మరక్షణ చేసుకోవడంతో పాటు, అవాంఛనీయమైన అధిక మెజారిటీలను నిరోధించగలిగింది. పాపం, నవీన్ పట్నాయక్ బీజేపీని సొంతంగా ఢీకొని, నష్టపోయారు.

ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నాటికి, బీజేపీ ఘనవిజయమే ఖాయమన్న అభిప్రాయం దేశంలో నెలకొని ఉన్నది. అధికారపక్షం తగిన రాజకీయ నినాదాలతో సర్వసన్నద్ధంగా ఉన్నట్టు కనిపించింది. మొదటి రెండు దశల ప్రచారంలో సాధారణ అంశాలే వినిపించగా, మూడోదశనుంచి ప్రధాని మాటలో తీవ్రత, విభజనవాదం పెరిగాయి. ప్రధానిహోదాను కూడా ఖాతరు చేయకుండా, ఊహించని రీతిలో నరేంద్రమోదీ మాట్లాడసాగారు. ఆయన అట్లా మాట్లాడడానికి, ఓటర్లలో కనిపిస్తున్న అనాసక్తి కారణమన్న విశ్లేషణలు మొదలయ్యాయి. తక్కిన అన్నిదశలలోను, చివరి రోజుతో సహా, నరేంద్రమోదీ వివాదాస్పదమైన అంశాలే మాట్లాడుతూ వచ్చారు. మోదీ రాజ్యాంగాన్ని మార్చాలనుకుంటున్నారని ఇండియా కూటమి, కాంగ్రెస్ కూటమి బీసీ, ఎస్సీల రిజర్వేషన్లు తగ్గించి ముస్లిములను ఇవ్వాలనుకుంటున్నదని మోదీ పరస్పర ఆరోపణలు సంధించుకున్నారు. మోదీ విభజన వాదానికి పెద్దగా ఆమోదం లభించలేదని ఫలితాలు సూచిస్తున్నాయి. అంతేకాదు, రామమందిర ప్రతిష్ఠను, రాజకీయాలను ప్రజలు వేరువేరుగానే పరిగణించారని తెలుస్తోంది. అయోధ్య (ఫైజాబాద్) స్థానంలో బీజేపీ ఓడిపోయిందంటే అర్థం ఏమిటి?

ఉమ్మడి పౌరస్మృతి, రాజ్యాంగం నుంచి సెక్యులర్ పదం తొలగింపు, ఒకే దేశం–ఒకే ఎన్నిక, నియోజకవర్గాల పునర్విభజన, జీఎస్టీ పరిధిలోకి పెట్రో ఉత్పత్తులు వంటి అనేక అంశాలు బీజేపీ ఎజెండాలో ఉన్నాయి. ఈ అంశాలపై ప్రతిపక్షాలకు, ప్రాంతీయ పార్టీలకు భిన్నాభిప్రాయాలు, సొంత ప్రతిపాదనలు ఉన్నాయి. వీటికి సొంతంగా అధిక మెజారిటీ కావాలి, రాష్ట్రాలలో కూడా సొంతప్రభుత్వాలు ఉండాలి. ప్రాంతీయ పార్టీలను సాధ్యమైనంతగా అప్రధానం, బలహీనం చేయాలన్నది మోదీ నాయకత్వంలోని బీజేపీ ఆశయం. తమ ప్రభుత్వాలు ఉన్నచోట తప్ప, ఇతర ప్రభుత్వాలు ఉన్న చోట, ముఖ్యంగా ప్రాంతీయపార్టీలు ఉన్న ప్రభుత్వాలు ఉన్నచోట నిధుల పంపకంలో గానీ, గవర్నర్ల జోక్యంతో కానీ ఇబ్బందులు కల్పించడం గత పదేళ్లుగా చూస్తూ ఉన్నదే. అయితే, అనుకున్నంత బలం సమకూరదేమోనన్న భయం ఏ మూలో ఉండడంతో బీజేపీ ఆంధ్రప్రదేశ్‌లో ప్రాంతీయపార్టీలతో కూటమిలోకి వచ్చింది.

ఎవరిమీదా ఆధారపడనక్కరలేని స్థితిలో, కేంద్రప్రభుత్వ దర్యాప్తు ఏజెన్సీలను ప్రతిపక్షాల మీద ప్రయోగించడానికి, రాజకీయనేతలను జైళ్లలో పెట్టడానికి బీజేపీ ప్రభుత్వానికి వెసులుబాటు లభించింది. రాష్ట్రాల అధికారాలను కుదించే అనేక నిర్ణయాలను కూడా గత పదేళ్లలో యథేచ్ఛగా తీసుకోగలిగారు. సంకీర్ణ ప్రభుత్వాలను నడిపేవారు ఏకాభిప్రాయ సాధనలో నిమగ్నం కావలసి ఉంటుంది. అందుకు వాజపేయి, మన్మోహన్ సింగ్‌కు ఉన్నటువంటి మృదు స్వభావం అవసరం. నరేంద్ర మోదీ తానే మూడోసారి ప్రధాని కాదలచుకున్నట్టు, మంగళవారం సాయంత్రం ఢిల్లీలో పార్టీ కార్యక్రమంలో ఇచ్చిన సందేశం సూచిస్తోంది. ప్రస్తుత విజయాన్ని ఎన్డీఏ విజయంగానే చెబుతున్నారు, రాబోయే ప్రభుత్వాన్ని ఎన్‌డీఏ ప్రభుత్వంగానే సంబోధించారు. అవినీతిపై చండశాసనంలో తగ్గేదే లేదని, వికసిత్ భారత్ లక్ష్యాల సాధనలో ముందుకే వెడతామని ఆయన గట్టిగా చెప్పారు. 2019 నాటి సంబరాలతో పోల్చినప్పుడు, ఇప్పటి పార్టీ కార్యక్రమం నీరసంగానే కనిపించింది.

లోక్‌సభ ఫలితాలు మోదీ పరాజయాన్నే సూచిస్తున్నాయని కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే అన్నారు. బీజేపీ ఎన్నికల ప్రచారం అంతా మోదీ వ్యక్తి ప్రతిష్ఠచుట్టూ జరిగినందున, మెజారిటీ పొందలేకపోవడం మోదీ వ్యక్తిగత అపజయంగా పరిగణించడంలో తప్పేమీ లేదు. మోదీ, అమిత్ షా ఇద్దరే మొత్తం పరిపాలనాచక్రాన్ని, రాజకీయచక్రాన్ని ఇంత కాలం తిప్పుతూ వచ్చినందున, సంప్రదింపులు, సమన్వయం అవసరమైన నూతన ప్రభుత్వాన్ని వారు సౌకర్యంగా నిర్వహించగలరా అన్న అనుమానం రావడం సహజం. తాను తప్పుకుంటానని మోదీ పార్టీ ముఖ్యుల ముందు ప్రస్తావించారేమో తెలియదు కానీ, ప్రస్తుతానికి పాత నాయకద్వయమే అగ్రపీఠాలపై కొనసాగుతారనిపిస్తోంది.

ఇండియా కూటమి నుంచి చంద్రబాబు నాయుడుకు, నితిశ్ కుమార్‌కు సూచనలు వెళ్లాయని చెబుతున్నారు కానీ, వారు అందుకు అంగీకరించే అవకాశం లేదు. ఈ తరుణంలో వారు తమ భాగస్వాములను మార్చుకోవడం నైతికం కాదు. కాకపోతే, ప్రజాస్వామిక సంప్రదాయాలను అనుసరించేట్టు, విభేదించేవారితోనూ విపక్షాలతోనూ వేధింపు ధోరణిలో వ్యవహరించకుండా బీజేపీని మిత్రపక్షాలు కట్టడి చేయగలిగితే బాగుండునని ప్రజాస్వామికవాదులు ఆశిస్తున్నారు.

ఈ ఎన్నికలు నిరూపించిన మరొక ముఖ్యమైన అంశం, మతం పేరుతో, జాతీయత పేరుతో ఎంతటి ఉద్వేగాలను వ్యాపింపజేసినా, అవి దైనందిన జీవన సమస్యల నుంచి ప్రజలను ఎంతోకాలం దృష్టి మళ్లించలేవు. ఈ ఎన్నికలఫలితాలు గ్రామీణ భారతంలోని సంక్షోభపరిస్థితులను సూచిస్తున్నాయని, ప్రజలు స్పష్టంగా ఒక సంకేతం పంపించారని విశ్లేషకులు చెబుతున్నారు.


ప్రజాప్రతినిధుల అరాచక హింసోన్మాదాన్ని, అవినీతిని ఓటు ఆయుధంతో తిప్పి కొట్టిన ఆంధ్రప్రదేశ్ ప్రజలు, తమ కొత్త ప్రభుత్వం ద్వారా విభజనానంతర సమస్యల పరిష్కరించుకుంటారని, అన్ని హంగుల రాజధానితో సహా అభివృద్ధి ఆకాంక్షలన్నిటిని సాధించుకుంటారని ఆశిద్దాం. ●

బాబు నాయకత్వానికి, కూటమి దక్షతకు పట్టం

చంద్రబాబు పాలనలో 2014–19 మధ్య అన్ని వర్గాలు, అన్ని ప్రాంతాలు లబ్ధిపొందాయి. అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం సమపాళ్లలో జరిగింది. ప్రజాస్వామ్యయుతంగా పాలన నడిచింది. 2019–24 మధ్య జగన్ పాలన చంద్రబాబు పాలనకు పూర్తి విరుద్ధంగా నడిచింది. ఆ తేడాను ప్రజలు అనుభవపూర్వకంగా అర్థం చేసుకున్నారు. జగన్‌ను గెలిపించి మోసపోయామని ప్రజలు బాధపడుతున్న సమయంలో అక్రమ కేసులతో చంద్రబాబును 53 రోజులు జైల్లో నిర్బంధించారు. భువనేశ్వరిని శాసనసభలో అవమానపరచడాన్ని ప్రజలు జీర్ణించుకోలేకపోయారు. లోకేష్ ప్రజాగళాన్ని అడ్డుకోవడం, పవన్‌కళ్యాణ్ వ్యక్తిత్వంపై దాడి చేయడం ప్రజలకు కోపాగ్ని రగిల్చింది. అంతిమ నిర్ణేతలు ప్రజలేగాని నిర్బంధాలు, మద్యం పీపాలు కాదని ఈ ఎన్నికలు రుజువు చేశాయి.

ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో ఇది అతిపెద్ద ప్రజా తీర్పు. జగన్‌కు ప్రతిపక్ష హోదాను కూడా ప్రజలు ఇవ్వలేదు. విధ్వంసం నుండి రాష్ట్రాన్ని చంద్రబాబు పాలన మాత్రమే గట్టెక్కించగలదని ప్రజలు భావించి ఇచ్చిన తీర్పు ఇది. మోసపోయిన పేదలు ఇచ్చిన తీర్పు. భవిత కోసం యువత ఇచ్చిన తీర్పు. అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు ఇచ్చిన తీర్పు. తమ ఆస్తులు, ప్రాణాలు కాపాడుకోవడానికి సకల జనులు ఇచ్చిన తీర్పు. ప్రజాస్వామ్య పరిరక్షణకు మేధావులు ఇచ్చిన తీర్పు. మోదీ, చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ నాయకత్వాలకు ప్రజలు పట్టం కట్టిన తీర్పు.

ఈ అధికారం చంద్రబాబుకు పూలబాట కాదు. రూ. 13 లక్షల కోట్లు అప్పుతో ఏడాదికి రూ.50 వేల కోట్ల వడ్డీ, అసలు వాయిదాల చెల్లింపు భారం మోయాల్సి వుంది. వివిధ వర్గాలకు జగన్ పెట్టిన బకాయిలు రూ.2 లక్షల కోట్ల చెల్లింపులు చేయాల్సి వుంది. మేనిఫెస్టో హామీలు అమలు చేయాలి. పోలవరం పూర్తి చేసి నదుల అనుసంధానం చేయాల్సి వుంది. అమరావతి నిర్మాణం చేసి ఉద్యోగాలు, సంపద సృష్టి చేయాల్సి ఉంది. నీలి మీడియా, జగన్ మాఫియా దుష్ప్రచారాలు, దాడులు ఎదుర్కోవాల్సి వుంటుంది. ఈ విజయంతో కూటమి శ్రేణులు నమ్రత పెంచుకుని ప్రజాభిమానాన్ని మరింత పెంచుకోవాలి.



2004లో చంద్రబాబు ఓడిపోకుండా వుంటే నేడు ప్రతి జిల్లా కేంద్రం మరో సైబరాబాద్ అయి వుండేది. 2019లో ఓడిపోకుండా వుంటే నేటికి 175 నియోజకవర్గ కేంద్రాలు ఉపాధి కల్పనా కేంద్రాలుగా అభివృద్ధి అయి వుండేవి. రాష్ట్రానికి జగన్ విధ్వంసం వల్ల కలిగిన నష్టాన్ని అధిగమించాలి. అందుకు చంద్రన్న నాయకత్వమే తగినదని ప్రజలు నిర్ణయించారు. అందుకే, క్లాసు, మాసు ఒక్కటై బందిపోట్ల ముఠాను చిత్తుచిత్తుగా ఓడించాయి. జగన్ అండ్ కో ఒక్కో కుటుంబంపై రూ.8 లక్షల భారం మోపాడు. విషపూరిత మద్యం పోసి 35 లక్షల మంది పేదల ఆరోగ్యాలను పాడు చేశాడు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, అగ్రవర్ణ పేదల అసైన్‌మెంట్ భూములు 10 లక్షల ఎకరాలు కొల్లగొట్టారు. లక్ష కోట్ల సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లించాడు. పంచాయతీలు, మున్సిపాలిటీల నిధులు దారిమళ్లించి స్థానిక పాలనను నిర్వీర్యం చేశారు. పోలవరాన్ని గండికొట్టి కరువుకోరలకు ప్రజల్ని బలిపెట్టాడు. విశాఖ భూ కబ్జాల కోసం అమరావతిపై నిందలు మోపి ఉద్యోగాలు, సంపద సృష్టించే రాజధాని లేకుండా చేశాడు. ల్యాండ్, శాండ్, వైన్, మైన్, గంజాయి, డ్రగ్స్, ఎర్రచందనం మాఫియాగా మారి రూ.10 లక్షల కోట్లు విలువ గల ప్రకృతి వనరుల్ని, ప్రభుత్వ ఖజానాను కొల్లగొట్టారు. ప్రయివేట్ ఆస్తుల్ని, భూముల్ని కబ్జా చేయడానికి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చారు. ప్రశ్నించిన పౌరుల్ని, మీడియాను, మేధావుల్ని, ప్రతిపక్షాలపై అక్రమ కేసులు పెట్టి జైళ్లలో తోయించాడు. చిన్నాన్న హంతకుల్ని కూడా కాపాడే దుర్మార్గ స్థితికి దిగజారాడు. తన నేరాలు, ఘోరాల నుండి ప్రజల దృష్టి మళ్లించడానికి కుల, మత, ప్రాంతీయ విద్వేషాల్ని రెచ్చగొట్టాడు. పదిచ్చి వంద గుంజుకొన్న వైనాన్ని పేదలు అర్థం చేసుకున్నారు. తన స్వార్థ రాజకీయం కోసం 30 మందికి పైగా పింఛన్‌దారుల ప్రాణాలు పోగొట్టి శవ రాజకీయం చేశాడు. గులకరాయి దాడి కథ నడిపి ఓ బీసీ బిడ్డను 45 రోజులు జైలుపాలు చేశాడు. కోడికత్తి డ్రామాతో దళిత యువకుణ్ణి ఐదేళ్ళు జైలుపాలు చేశాడు. పేదల్ని ఇలా కాల్చుకు తిని పేదల మనిషిగా కపట ప్రేమ ఒలకబోశాడు. పేదల ద్రోహి జగన్ అని, పేదల పెన్నిధి చంద్రన్న అని గుర్తించి వైకాపాకు పేదలు తగిన శాస్తి చేశారు. అన్ని వర్గాలు, అన్ని ప్రాంతాలు కూటమికి అఖండ విజయం చేకూర్చాయి. రాష్ట్ర చరిత్రలో ప్రతిపక్ష నాయకత్వ హోదా కోల్పోయింది జగన్ ఒక్కడే.

– గురజాల మాల్యాద్రి
టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి

మోదీ మ్యాజిక్ ఏమయింది?



■ ఎ. కృష్ణారావు
ఇండియాగేట్

'రాసిన అక్షరం కన్నా ఉపన్యాసాలే జనాన్ని ప్రభావితం చేస్తాయని నాకు తెలుసు. మహామహా రచయితలు సాధించలేని మార్పు ఈ భూమిపై గొప్ప వక్తలే సాధించారు' అని జర్మనీ నియంత హిట్లర్ తన ఆత్మకథ 'మెయిన్ కాంఫ్' (ఆంగ్లంలో 'మై స్ట్రగుల్') ముందుమాటలో రాశారు. కాని నేతలు ఎంత గొప్ప వక్తలైనా వారి మాటల్లో నిజాయితీ లేకపోతే, రోజుకో రకంగా మాట్లాడితే, మాట్లాడిన మాటల్లో అబద్ధాలున్నాయని తేలితే ప్రజలు ఆ మాటల్ని విశ్వసించరని ఎవరికి ఎప్పుడు ఎలా బుద్ధి చెప్పాలో వారికి బాగా తెలుసని మంగళవారం నాడు వెల్లడైన 18వ సార్వత్రిక ఎన్నికల ఫలితాలు నిరూపించాయి. భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఈ ఫలితాలను సువర్ణ ఘట్టంగా భావించవచ్చు.

ఒక దశాబ్ద కాలం (2014–24)లో దేశంలో అన్ని వ్యవస్థలపై పట్టు సాధించిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ తానేమి చేసినా ప్రజలు హర్షిస్తారని, కేవలం తన ప్రచారంతోనే వారు మైమరిచిపోయి బీజేపీకి పట్టం కడతారని ఆశించినట్లు అర్థమవుతోంది. ఈ ఏడాది దేశ వ్యాప్తంగా ఆయన దాదాపు 200 ఎన్నికల సభల్లో ప్రసంగించారు. వివిధ భాషల్లో కనీసం 50 టీవీ ఛానెల్స్‌కు ఇంటర్వ్యూలు ఇచ్చారు. ఎన్నికలు లేనప్పుడు కూడా ఆయన నెలకు కనీసం 20 ప్రసంగాలు చేశారు. టీవీ ఛానెల్స్, సోషల్ మీడియా యుగం కనుక తన హావభావాలతోనూ, ధ్యానముద్రలతోనూ కూడా జనాన్ని ఆయన ప్రభావితం చేయాలనుకున్నారు. తన పేరును తానే వందలసార్లు ఉచ్చరించారు. బీజేపీకి స్టార్ క్యాంపెయినర్లు ఎంతో మంది ఉన్నప్పటికీ మోదీయే అసలైన స్టార్ క్యాంపెయినర్‌గా వ్యవహరించారు. నూతన పార్లమెంట్ భవనం ప్రారంభం నుంచి రాముడి ప్రాణప్రతిష్ఠ వరకు తానొక్కడే అన్నట్లుగా వ్యవహరించారు. పదే పదే ఒకే మాట చెబితే జనం నమ్ముతారేమోనని భావించి చార్ సౌ పార్ (400కు పైగా) సీట్లు సాధిస్తామని చెప్పుకున్నారు. కాంగ్రెస్ ఈ సారి 50 సీట్లు కూడా దాటదని చెప్పారు. తానేది చెబితే జనం అది నమ్ముతారని పరిపూర్ణంగా విశ్వసించిన మోదీ ప్రతిపక్షాలు ప్రజల వనరులను ముస్లింలకు పంచిపెడతారని చెప్పేందుకు కూడా వెనుకాడలేదు. మహాత్ముడిపై రిచర్డ్ అటెన్ బరో సినిమా తీయక ముందు గాంధీ ఎవరో లోకానికి తెలియదని చెప్పేందుకు కూడా ఆయన తెగించారు!

రోజురోజుకూ ఒక వ్యక్తి కేంద్రీకృత వ్యవస్థగా మారిన భారతీయ జనతా పార్టీకి మోదీ తిరుగులేని నాయకుడే కావచ్చు. ఆయన నాయకత్వానికి ఆయనే ముగ్ధుడై తనది కారణ జన్మ అని, దేవుడే తనను పంపించాడని చెప్పుకున్నారు. పూరీ జగన్నాథుడే మోదీ భక్తుడని బీజేపీ అధికార ప్రతినిధి ఒకరు వాక్రుచ్చారు. మోదీ నేతృత్వంలో భారతీయ జనతా పార్టీ నిర్మాణపరంగా ఎంతో ఎదిగిపోయిందని, దానికి ఆర్ఎస్ఎస్ వంటి సంస్థ అవసరం ఇక ఏ మాత్రం లేదని భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు జగత్ ప్రకాశ్ నడ్డాయే ప్రకటించారు. గంటకు పైగా ఇంటర్వ్యూలు చేయడం తప్ప ప్రజల మనసుల్లో ఉన్న ప్రశ్నలను లేవనెత్తాలని జర్నలిస్టుల రూపంలో వచ్చిన టీవీ ప్రతినిధులు కూడా అనుకోలేదు. ఏమైతేనేం దాదాపు 80 రోజులుగా జరిగిన ఎన్నికల ఘట్టంలో ఎన్నో నాటకీయ దృశ్యాలు, భావోద్వేగ ప్రసంగాలు, ఉత్కంఠభరితమైన సన్నివేశాలు చూసే అవకాశం కలిగింది. అంతిమంగా ఎగ్జిట్ పోల్స్ నిర్వహించిన దాదాపు డజన్ సంస్థలు ఎన్డీఏకు 350కి పైగా స్థానాలు లభిస్తాయని, మోదీ అన్నట్లుగా 400 దాటినా ఆశ్చర్యపోనక్కర్లేదని ప్రకటించడంతో ఈ దేశంలో మీడియా సంస్థల ధైర్యం ఎంత దిగజారిపోయిందో, ఎందుకు వారు భయోత్పాతానికి గురయ్యారో అర్థం అవుతుంది. కేవలం షేర్ మార్కెట్ పతనం కాకుండా ఉండేందుకే వారు అలా చేశారా అన్న అనుమానాలూ లేకపోలేదు.

నిజానికి మోదీని ఢీకొనడం అంత సులభం కాదని, ఆయన ఏ విధంగానైనా తాను అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారని అనుకున్నవారే ఎక్కువగా ఉన్నారు. చండీగఢ్‌లో మేయర్ ఎన్నికల్లో బ్యాలట్ పేపర్లలో మార్పులు చేయడం, సూరత్‌లో కాంగ్రెస్ అభ్యర్థి పేరును ప్రతిపాదించినవారు రిటర్నింగ్ అధికారి వద్దకు రాలేకపోవడం, ఇండోర్‌లో నామినేషన్ వేసిన కాంగ్రెస్ అభ్యర్థి చివరి నిమిషంలో నామినేషన్ ఉపసంహరించుకోవడం, ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన తర్వాత ఇద్దరు ముఖ్యమంత్రులు అరెస్టు కావడం వంటి ఘట్టాల తర్వాత ఇక మోదీ ఘన విజయాన్ని ఎవరు ఆపగలరులే అని చాలా మంది భావించారు. ఈడీ, సీబీఐ వంటి సంస్థలు సృష్టించిన భయోత్పాతం అంతా ఇంతా కాదు. పార్లమెంట్‌లో చర్చలు లేకుండా, ప్రతిపక్షాలు లేకుండా బిల్లులు ఆమోదించడంతో ప్రజాస్వామ్యం అపహాస్యం పాలైందనిపించింది. ఎన్నికల బాండ్లపై సుప్రీం తీర్పుతో బీజేపీ అక్రమ నిధుల వసూళ్ల గురించి జనానికి తెలిసినా పెద్దగా పట్టించుకోరేమో అనిపించింది. కాని ఆశ్చర్యకరంగా ఎన్నికల ఫలితాలను చూస్తే మోదీ మాయాజాలం చాలా మటుకు మాయమైపోయినట్లు అర్థమవుతోంది.

నిజానికి ఈ ఎన్నికల్లో ప్రతిపక్షాలు అవసరమైనంత సంఘటితంగా పనిచేయలేదు. ఇండియా కూటమి ఏర్పాటైన కొద్ది రోజుల్లోనే ఆ పార్టీలో సీనియర్ నాయకుడు నితీశ్ కుమార్ ప్లేటు ఫిరాయించి మరోసారి బీజేపీతో చేతులు కలిపారు. తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ పశ్చిమ బెంగాల్‌లో ఇండియా కూటమి సభ్యులకు తగినన్ని సీట్లు ఇచ్చేది లేదని చెప్పేశారు. పంజాబ్‌లో కూడా కాంగ్రెస్ ఒంటరిగా పోటీ చేయాల్సి వచ్చింది. కాంగ్రెస్ ఖాతాలను స్తంభింపచేయడంతో ఆ సంస్థ ఆర్థికంగా బలహీనపడింది. మధ్యప్రదేశ్, హర్యానాలాంటి చోట్ల బలమైన కాంగ్రెస్ నేతల్ని బీజేపీ తన వైపునకు తిప్పుకుంది. పశ్చిమ బెంగాల్‌లో ప్రతిపక్ష పార్టీలను నిలువునా చీల్చారు. ఎన్నో బలహీనతలు, సమస్యలు, వనరుల లోపాల మధ్య కొట్టుమిట్టాడుతూ ప్రతిపక్షాలు ప్రచారాన్ని నిర్వహించాయి. మోదీ, ఆయన దళం చేసిన భారీ ప్రచారం ముందు ప్రతిపక్షాల ప్రచారం వెలవెలబోయినట్లు కనిపించింది. అయినప్పటికీ ఇవాళ బీజేపీ గత రెండు ఎన్నికల్లో మాదిరి మెజారిటీ సీట్లు సాధించలేకపోవడం, ఇండియా కూటమికీ, ఎన్డీఏకు మధ్య సీట్ల వ్యత్యాసం బాగా తగ్గిపోవడం మోదీ ఏకవ్యక్తాధిపత్యాన్ని జనం కోరుకోవడం లేదని అనుకోవడానికి ఆస్కారం కలిగిస్తుంది.



నిజానికి బీజేపీ నుంచి గెలిచిన వారిలో ఒరిజినల్ బీజేపీ నేతలకన్నా బయటి పార్టీల నుంచి వచ్చిన వారు చెప్పుకోదగ్గ సంఖ్యలోనే ఉన్నారు. మోదీ మూలంగానే బీజేపీకి ప్రాభవం ఏర్పడిందని చెప్పడానికి వీల్లేదు. 2014లో కొన్ని సామాజిక, చారిత్రక, ఆర్థిక కారణాల వల్ల బీజేపీకి ప్రజలు పట్టం కట్టారు. పుల్వామా, బాలాకోట్ సంఘటనలు జరగకపోతే 2019లో బీజేపీకి మెజారిటీ వచ్చేది కాదేమో? కేవలం మోదీ పేరును మార్మోగిస్తే సరిపోదని 2024లో తేలిపోయింది.

ఉత్తరప్రదేశ్ లాంటి బీజేపీ కంచుకోటలో సగానికి సగం సీట్లు కోల్పోవడం, అయోధ్య భాగంగా ఉన్న ఫైజాబాద్‌లోనే బీజేపీ అభ్యర్థి ఓడిపోవడం దేనికి సంకేతం? గతంలో కూడా బాబ్రీ మసీదు కూల్చివేత తర్వాత జరిగిన నాలుగు రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీ పరాజయం పాలైంది. అయోధ్యలో నాడు కూడా బీజేపీ అభ్యర్థి ఓటమి పాలయ్యారు. ఇప్పుడు రామమందిర నిర్మాణం తర్వాత కూడా యూపీలో బీజేపీ ప్రాభవం తగ్గిపోవడం ఏ సంకేతాలు పంపిస్తున్నాయి? రామమందిర నిర్మాణం కల్పించిన భావోద్వేగాలు పొంగే కాని, వాపు కాదని, ఈ దేశంలో మతాన్ని రాజకీయాలతో సమ్మిళితం చేయడాన్ని రాజ్యాన్ని ప్రజలు విశ్వసించడం లేదని అనుకోవాలా? లేక ప్రధానమంత్రి నరేంద్రమోదీ మతాన్ని తన స్వంత రాజకీయాలకు ఉపయోగించుకోవడాన్ని జనం హర్షించడం లేదని భావించాలా? నిజానికి మోదీ వన్ మాన్ షోను కొందరు ఆర్ఎస్ఎస్ నేతలే హర్షించలేదు. ఈ ఎన్నికల్లో మోదీకి సంపూర్ణ మెజారిటీ రాకపోతేనే మంచిదని, వస్తే తమను కూడా లెక్కచేయరని అనుకున్న ఆర్ఎస్ఎస్ పెద్దలు కూడా ఉన్నారు. ఎందుకో నాగపూర్ కూడా ఈ సారి అన్యమనస్కంగానే వ్యవహరించింది. ఆర్ఎస్ఎస్ పూర్తిగా బీజేపీని వదిలేస్తే ఈ 240 సీట్లు కూడా వచ్చేవి కావని అనుకునేవారు ఉన్నారు.

నిజానికి బీజేపీ నుంచి గెలిచిన వారిలో ఒరిజినల్ బీజేపీ నేతలకన్నా బయటి పార్టీ నుంచి వచ్చిన వారు చెప్పుకోదగ్గ సంఖ్యలోనే ఉన్నారు. ఉదాహరణకు తెలంగాణలో బీజేపీ నుంచి గెలిచిన వారిలో సగానికి పైగా ఇతర పార్టీల నుంచి వచ్చినవారే. కేరళలో సినీనటుడు సురేష్ గోపి బీజేపీ బలంతో కన్నా తన వ్యక్తిగత ఆకర్షణ ఆధారంతో గెలిచారనవచ్చు. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం మద్దతు లేకపోతే బీజేపీకి అసెంబ్లీలో కాని, పార్లమెంట్‌లో కాని ఒక్క సీటు కూడా వచ్చే అవకాశం లేదు. అందువల్ల మోదీ మూలంగానే బీజేపీకి ప్రాభవం ఏర్పడిందని చెప్పడానికి వీల్లేదు. 2014లో కొన్ని సామాజిక, చారిత్రక, ఆర్థిక కారణాల వల్ల భారతీయ జనతా పార్టీకి ప్రజలు పట్టం కట్టారు. పుల్వామా, బాలాకోట్ సంఘటనలు జరగకపోతే 2019లో కూడా బీజేపీకి మెజారిటీ వచ్చేది కాదని చెప్పేవారు కూడా లేకపోలేదు. 2024లో కేవలం మోదీ పేరును మార్మోగిస్తే సరిపోదని తేలిపోయింది.

ఏమైతేనేం పది సంవత్సరాల తర్వాత దేశంలో మళ్లీ సంకీర్ణ రాజకీయాలు ప్రారంభమయ్యాయి. రెండుసార్లు అఖండమైన మెజారిటీతో బీజేపీని గెలిపించినప్పటికీ మోదీ మళ్లీ దేశం సంకీర్ణ యుగంలోకి వెళ్లకుండా చేయలేకపోయారు. ఇది కూడా మంచి పరిణామమే. రాష్ట్రాల ఆకాంక్షలను విస్మరించకుండా ఉండేందుకు ఇది తోడ్పడుతుంది. నిజానికి ఈ పదేళ్లు ప్రజాస్వామికంగా, ఏకాభిప్రాయ సాధనతో పరిపాలన సాగించి ఉంటే, ప్రతిపక్షాలనూ విశ్వాసంలోకి తీసుకుని ఉంటే, అన్ని వ్యవస్థల్నీ నియంత్రణలోకి తీసుకోకుండా వాటిని పారదర్శకంగా స్వేచ్ఛగా పని చేయించి ఉంటే, ఏడాదికి కనీసం ఒక్క విలేఖరుల సమావేశమైనా నిర్వహించి అరమరికలు లేకుండా మాట్లాడి ఉంటే, ప్రతిపక్షాలను అణచివేయాలన్న ఆలోచనను వదిలిపెట్టి ఉంటే మోదీ మళ్లీ భారీ మెజారిటీతో తిరిగి వచ్చేవారేమో. ఒక బలమైన వ్యవస్థ, బలమైన భావజాలం ఉన్నప్పటికీ అవి ఒక వ్యక్తి చుట్టూ తిరిగితే విజయవంతం కాలేవని ఈ ఎన్నికలు స్పష్టం చేశాయి.

(ఆంధ్రజ్యోతి ఢిల్లీ ప్రతినిధి)

స్వచ్ఛమైన పర్యావరణమే గొప్ప వారసత్వ ఆస్తి!

భూమిపై ఉన్న అన్ని జీవులకు పర్యావరణం ప్రాథమిక జీవన సహాయక వ్యవస్థ. ఇది సహజ, మానవ నిర్మిత భాగాల కలయిక. సహజ భాగాలలో గాలి, నీరు, భూమి, జీవులు ఉన్నాయి. రోడ్లు, పరిశ్రమలు, భవనాలు మొదలైనవి మానవ నిర్మిత భాగాలు. సహజ వాతావరణాన్ని నాలుగు ప్రధాన భాగాలుగా విభజించవచ్చు – బయోస్ఫియర్, లిథోస్ఫియర్, హైడ్రోస్ఫియర్, అట్మాస్ఫియర్. భూమిపై పొరను లిథోస్ఫియర్ అని పిలుస్తారు. ఇది రాళ్ళు, ఖనిజాలతో చేసిన నేల పలుచని పొర. హైడ్రోస్ఫియర్ సముద్రాలు, మహాసముద్రాలు, నదులు, సరస్సులు, చెరువులు మొదలైన నీటి వనరులను కలిగి ఉంటుంది. నీటి ఆవిరి, వాయువులు, ధూళి కణాలతో కూడిన వాతావరణం భూమిని చుట్టుముట్టే గాలి పొర. మానవులు, మొక్కలు, జంతువులతో కూడిన జీవ ప్రపంచం జీవగోళాన్ని ఏర్పరుస్తుంది. పర్యావరణాన్ని తయారు చేయడంలోను, విచ్ఛిన్నం చేయడంలోనూ మానవులు భారీ పాత్ర పోషిస్తున్నారు. భూమిపై అత్యున్నత మేధోశక్తిగా, మానవులు పర్యావరణ క్షేమాన్ని చాలావరకు ప్రభావితం చేస్తారు. అన్ని జీవులపై పర్యావరణ ప్రభావం మానవులు పర్యావరణంతో వ్యవహరించే విధానానికి నేరుగా అనులోమానుపాతంలో వుంటుంది. గాలి, నీరు లేదా భూమి లేకుండా ఎలాంటి ఉనికి సాధ్యం కాదు.

భూమిపై సంచరించే అన్ని రకాల ప్రాణుల ఉనికికి పర్యావరణమే ప్రాథమిక మూలం. అయితే, నేడు పర్యావరణం విపరీతంగా దోపిడీ చేయబడుతోంది, దీని కారణంగా పర్యావరణ పరిస్థితులు రోజురోజుకు అధ్వాన్నంగా మారుతున్నాయి. గాలి, నీరు మరియు భూమి కాలుష్యం, మైనింగ్, పారిశ్రామికీకరణ, ఆధునిక పట్టణీకరణ, అటవీ నిర్మూలన, రసాయన వ్యర్థాల విడుదల వంటివి పర్యావరణం క్రమంగా క్షీణించడానికి కారణమయ్యే కొన్ని ప్రధాన కారకాలు.

పర్యావరణపు వేగవంతమైన క్షీణతను తగ్గించడానికి ప్రపంచ నాయకులు కృషి చేస్తున్నారు. అలాగే ఐక్యరాజ్యసమితి వంటి సంస్థలు పర్యావరణ సమస్యలను అరికట్టడానికి ప్రజలకు అవగాహన కల్పించడానికి, చర్యలు తీసుకోవడానికి చొరవతో ముందుకు వచ్చాయి. ఈ కార్యక్రమాల్లో కొన్ని 2019 సస్టెయినబుల్ డెవలప్మెంట్ సమ్మిట్, 2019 క్లయిమేట్ యాక్షన్ సమ్మిట్, సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ కోసం 2030 ఎజెండా, పారిస్ ఒప్పందం, ఇంకా నదుల సంరక్షణ, అటవీ పెంపకం, తీర నిర్వహణ, చిత్తడి నేల పరిరక్షణ మొదలైన అనేక ఇతర కార్యక్రమాలు చేపట్టాయి. తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు మొక్కుబడి కార్యక్రమాలు చేస్తున్నాయి. ప్రచార ఆర్భాటంగా పర్యావరణ దినోత్సవం రోజున కొన్ని మొక్కలు నాటుతున్నాయి. నాయకుల పర్యటనల సందర్భంగా అవి అడ్డుగా ఉంటున్నాయని అధికారులు కొన్ని చెట్లను నరికేస్తున్నారు. ఇలాంటి విధానాలకు స్వస్తి చెప్పాలి. చిత్తశుద్ధితో మొక్కలు నాటి, వాటి పోషణ భారాన్ని కూడా ప్రభుత్వాలు చిత్తశుద్ధితో స్వీకరించాలి. కవులు, రచయితల నుండి పర్యావరణ సాహిత్యాన్ని ఆహ్వానించి, ప్రోత్సహించి పుస్తకాలుగా అచ్చేసి రేపటితరానికి అందించాలి. పర్యావరణం కేంద్రంగా పాఠ్యపుస్తకాలను రూపొందించాలి.

వన్యప్రాణులు, వివిధ జాతుల మనుగడ కోసం పర్యావరణాన్ని పరిరక్షించడం అవసరం. వాతావరణ మార్పుల వినాశకరమైన వేగంతో, కాలుష్యం – పర్యావరణం దోపిడీ ఫలితంగా, పర్యావరణానికి మరింత నష్టం జరగకుండా రక్షించే మార్గాలను కనుగొనడం మొదటి ప్రాధాన్యతగా వుండాలి. పర్యావరణాన్ని మానవ దోపిడీకి ముందున్న పూర్వ స్థితికి తీసుకురావడం చాలా ముఖ్యమైన, ఏకైక పరిష్కారం.

కొందరు తమ స్వార్థం కోసం కొండల్ని పిండి చేస్తున్నారు, చెట్లన్నీ నేల కూలుస్తున్నారు, నీటి నిల్వల్ని పీల్చేస్తున్నారు, జంతువుల్ని వేటాడి చంపుకు తింటున్నారు, పక్షుల్ని కాల్చుకు తింటున్నారు. మొత్తం పర్యావరణాన్ని దోచేసి ఆర్థిక నిల్వల్ని పెంచుకుంటున్నారు. రేపటి తరానికి అసలు పర్యావరణ పచ్చదనపు ఆనవాలు లేకుండా చేస్తున్నారు. మంచి గాలి, నీరు, భూమి, ఆహ్లాదం లేకుండా రేపటితరం ఎలా జీవించగలుగుతుంది? ఆస్తులుంటే సరిపోతుందా? పీల్చేందుకు ఆక్సిజన్ అవసరం లేదా? పర్యావరణ పరిరక్షణంతా ప్రభుత్వ బాధ్యతగానే భావించకుండా ప్రజలు కూడా తమవంతుగా కృషి చేయాల్సిన అవసరం వుంది. పచ్చని పర్యావరణాన్ని కొల్లగొట్టడం మాని, మనిషికొక మొక్కయినా నాటాలి. ఆ కోట్లాది మొక్కలు నేలపై తల ఎత్తుకు నిలబడి, మన ఆరోగ్యాన్ని అనారోగ్యం వైపునకు వాలిపోకుండా నిలబెడతాయి.

– కలిమిశ్రీ, నవ్యాంధ్ర రచయితల సంఘం
(నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవం)

వ్యాసాలు, ఉత్తరాలు పంపవలసిన చిరునామా ఎడిటోపేజీ, ఆంధ్రజ్యోతి, ప్లాట్–76, అశ్వినీ లే ఔట్, హుడా హైట్స్, రోడ్ నంబరు–70, జూబ్లీహిల్స్, హైదరాబాద్–500033. మెయిల్:editpage@andhrajyothy.com

ఏజెన్సీ సమాచారం

టీడీపీ అభ్యర్థి మిరియాల శిరీషాదేవి ఘన విజయం

రంపచోడవరం, జూన్4: రంపచోడవరం ఎస్టీ రిజర్వుడు స్థానంలో తెలుగుదేశం అభ్యర్థిని మిరియాల శిరీషాదేవి విజయం సాధించారు. ఆమె విజయాన్ని రిటర్నింగ్ అధికారి ప్రశాంత్‌కుమార్ మంగళవారం ధ్రువీకరించారు. ఆమె విజయానికి సంబంధించి రిటర్నింగ్ అధికారి ధ్రువీకరణ పత్రాన్ని కూడా అందించారు. తెలుగుదేశం అభ్యర్థి శిరీషాదేవి వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే నాగులాపల్లి ధనలక్ష్మి కంటే 9139 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఈ నియోజకవర్గంలో 11 మండలాలలో, 399 పోలింగ్ కేంద్రాలలో 2,77,317 ఓట్లు ఉండగా అందులో మొత్తంగా 2,10,508 ఓట్లు పోలయ్యాయి. వీటిలో 4061 పోస్టల్ బ్యాలెట్లు ఉన్నాయి. ఈవీఎంల నుంచి మొత్తం పోలైన ఓట్లలో తెలుగుదేశం అభ్యర్థి శిరీషకు 90087 ఓట్లు దక్కగా, వైసీపీ అభ్యర్థి ధనలక్ష్మికి 80948 ఓట్లు, సీపీఎం అభ్యర్థి లోతా రామారావుకు 21265 ఓట్లు దక్కాయి. నోటా ఓట్లు 7269 పోను, తక్కిన 10939 ఓట్లు మిగిలిన 9 మంది అభ్యర్థులూ పంచుకున్నారు. పోస్టల్ బ్యాలెట్ 4061 ఓట్లలో తెలుగుదేశం 1833 ఓట్లను దక్కించుకుంది. మొదటి రెండు రౌండ్లలోనూ స్వల్ప ఆధిక్యత కనబర్చిన వైసీపీ అభ్యర్థి 3వ రౌండు నుంచి వెనుకబడారు. తెలుగుదేశం అభ్యర్థి నాలుగో రౌండు నుంచి పుంజుకుని 20వ రౌండు, పోస్టల్ బ్యాలెట్‌తో కలిపి లెక్కగట్టేసరికి 9139 ఓట్ల మెజారిటీకి చేరుకుని ఎన్నికైనట్టుగా ధ్రువీకరించారు.

అందరికీ రుణపడి ఉంటా..

రంపచోడవరం, జూన్ 4: రంపచోడవరంలో తెలుగుదేశాన్ని తిరిగి విజయపథంలోకి తెచ్చిన అందరికీ రుణపడి ఉంటానని రంపచోడవరం తెలుగుదేశం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. రంపచోడవరంలో తిరిగి తెలుగుదేశాన్ని అధికారంలోకి తెచ్చిన తనను గెలిపించిన ప్రతి ఒక్కరికీ ఆమె మంగళవారం కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ విజయానికి కార్యకర్తలు, అభిమానులు, నాయకులు సమన్వయంతో కృషి చేశారని అన్నారు. చంద్రబాబు నాయకతాన్ని విశ్వసించిన ప్రజలు మన్యంలో కూడా తెలుగుదేశాన్ని గెలిపించారని అన్నారు.

మాజీ ఎమ్మెల్యేల హర్షం

రంపచోడవరం, జూన్ 4: రాష్ట్రంలో చంద్రబాబు సారథ్యంలోని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం పట్ల మాజీ ఎమ్మెల్యేలు శీతంశెట్టి వెంకటేశ్వరరావు, వంతల రాజేశ్వరి, చిన్నం బాబూరమేష్ మంగళవారం వేర్వేరు ప్రకటనల్లో హర్షం ప్రకటించారు. రంపచోడవరం అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి మిరియాల శిరీషాదేవి గెలుపుపై కూడా వారు తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. గత మూడు పర్యాయాలు ఇక్కడ ఓటమి చవిచూస్తున్న పార్టీకి తిరిగి పూర్వ వైభవాన్ని తెచ్చిపెట్టిన ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

కూటమి విజయంతో వేడుకలు



హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్న నాయకులు, కార్యకర్తలు

ఎటపాక,జూన్4: సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో ఎన్డీఏ కూటమి అత్యధిక మెజార్టీతో విజయం సాధించిన నేపథ్యంలో మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో కూటమి నాయకులు సంబరాలు నిర్వహించారు. తోటపల్లి, నెల్లిపాక, గౌరీదేవిపేట, గన్నవరం, ఎటపాక, పురుషోత్తపట్నం తదితర గ్రామాల్లో టీడీపీ నాయకులు స్వీట్లు పంచుకున్నారు. గెలుపుపై హర్షం వ్యక్తం చేశారు. రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గంలో పదిహేనేళ్ల తర్వాత టీడీపీ అభ్యర్థిని మిరియాల శిరీషాదేవీ గెలుపుపై హర్షం వ్యక్తం చేశారు. నలజాల శ్రీకాంత్, కిలారు వెంకన్న, వల్లభనేని చందు, దొంతు మంగేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

వరరామచంద్రాపురం, జూన్ 4: రాష్ట్రంలో కనివినీ ఎరుగని రీతిలో అఖండ విజయం సాధించడంపై మండల కూటమి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం రేఖపల్లిలోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కూటమి నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి గెలుపునకు కృషి చేసిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఇక నుంచి ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందని చెప్పారు. జడ్పీటీసీ సభ్యుడు వాళ్ల రంగారెడ్డి, మాజీ జడ్పీటీసీ ముత్యాల రామారావు, మాజీ మండల అధ్యక్షుడు జంగాల మల్లికార్జునరావు, బీరక సూర్యప్రకాష్‌రావు, మండల కార్యదర్శి బురక కన్నారావు, పెందుర్తి సుదర్శన్, పి.బాలాజీ, బొర్ర సూరి, బొర్ర ఆదినారాయణ, కోట్ల బాలయ్య, వాళ్ల వెంకటేశ్వరరెడ్డి, బురక సారయ్య పాల్గొన్నారు.

కేక్ కట్ చేసి..స్వీట్లు పంచి



కేక్ కట్ చేస్తున్న నాయకులు

చింతూరు, జూన్ 4: టీడీపీ గెలుపుపై మోతుగూడెం పరిధిలోని సుకుమామిడి గ్రామంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు టీడీపీ కార్యాలయంలో సంబరాలు చేసుకున్నారు. కేక్‌లు కట్‌చేసి స్వీట్లు పంచారు. మోతుగూడెం, టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వై.రామవరంలో సంబరాలు



వై.రామవరంలో సంబరాలు నిర్వహిస్తున్న కార్యకర్తలు

వై.రామవరం, జూన్ 4: టీడీపీ శ్రేణులు మంగళవారం వై.రామవరంలో సంబరాలు జరుపుకున్నారు. రంపచోడవరం నియోజకవర్గంలో మిరియాల శిరీషాదేవి గెలుపొందిన నేపథ్యంలో టీడీపీ మండల మహిళా నాయకురాలు మడకం రామలక్ష్మి ఆధ్వర్యంలో పలువురు ఆనందాలు పంచుకున్నారు. గ్రామస్థులు, ఆర్టీసీ బస్సులోని ప్రయాణికులు, కండక్టర్, డ్రైవర్లకు స్వీట్లు పంచారు. యువత బైక్ ర్యాలీతో సందడి చేసింది.

టీడీపీ గెలుపుపై హర్షం

దేవీపట్నం, జూన్ 4: రంపచోడవరం ఎమ్మెల్యేగా మిరియాల శిరీషాదేవి గెలుపొందడంతో దేవీపట్నం మండలంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఇందుకూరు గ్రామంలో టీడీపీ నాయకులు సర్పంచ్ కుంజం రాజామణి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు ముచ్చు నాగేశ్వరరావు, మండల ఉపాధ్యక్షుడు ముచ్చు త్రిమూర్తులు, ఇందుకూరు మాజీ సర్పంచ్ కందికొండ గౌరీశ్వరి, మన్నేపల్లి కనకం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గోరంట్ల నివాసంలో సంబరాలు

రాజమహేంద్రవరం రూరల్, జూన్ 4: రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యేగా గోరంట్ల బుచ్చయ్యచౌదరి విజయం సాధించడం పట్ల ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు విజయోత్సవ సంబరాలను ఆయన నివాసంలో చేశారు. నియోజకవర్గంలోని పలువురు నాయకులు ఆయన నివాసానికి చేరుకుని పూలమాలతో అభినందనలు తెలిపారు. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, మాజీ కార్పొరేటర్లు పెనుగొండ విజయభారతి, తలారి ఉమాదేవి, నాయకులు దాలిపర్తి వేమన, తలారి భగవాన్ తదితరులు కలిపి పుష్పగుచ్ఛాలు అందించారు.

వైసీపీకి ఏడుపే

- 'తూర్పు'న కూటమి క్లీన్‌స్వీప్
- గోదావరి ఓట్ల వరదలో కొట్టుకుపోయిన వైసీపీ
- బంపర్ మెజార్టీలతో కూటమి అభ్యర్థుల విజయం
- ఎంపీగా ఎన్టీఆర్ కుమార్తె పురందేశ్వరి అఖండ విజయం
- ఏడోసారి గెలిచిన గోరంట్ల బుచ్చయ్యచౌదరి
- తొలిసారి అసెంబ్లీలోకి అడుగుపెడుతున్న ఆదిరెడ్డి, మద్దిపాటి, కందుల, బత్తుల
- అనపర్తి నుంచి బీజేపీ ఎమ్మెల్యేగా రామకృష్ణారెడ్డి

(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

ఇది కూటమి సునామీ. ఓటర్లు వరద గోదావరిలా వచ్చి వైసీపీని బంగాళాఖాతంలో కలిపేశారు. జిల్లాలో తెలుగుదేశం-జనసేన-బీజేపీ కూటమి అఖండ విజయం సాధించింది. ఐదేళ్ల పాటు జిల్లాను అస్తవ్యస్తం చేసిన వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు కనుచూపులో కూడా కనిపించకుండాపోయారు. జిల్లాలో మొత్తం వైసీపీ కుదేలైపోయింది. ముందుగా అంచనా వేసిన విధంగానే జిల్లాలో కూటమి అభ్యర్థులంతా విజేతలుగా నిలిచారు. రాజమహేంద్రవరం పార్లమెంట్ స్థానం నుంచి ఎన్టీఆర్ కూతురు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఈ పార్లమెంట్ చరిత్రలోనే ఎవరూ సాధించనంత భారీ మెజార్టీతో గెలుపొందారు. రాజమహేంద్రవరం రూరల్ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి అఖండ విజయం సాధించి, ఏడోసారి అసెంబ్లీలోకి అడుగుపెడుతున్నారు. ఆయన దెబ్బకు రాష్ట్ర మంత్రి చెల్లుబోయిన వేణు కుదేలైపోయారు. ఈ సారి జిల్లా నుంచి యువకులు కూడా అసెంబ్లీలోకి వెళుతున్నారు. రాజమండ్రి సిటీ నుంచి కూటమి(టీడీపీ) ఆదిరెడ్డి వాసు అఖండ విజయం సాధించారు. ఆయన తొలిసారిగా అసెంబ్లీలోకి వెళతున్నారు. ఆయన వైసీపీ ఎంపీ మార్గాని భరత్‌ను ఓడించడంతోపాటు అత్యధిక మెజార్టీ సాధించారు. 2019 ఎన్నికల్లో వాసు సతీమణి ఆదిరెడ్డి భవానీ గెలిచిన సంగతి తెలిసిందే. ఆమె కంటే ఎక్కువ మెజార్టీ సాధించి రికార్డు సృష్టించారు. గోపాలపురం నుంచి కూటమి టీడీపీ అభ్యర్థి మద్దిపాటి వెంకట్రాజు కూడా తొలిసారిగా అసెంబ్లీలోకి ప్రవేశిస్తున్నారు. విద్యావంతుడైన వెంకట్రాజు వైసీపీ ప్రభుత్వంలో ఐదేళ్లూ మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన తానేటి వనితను కోలుకోని దెబ్బకొట్టారు. అఖండ విజయం సాధించారు. ఇక మరో ఇద్దరు కూడా తొలిసారిగా జిల్లా నుంచి అసెంబ్లీలోకి ప్రవేశిస్తున్నారు. వారికీ రికార్డులు ఉన్నాయి. వారు కూటమికి చెందిన జనసేన ఎమ్మెల్యేలు కందుల దుర్గేష్, బత్తుల బలరామకృష్ణ. జనసేన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడిగా, పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ సభ్యుడిగా, మాజీ ఎమ్మెల్సీగా రాజకీయ అనుభవం ఉన్న కందుల దుర్గేష్ అనివార్య కారణాలు, అనేక సమస్యల మధ్య నిడదవోలు నుంచి పోటీ చేసిన సంగతి తెలిసిందే. ఆయన ఘన విజయం సాధించారు. ఆయన కూడా ఎమ్మెల్యేగా తొలిసారిగా అసెంబ్లీలోకి అడుగుపెడుతున్నారు. ఇక రాజానగరం జనసేన అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ కూడా ఓ రికార్డు సాధించినట్టే. గత ప్రభుత్వం హయాంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల వరకూ ఆయనకు రాజకీయాలతో సంబంధం లేదు. వైసీపీ తరపున తమ సతీమణిని ఎంపీటీసీగా గెలిపించారు. కానీ కొన్ని రాజకీయ కారణాల వల్ల ఆయన జనసేనలో చేరి కొద్దిరోజుల్లోనే ఓ ఊపు తెచ్చారు. టికెట్ కూడా సాధించడంతోపాటు అక్కడి పట్టు సాధించిన ఎమ్మెల్యే జక్కంపూడి రాజాని ఓడించారు. ఆయన తొలిసారిగా అసెంబ్లీలోకి అడుగుపెడుతున్నారు. ఇంకో ప్రత్యేక విషయం ఏంటంటే జిల్లాలో తొలిసారిగా జనసేన తరపున నెగ్గిన ఎమ్మెల్యేలుగా కందుల దుర్గేష్‌కు, బత్తుల బలరామకృష్ణకు ఓ రికార్డే. గోపాలపురం మాజీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అదృష్టవంతుడనే చెప్పవచ్చు. ఆయనకు గోపాలపురం సీటు లేకపోవడంతో, కొవ్వూరు దివాణం పెద్దలు ఆయనను పిలిచి, కొవ్వూరు సీటు ఇప్పించి పోటీ పెట్టారు. ఆయన ఘన విజయం సాధించారు. నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి కూడా అదృష్టం కలసి వచ్చింది. ఆయన సీనియర్ తెలుగుదేశం నాయకుడు అనే సంగతి అందరికీ తెలిసిందే. ఆయన తండ్రి నుంచి టీడీపీ కండువాతోనే ఉండేవారు. ఈ ఎన్నికల్లో కూడా టీడీపీ అధినేత చంద్రబాబు ఆయనకు అనపర్తి టికెట్ ఖరారు చేశారు. కానీ తర్వాత బీజేపీతో పొత్తు వల్ల ఆ స్థానం బీజేపీకి వెళ్లింది. బీజేపీ అక్కడ కృష్ణంరాజు అనే అభ్యర్థిని కూడా ప్రకటించింది. కానీ అన్ని వర్గాల నుంచి రామకృష్ణారెడ్డికి మద్దతు రావడంతోపాటు చంద్రబాబు సలహాతోనే ఆయన బీజేపీ అభ్యర్థిగా బరిలో దిగారు. ఇది కూడా ఆయనకు సానుభూతిని పెంచింది. అఖండ విజయం సాధించారు. జిల్లాలో కేవలం అనపర్తి నుంచి రామకృష్ణారెడ్డి మొదటి రౌండ్లలో కాస్త తక్కువ ఓట్లు వచ్చాయి. అవి కూడా పెద్ద తేడా కాదు. ఇక బిక్కవోలు, రంగంపేట, పెదపూడి మండలాల్లోకి వెళ్లే సరికి ఆయన ప్రతి రౌండ్‌లోనూ విజయపరంపర కొనసాగించారు. ఇక జిల్లాలోని మిగతా అభ్యర్థులంతా మొదటి రౌండ్ నుంచి విజయపథంలోనే ఉండడం గమనార్హం. అనేక మంది పరిశీలకులు ఎవరు గెలిచినా కొద్ది ఓట్ల తేడాతోనే గెలుస్తారని వేసిన అంచనాలన్నీ తలకిందులయ్యాయి. అందరూ బంపర్ మెజార్టీతోనే గెలిచారు.

ఆదిరెడ్డి వాసుకు 71,404 ఓట్ల మెజార్టీ

రాజమహేంద్రవరం సిటీ టీడీపీ కూటమి అభ్యర్థి ఆదిరెడ్డి వాసు అత్యధిక మెజార్టీ సాధించారు. మొత్తం 1,82,151 ఓట్లు పోలవ్వగా, వాసుకు 1,32,291 ఓట్లు లభించాయి. వైసీపీ అభ్యర్థి మార్గాని భరత్‌కు కేవలం 51,887 ఓట్లు లభించాయి. వాసుకు ఏకంగా 71,404 ఓట్ల మెజార్టీ లభించింది. ఇంత మెజార్టీ జిల్లాలో ఎవరికీ రాలేదు. రాష్ట్రవ్యాప్తంగా కూడా ఇది రికార్డేనని చెబుతున్నారు.

గోరంట్లకు 64,090 ఓట్ల మెజార్టీ

ఏడోసారి ఎమ్మెల్యేగా గెలిచిన రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే, సీనియర్ నేత గోరంట్ల బుచ్చయ్యచౌదరి కూడా ఏకంగా 64,090 ఓట్లు మెజార్టీ సాధించారు. రూరల్‌లో మొత్తం 2,02,058 ఓట్లు పోలవ్వగా, గోరంట్ల బుచ్చయ్యచౌదరికి 1,29,068 ఓట్లు రాగా, వైసీపీ అభ్యర్థి, రాష్ట్ర మంత్రి చెల్లుబోయిన వేణుకు కేవలం 64,090 ఓట్లు లభించాయి.

రామకృష్ణారెడ్డికి 20,850 ఓట్ల మెజార్టీ

అనపర్తి బీజేపీ అభ్యర్థిగా గెలిచిన నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి 20,850 ఓట్ల మెజార్టీ లభించింది. ఆయనదో రికార్డుగా చెప్పవచ్చు. రాష్ట్రవ్యాప్తంగా అనేక సర్వేలు ఆయన ఓడిపోతారని చెప్పాయి. కానీ ఘన విజయం సాధించారు. ఇక్కడ మొత్తం 1,96,754 ఓట్లు పోలవ్వగా రామకృష్ణారెడ్డికి 1,05,720 ఓట్లు లభించాయి. వైసీపీ అభ్యర్థి సత్తి సూర్యనారాయణరెడ్డికి కేవలం 84,870 ఓట్లు లభించాయి.

బత్తులకు 34,049 ఓట్ల మెజార్టీ

రాజకీయాల్లోకి కొత్తగా వచ్చిన రాజానగరం కూటమికి చెందిన జనసేన అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ కొద్దిరోజుల్లోనే ప్రజల మన్ననలు పొందారు. అక్కడి ఎమ్మెల్యే జక్కంపూడి రాజాపై ఏకంగా 34,049 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఇక్కడ మొత్తం 1,90,938 ఓట్లు పోలవ్వగా, బలరామకృష్ణకు ఏకంగా 1,05,995 ఓట్లు రాగా, వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే జక్కంపూడి రాజాకు కేవలం 71,946 ఓట్లు వచ్చాయి.



ఆదిరెడ్డి వాసుకు స్వీట్ తినిపిస్తున్న తల్లి వీరరాఘవమ్మ



గోరంట్లకు అభినందనలు తెలుపుతున్న నాయకులు



విజయోత్సవ సంబరాల్లో నల్లమిల్లి రామకృష్ణారెడ్డి



ఓంశక్తి పీఠంలో బత్తుల దంపతులకు ఆశీర్వచనం చేస్తున్న పండితులు

ముప్పిడికి 33,946 ఓట్ల మెజార్టీ

కొవ్వూరు టీడీపీ అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావుకు 33,946 ఓట్లు మెజార్టీ లభించింది. ఇక్కడ మొత్తం 1,59,111 ఓట్లు పోలవ్వగా, ముప్పిడికి 92,743 ఓట్లు రాగా, వైసీపీ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే తలారి వెంకట్రావుకు కేవలం 58,797 ఓట్లు లభించాయి.

మద్దిపాటికి 26,784 ఓట్ల మెజార్టీ

గోపాలపురం నుంచి గెలిచిన టీడీపీ అభ్యర్థి మద్దిపాటి వెంకట్రాజుకు 26,784 ఓట్లు లభించాయి. ఇక్కడ మొత్తం 2,11,659 ఓట్లు పోలవ్వగా, మద్దిపాటికి 1,14,420 ఓట్లు, వైసీపీ అభ్యర్థి, రాష్ట్ర మంత్రి తానేటి వనితకు 87,636 ఓట్లు లభించాయి.,

దుర్గేష్‌కు 34,799 ఓట్ల మెజార్టీ

నిడదవోలు నుంచి జనసేన అభ్యర్థిగా పోటీ చేసి గెలిచిన కందుల దుర్గేష్‌కు 34,799 ఓట్ల మెజార్టీ లభించింది. ఇక్కడ మొత్తం 1,82,503 ఓట్లు పోలవ్వగా, దుర్గేష్‌కు 1,04,089 ఓట్లు, వైసీపీ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే శ్రీనివాసనాయుడుకు కేవలం 69,990 ఓట్లు లభించాయి.

అంబరాన్నంటిన విజయోత్సవ సంబరం



తెలుగు మహిళల మధ్య కేక్ కట్ చేస్తున్న ఆదిరెడ్డి వాసు

రాజమహేంద్రవరం సిటీ, జూన్ 4: రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యేగా కూటమి అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ అఖండ మెజార్టీతో విజయం సాధించడంతో ఆ పార్టీల శ్రేణులు విజయోత్సవ సంబరాలు చేసుకున్నాయి. నగరంలోని పార్టీ కార్యాలయం, నాయకులు ఇళ్ల వద్ద మంగళవారం టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు ఉదయం నుంచి ఉత్కంఠగా టీవీలకు అతుక్కుపోయారు. ఎన్నికల కౌంటింగ్ మొదటి రౌండ్ నుంచి కూటమి అభ్యర్థులు మెజార్టీతో ముందుకు దూసుకోవడంతో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆనందాలకు హద్దులు లేకుండా పోయాయి. మధ్యాహ్నం ఒంటి గంటకు ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రత్యర్థి భరత్‌పై 71,404 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందారని ప్రకటించగానే కార్యకర్తలు, నాయకుల ఆనందానికి అవధులు లేకుండాపోయాయి. అటుపై వాసు రాజమహేంద్రవరం చేరుకున్నారు. తొలుత గన్ని కృష్ణ ఇంటి వద్ద జరిగిన సంబరాల్లో పాల్గొన్నారు. గన్ని కృష్ణ స్వీట్లను ఆదిరెడ్డికి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అటుపై శ్రీరామ్‌నగర్‌లోని వినాయక ఆలయంలో స్వామిని దర్శించుకుని పూజలు చేశారు. టీడీపీ శెట్టిబలిజ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ కుడుపూడి సత్తిబాబు ఆధ్వర్యంలో తన కార్యాలయంలో విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. తన తండ్రి మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావుతో కలిసి నగరంలోకి వాసు ప్రవేశించిన క్రమంలో జెన్ రోడ్డు శివారు జాతీయ రహదారి వద్ద టీడీపీ నాయకుడు మరుకుర్తి రవియాదవ్ ఆధ్వర్యంలో పలువురు టీడీపీ, బీజేపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. కార్యకర్తలు ఆయన్ని భుజాలపైకి ఎక్కించుకుని తమ అభిమానం చాటారు. అక్కడి నుంచి తిలక్ రోడ్డుకు వాసు చేరుకున్నారు. ఇంటి వద్ద ఆయన సతీమణి మాజీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవాని, తల్లి వీరరాఘవమ్మ గుమ్మడి కాయతో దిష్టి తీశారు. ఒకరికి ఒకరు స్వీట్లు తినిపించుకున్నారు. ఆయనకు జనసేన సిటీ ఇన్‌చార్జి అనుశ్రీ సత్యనారాయణ, కాశి నవీన్‌కుమార్, నక్కా దేవి వరప్రసాద్, యిన్నమూరి దీపు, యాళ్ల ప్రదీప్, మునిని బాబూరావు, కొయ్యల రమణ, చాపల చిన్నరాజు, శెట్టి జగదీష్, తెలుగు మహిళలు, మాలే విజయలక్ష్మి, కోసూరి చండీప్రియ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

- అడుగడుగునా టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణుల స్వాగతాలు

ఎవరికెన్ని ఓట్లు వచ్చాయి..

కూటమి అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్‌కు 1,23,291 ఓట్లు రాగా వైసీపీ అభ్యర్థ భరత్‌కు 51,887 మాత్రమే వచ్చాయి. అత్యధికంగా 71,404 ఓట్లతో భారీ విజయాన్ని కైవసం చేసుకున్నారు. ఈ ఎన్నికల్లో సిటీ నుంచి పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థి బోడా వెంకట్‌కు 1860 ఓట్లు, బీఎస్పీ అభ్యర్థి పరమట సురేఖకు 1084 ఓట్లు, బి.కృష్ణచైతన్యకు 176 ఓట్లు, ఆర్పీసీ అభ్యర్థి మేడా శ్రీనివాస్‌కు 1524 ఓట్లు, యనమదల మోహన్‌బాబుకు 156, వెమనల గణేష్‌కు 118ఓట్లు, వంగూరి విజయసత్యకు 198 ఓట్లు, బేతాల వెంకటేశ్వరరావుకు 183 ఓట్లు, నోటాకు 1546 ఓట్లు వచ్చాయి. లెక్కింపులో 4 ఓట్లు తిరస్కరించబడ్డాయి.

హామీల అమలుకు కట్టుబడి ఉంటాం: వాసు

రాజమహేంద్రవరం ప్రజలకు రుణపడి ఉంటా.. నగర సమస్యలు, అభివృద్ధికి సంబంధించి ఇచ్చిన హామీలన తూ.చ తప్పకుండా అమలు చేస్తాను. కూటమి మేనిఫెస్టోతో పాటు స్థానికంగా నేను రూపొందించిన మేనిఫెస్టోను పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తా. నగరంలో మాజీ ఎంపీ భరత్‌రామ్ అభివృద్ధి పేరుతో దోచేసిన 25శాతం కమిషన్‌ను కక్కిస్తాను. ఇందుకోసం విచారణ జరిపిస్తాం.

వైసీపీ నాయకుల్లో అసహనం

సీతానగరం, జూన్ 4: సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ రోజైన మంగళవారం అనూహ్య ఫలితాలు రావడం వైసీపీ కనీసం ప్రతిపక్ష హోదా కూడా సాధించలేకపోవడంతో వైసీపీ కార్యకర్తలు కాస్త ఉద్విగ్నతకు గురయ్యారు. దీంతో మండలంలో చెదురుమదురు సంఘటనలు జరిగయి. చినకొండేపూడి పంచాయతీ పరిధిలోని పెదకొండేపూడిలో వైసీపీకి చెందిన వారు దాడి చేయగా అడ్డుకున్నందుకు గీసరి రాంబాబు, నిర్మల దంపతులను కొట్టి గాయపర్చడంతో సీతానగరం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకున్నారు. బొబ్బిల్లంక గ్రామంలో కూటమి విజయం సాధించడంతో సంతోషంతో రోడ్లపై చేరిన కూటమి కార్యకర్తలపై రాళ్లతో దాడిచేయడంతో బొబ్బిలంకలో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. తదుపరి టీడీపీనాయకులు సంయమనం పాటించడంతో గొడవ సద్దుమణిగింది. రాపాకలో టీడీపీ కార్యకర్త ఎల్లి వెంకటభూపతిపై దాడి చేసి గాయపర్చడంతో పోలీసులకు ఫిర్యాదు చేసుకున్నారు. మండలంలో జరిగిన పలు సంఘటనలకు సంబంధించి ఫిర్యాదులు అందాయని ఎస్ఐ టి.రామకృష్ణ తెలిపారు

బత్తులకు భారీ మెజార్టీ

రాజానగరం/దివాన్‌చెరువు, జూన్ 4: కూటమి అభ్యర్థిగా రాజానగం నియోజకవర్గం నుంచి ఎన్నికల బరిలో నిలిచిన బత్తుల బలరామకృష్ణ 34,048 ఓట్ల ఆధిక్యతతో వైసీపీ అభ్యర్థి జక్కంపూడి రాజాపై విజయం సాధించారు. అనంతరం నన్నయ వర్శిటీలోని లెక్కింపు కేంద్రంలో ఎమ్మెల్యేగా ధ్రువపత్రాన్ని సతీమణి వెంకటలక్ష్మితో కలిసి రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో ఎ.చైత్రవర్షిణి చేతుల మీదుగా మంగళవారం బత్తుల స్వీకరించారు. నియోజకవర్గంలో 2,16,491 మంది ఓటర్లకుగానూ 216 పోలింగ్ కేంద్రాల్లో 1,89,503 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే మరో 1435 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేశారు. దీంతో నియోజకవర్గంలో ఓటు వేసిన వారి సంఖ్య 1,90,938కు చేరింది.

అనపర్తి ఎమ్మెల్యేగా నల్లమిల్లి విజయం

అనపర్తి, జూన్ 4: అనపర్తి నియోజకవర్గానికి రెండోసారి ఎమ్మెల్యేగా 20,850 ఓట్ల మెజారిటీతో నల్లమిల్లి రామకృష్ణారెడ్డి విజయం సాధించారు. మంగళవారం జరిగిన కౌంటింగ్‌లో 17రౌండ్లలో ప్రత్యర్థి వైసీపీ అభ్యర్థి డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డికి రెండు రౌండ్లలో స్వల్ప మెజారిటీని ఇచ్చి, 15 రౌండ్లలో తిరుగు లేని ఆధిక్యాన్ని సాధించారు. పోస్టల్ బ్యాలెట్లలో కూడా మెజారిటీ సాధించి విజేతగా నిలిచారు. అనపర్తి మండలం మినహా బిక్కవోలు, రంగంపేట, పెదపూడి మండలాల్లో భారీ మెజారిటీని కైవసం చేసుకున్నారు. ఎన్నికల్లో విజయం అనంతరం అనపర్తి చేరుకున్న నల్లమిల్లికి అభిమానులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. స్థానిక దేవీచౌక్ నుంచి భుజాలకు ఎత్తుకుని మోశారు. అనంతరం కెనాల్ రోడ్డులోని అంబేద్కర్, జ్యోతిరావుపూలే విగ్రహాలకు ఆయన నివాళులర్పించారు. కాగా రాజమహేంద్రవరం ఎంపీగా విజయం సాధించిన దగ్గుబాటి పురందేశ్వరి దంపతులను అనపర్తి ఎమ్మెల్యేగా ఎన్నికైన రామకృష్ణారెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అప్పై ఆమె కూడా నల్లమిల్లికి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

నల్లమిల్లికి పలువురి అభినందనలు

అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన నల్లమిల్లికి రామవరంలో ఆయన నివాసానికి చేరుకున్న ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అనపర్తి శాఖ వైద్యులు డాక్టర్



తేతలి సత్యనారాయణరెడ్డి ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ తాడి రామగుర్రెడ్డి, డాక్టర్ సాగర్, సాయి వెంకట కృష్ణారెడ్డి, డాక్టర్ రమాదేవి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తా:

అనపర్తిలో ఆదెమ్మ రాజ్యాంగానికి తెరపడిందని, ఇకపై ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తానని రామకృష్ణారెడ్డి అన్నారు. స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటి వరకు సామంత రాజుల పాలన జరిగిందని నేటితో ఈ అంకానికి తెరపడిందన్నారు. అంబేద్కర్ రాజ్యాంగానికి అనుగుణంగా ప్రజల అభీష్టం మేరకు పాలన అందిస్తానన్నారు. పట్టాలు తప్పిన అభివృద్ధిని పట్టాలెక్కిస్తానన్నారు.

లక్ష్మీగణపతికి పూజలు

బిక్కవోలు, జూన్ 4: నల్లమిల్లి రామకృష్ణారెడ్డి గెలుపు విషయం ఖాయమైన వెంటనే ఆయన భార్య మహాలక్ష్మి, కుమారుడు మనోజ్, కుమార్తె డాక్టర్ సనాతినితో కలసి బిక్కవోలు లక్ష్మీగణపతిని దర్శించి ప్రత్యేక పూజలు జరిపారు. తనకు సీటు రాకుండా ఎంత మంది అడ్డుపడినా లక్ష్మీగణపతి దయ వల్లే తనకు సీటు వచ్చిందని, అలాగే ఈవిజయాన్ని తమ తండ్రి మూలారెడ్డి గారికి అంకిత మిస్తున్నానన్నారు. అనంతరం కార్యకర్తలు ఏర్పాటు చేసిన కేకు కట్ చేసి వారికి తినిపించారు. అనంతరం కూటమి నాయకులు, కార్యకర్తలు గ్రామంలో ర్యాలీ జరిపారు. కార్యక్రమంలో పాలచర్ల శివప్రసాద్‌చౌదరి, పల్లి వాసు, ఇందల వీరబాబు, పవన్‌కుమార్‌రెడ్డి, చాగంటి సాయిబాబారెడ్డి, జంపా రమణ, గొర్రెల త్రిమూర్తులు, గుణ్ణం రమేష్‌చౌదరి పాల్గొన్నారు. అలాగే బలభద్రపురంలో నల్లమిల్లి వెంకటసుబ్బారెడ్డి, ఇళ్లపల్లిలో తనుకు శ్రీధర్, రంగాపురంలో కానేటి అప్పలస్వామి, ఊలపల్లిలో తొండాపు సురేష్‌కుమార్‌రెడ్డి, పందలపాకలో పడాల చినబుజ్జి, కొంకుదురులో కొవ్వూరి వేణుగోపాలరెడ్డి, చింతా శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో రామకృష్ణారెడ్డి విజయం పట్ల సంబరాలు జరుపుకున్నారు.


గెలుపు సంబరాలు

రంగంపేట, జూన్ 4: నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా నల్లమిల్లి రామకృష్ణారెడ్డి గెలుపొందిన సందర్భంగా టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆళ్ల గోవింద్ ఆధ్వర్యంలో వడిశలేరులో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం కేక్ కోసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రామకృష్ణారెడ్డి గెలుపుకు కృషి చేసిన ప్రతి టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు గోవింద్ కృతజ్ఞతలు తెలిపారు.

సినిమా గైడ్

(రాజమహేంద్రవరం)

శ్యామల	: గంగం గణేశా
సూర్యామినీ	: మిస్టర్ అండ్ మిసెస్ మహి
సూర్యాప్యాలస్	: భజే వాయువేగం
స్వామి	: భజే వాయువేగం
శివజ్యోతి	: లవ్ మీ
అనుశ్రీ(సాయికృష్ణ)	: హిట్‌లిస్ట్
రాజా	: గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి
ఊర్వశి	: ఆ ఒక్కటీ అడక్కు
రంభ	: రాజుయాదవ్
మేనక	: బాక్
అప్సర	: గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి
కుమారి	: గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి
వీఎస్ మహల్(నామవరం)	: గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి
మురళీకృష్ణ(ధవళేశ్వరం)	: గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి
వెంకటసూర్య(కడియం)	: గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి
సత్యగౌరి (అనపర్తి)	: బాక్
సూర్యశ్రీ (అనపర్తి)	: ఆ ఒక్కటీ అడక్కు
ఫార్చ్యూన్ సినిమాస్(రాజానగరం)	: గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి
రామకృష్ణ(కోరుకొండ)	:
గీతాసినిమాస్ (సీతానగరం)	:
శ్రీనివాస (గోకవరం)	: కృష్ణమ్మ
టీడీ సినీ మ్యాక్స్ (గోకవరం)	: కింగ్‌డమ్ ఆఫ్ ద ప్లానెట్ ఆఫ్ ది ఏప్స్
లలితామహల్(రంపచోడవరం)	: గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి
నవయుగ(చింతూరు)	: ఆ ఒక్కటీ అడక్కు



ప్రభంజనం

ఏపీ తీర్పు @ 2024

ఊపిరి పీల్చుకున్న పోలీసులు

● ఫలించిన ఎస్పీ వ్యూహం.. సిబ్బంది కష్టం

రాజమహేంద్రవరం, జూన్ 4(ఆంధ్రజ్యోతి): ఎన్నికల నేపథ్యంలో మూడు నెల ల నుంచీ విశ్రాంతి అనే మాట మరిచిన ఖాకీ యూనిఫాంలు కాస్త ఊపిరి పీల్చు కున్నాయి. ఎన్నికల ప్రక్రియలో పోలింగ్, కౌంటింగ్ రోజులు అత్యంత కీలకమైనవి. పైగా రాష్ట్రంలో వైసీపీ అరాచకాల నేపథ్యంలో మరింత టెన్షన్ పుట్టకొంది. దీంతో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లుచేశారు. ఎస్పీ జగదీశ్ వ్యూహం, సమన్వ యం.. సిబ్బంది సహకారం కలిసి ప్రశాంత జిల్లా అనే పేరును నిలబెట్టాయి. కట్టుదిట్టమైన భద్రతతో ఎక్కడా పట్టుసడలకుండా వ్యవహరించడంలో యంగ్ ఐపీఎస్ జగదీశ్ విజయం సాధించారు. వార్ వన్ సైడ్ కావడం, కూటమికి తిరుగులేని విజయం దక్కడంతో ఐదేళ్ల నుంచీ మనసులో నలిగిపోయిన భావో ద్వేగం ఒక్కసారిగా బయటకి వచ్చింది. ఆ ఆనందంతో అక్కడక్కడా చిన్నపాటి బా ణాసంచా కాల్పులు వినిపించాయి. చెదురుమదురు ఘటనలను విశ్లేషణ చేసి అవసరమైతే కేసులు కట్టాలని పోలీసులు యోచిస్తున్నారు. భద్రతాపరంగా సంయమనం పాటించి పోలీసులకు సహకరించిన ప్రజలకు, అభ్యర్థులకు కృతజ్ఞతలు చెబుతున్నామని ఈ సందర్భంగా ఎస్పీ జగదీశ్ పేర్కొన్నారు.



జేసీ నుంచి ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న ఎమ్మెల్యే విజేత గోరంట్ల



ఎన్నికల అధికారిణి మాధురి నుంచి ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న నల్లమిల్లి



ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న ఎమ్మెల్యే విజేత దాట్ల బుచ్చిబాబు



ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న అమలాపురం కూటమి అభ్యర్థి అయితాబత్తుల



ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న కొత్తపేట కూటమి అభ్యర్థి సత్యానందరావు



ఆర్వో నుంచి ధ్రువీకరణ పత్రం స్వీకరిస్తున్న ఆదిరెడ్డి శ్రీనివాస్



ఆర్వో చైత్రవర్షిణి నుంచి ధ్రువీకరణపత్రం అందుకుంటున్న విజేత బత్తుల



ఆర్వో నుంచి ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న రామచంద్రపురం కూటమి అభ్యర్థి వాసంశెట్టి సుభాష్



ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న మండపేట కూటమి అభ్యర్థి వేగుళ్ల



ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న పిఠాపురం విజేత గిడ్డి సత్యనారాయణ



ధ్రువీకరణపత్రం అందుకుంటున్న రాజోలు ఎమ్మెల్యే విజేత దేవ వరప్రసాద్



ధ్రువీకరణపత్రం అందుకుంటున్న రంపచోడవరం ఎమ్మెల్యే విజేత శిరీషాదేవి



ఆర్వో నుంచి ధ్రువీకరణపత్రం అందుకుంటున్న కొవ్వూరు ఎమ్మెల్యే విజేత ముప్పిడి



ఆర్వో నుంచి ధ్రువీకరణపత్రం అందుకుంటున్న నిడదవోలు ఎమ్మెల్యే విజేత దుర్గేష్



రిటర్నింగ్ అధికారి నుంచి ధృవీకరణ పత్రాలు అందుకుంటున్న మద్దిపాటి



ప్రజాస్వామ్య పంచ్

ఒకే ఒక్క చాన్స్ అంటూ ఐదేళ్లు వంచన చేసిన జగన్ పాలనపై ప్రజా స్వామ్య బటన్ జనం పంచ్‌లు కురిపించారు. రాజకీయ నియంతలకు చరిత్రలో గుర్తుండి పోయేలా బుద్ధి చెప్పారు. వైనాట్ 175 అంటూ విర్రవీగిన బరితెగింపునకు తెరదించేశారు. ఓటుతో చాచి కొడితే అధికారంతోపాటు ప్రతిపక్షం హోదా కూడా గాలిలో కలిసిపోయింది. జగన్ అధికారం చేపట్టిన మరుసటి రోజున ప్రజావేది కతో మొదలు పెట్టిన విధ్వంసం రాజధాని అమరావతినీ నాశనం చేసింది. మూడు రాజధానులంటూ మూడు ముక్కలాటతో అధికారం గడిపేశారు. చివరకు రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారు. ప్రతి రంగాన్నీ కెలికిపడేశారు.

(రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి)

● పంకా పరార్.. గాలోరు గల్లంతు
● బటన్‌తోనే జగన్నాటకానికి తెర ● జిల్లాలో టీడీపీకి ఓట్ల వరద
● ఇదో చరిత్రే కాదు కేస్ స్టడీ

రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చేశారు. తెల్లారితే అప్పు పుడితేనేగానీ ప్రభుత్వం నడవలేని దుస్థితిని తీసుకొచ్చారు. తొలిసారిగా ప్రభుత్వోద్యోగులు జీతం మహాప్రభో అనే పరిస్థితి తీసుకొచ్చారు. అంగన్వాడీలతోసహా అందర్నీ రోడ్డెక్కించిన ఘనత జగన్‌కే దక్కుతుంది. వారిపై దాష్టీకానికి తెరతీశాడు. అమరావతిని నాశనం చేయడంతో పాటు ఐటీ కంపెనీలు పారిపోయేలా చేశాడు. దీంతో ఐటీ చదివిన పిల్లలు పొట్టచేత పట్టుకుని ఉపాధి వెతుక్కుం టూ పొరుగు రాష్ట్రాలకు వెళ్లాల్సిన పరిస్థితి వచ్చింది. ఐదేళ్లలో ప్రభుత్వ ఉద్యోగాలకు ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదు. అధికారం చివరిలో మెగా డీఎస్సీ అంటూ మెగా దగా చేశాడు. పోలీసుశాఖను తన సొంత పనులకు, ప్రతిపక్షాలపై అక్రమ కేసులు బనాయించడానికి వాడు కున్న జగన్ పోలీసులకు సరెండర్ లీవు డబ్బులు కూడా ఇవ్వకుండా ఇబ్బంది పెట్టాడు. బందోబస్తులకు వెళ్లేప్పుడు ఇచ్చే అడ్వాన్సు టీఏలనూ ఎత్తేశాడు. జగన్ ఐదేళ్ల పాలనలో ఒక్కటంటే ఒక్కటీ చెప్పుకోదగిన పరిశ్రమలు రాలేదు. జిల్లాలోని రాజమహేంద్రవరం సిటీ, రూరల్‌కి ఏ రకమైన మేలూ జరగలేదు. మిగతా ఐదు అసెంబ్లీ సెగ్మెంట్లలో అభివృద్ధి మాటేలేదు. పైగా కొండలూ, గుట్టలు, చెరువులూ వంటి ప్రకృతి వనరులను వైసీపీ నాయకులు మింగేశారు. అక్రమానికి కొత్త భాష్యం చెప్పారు. జిల్లాలో ప్రధా నమైన వ్యవసాయ రంగాన్ని పట్టించుకోలేదు. డొక్కు బస్సులు, గుంతల రోడ్లతో ఐదేళ్లపాటు ప్రజలు నరకం చూశారు. మద్యం పాలసీ అయితే మరీ దారుణం అని చెప్పొచ్చు. మందుబా బుల జేబులను గుల్లచేస్తూ ఆర్థికంగా చితికిపోయేలా చేసింది. నాసిరకం మ ద్యానికి పేదలు బలైపోయారు. లివర్, గుండె, జీర్ణాశయ సం బంధిత వ్యాధులు ఎక్కువై ఆస్పత్రుల పాలయ్యారు. ఆరోగ్యశ్రీ గాడితప్పడంతో బాధితులు అప్పుల్లో మునిగి పోయారు. ఐదేళ్లలో జగన్ ప్రజల మధ్యలోకి వచ్చిన సందర్భంలేదు. మీడియా ద్వారా ప్రజలతో మాట్లాడింది లేదు. సంక్షేమ పథకాలంటూ మహిళ లను ముప్పు తిప్పలు పెట్టాడు. రాజకీయ ఆర్భాటం కోసం సచివాల యాలను, వలంటీరు వ్యవస్థను సృష్టించి ఇబ్బందులకు గురిచేశాడు. ఇవన్నీ ఓ ఎత్తయితే.. చంద్రబాబును జైలుకు పంపించి రాజకీయాల చరిత్రలో హీనుడుగా మిగిలి పోయాడు. రాష్ట్రానికి ఎన్నడూలేని జాడ్యానికి తెరలేపి 53రోజులపాటు చంద్రబా బును మానసిక వేదనకు గురి చేశాడు. ఒక వెకిలిచేష్టల వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేల గురించి అయితే ఎంత తక్కువ చెప్పుకుంటే అంత ఎక్కువ ఆరోగ్యం అనే విధంగా పరిస్థితి దాపురించింది. అసెంబ్లీ పరువును ప్రతిక్షణం తీసేశారు. ఆంధ్రా అంటే ఇతర రాష్ట్రాల వాళ్లు అయ్యో పాపం అంటూ జాలి చూపే స్థాయి కి దిగజార్చేశాడు. ఇలాంటి దుశ్చర్యలు ఎన్నో గుండెల్లో రగిలిపోతున్నా పోలింగ్ రోజు కోసం ఓపికగా ఎదురుచూసిన ఓటరు పీఠం పీకేశాడు. నా వల్ల మంచి జరిగితే ఓటు వేయ ండంటూ ఎన్నికల సమయంలో జగన్ పదే పదే ప్రక టించేవాడు. మంగళవారం ఫలితాలు చూస్తే పూర్తిగా జగన్‌కి జనం మంగళం పాడేశారు. అంటే నీ వల్ల మంచి కాదు.. కీడు చాలా జరిగిందని ఓటుతో మౌ నంగా స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో పాలకులు ప్రజలకు జవాబుదారులుగా కాకుండా జమిందారులుగా విర్రవీగితే తాట తీస్తామని చెప్పకనే చెప్పారు. ఏదేమైనా ఈసారి ఎన్నికల ఫలితాలు కేస్‌స్టడీగా మిగిలిపోతాయనడంలో సందేహంలేదు. గతంలో జరిగిన తప్పు మరోసారి జరగకూడదనుకున్న ప్రజలు టీడీపీని ఓట్లతో నిలువెత్తునా తడిపేశారు. తాము కోరుకున్న 'మార్పు'ను ప్రజలు ప్రభంజనంలా చూపించారు. దీంతో రాష్ట్రం మళ్లీ వెలుగువైపు పయనిస్తుందనే ఆనందం నలుదిశలా వ్యక్తమవుతోంది. జనాలకు భయం గాలిలో కలిసిపోయి బంగారు భవిష్యత్తు కళ్లల్లో కదలాడుతోంది.

పవన్‌కల్యాణ్‌ను పిఠాపురం ప్రజలు ప్రేమతో గెలిపించుకున్నారు

పిఠాపురంలో జనసేన నేత నాగబాబు



చేబ్రోలులో జనసేన పార్టీ కార్యాలయం వద్ద మాట్లాడుతున్న నాగబాబు

పిఠాపురం/గొల్లప్రోలు రూరల్, జూన్ 4: జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌ను పిఠాపురం నియోజకవర్గ ప్రజలు ప్రేమతో అత్యధిక మెజార్టీతో గెలిపించుకు న్నారని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు అన్నారు. ఇది తమపై మరింత బాధ్యత పెంచిందని చెప్పారు. రాష్ట్రంలో నూరుశాతం స్ట్రైకరేట్‌తో ప్రజలు జనసేనను 21కి 21 స్థానాల్లో గెలిపించారని తెలిపారు. అదే విధంగా జనసేన, టీడీపీ, బీజేపీ కూటమిని గెలిపించి రాష్ట్రాభివృద్ధికి బాటలు వేశారని చెప్పారు. పవన్‌కల్యాణ్ 15 ఏళ్ల శ్రమ ఈరోజు ఫలించిందని తెలిపారు. గొల్ల ప్రోలు మండలం చేబ్రోలులోని జనసేన పార్టీ కార్యాలయం, పవన్‌కల్యాణ్ నివాసం వద్దకు మంగళవారం రాత్రి భారీగా జనసైనికులు తరలివచ్చారు. వారందరికీ పవన్ గెలుపు ధ్రువీకరణపత్రాన్ని చూపిస్తూ పవన్‌ను గెలిపించిన వారందరికి అభినందనలు తెలిపారు. 2019లో ఓడిపోయినప్పటికీ బలమైన పునాదులు వేశామని చెప్పారు. గెలుపు కోసం బాధ్యతతో పనిచేసిన టీడీపీ నేత వర్మ, బీజేపీ నేత కృష్ణంరాజు, జనసేన నేతలు మర్రెడ్డి శ్రీనివాస్, వేముల పాటి అజయకుమార్, మహేంద్రరెడ్డి, శంకరగౌడ్, రత్నం, యాతం నగేష్, డాక్ట ర్ పంచకర్ల సందీప్, శశియాదవ్, గంటా స్వరూప, కడలి ఈశ్వరి, కాట్నం విశాలి, పిఠాపురం నాయకులు డాక్టర్ జ్యోతుల శ్రీనివాస్, డాక్టర్ పిల్లా శ్రీధర్, తెలగంశెట్టి వెంకటేశ్వరరావు, జ్యోతుల శ్రీనివాస్, కడారి తమ్మయ్యనాయుడు, చల్లా లక్ష్మి, జ్యోతి తదితరులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.



చేబ్రోలు జనసేన పార్టీ కార్యాలయం వద్ద జనసైనికులకు అభివాదం చేస్తున్న నాగబాబు

ఫలించని ప్రత్యర్థి ఎత్తులు

● ఎత్తుకు పైఎత్తు వేసిన ఓటర్లు
● ఒకే పేరున్న అభ్యర్థులను బరిలో నిలిపిన ప్రత్యర్థులు
● కూటమి అభ్యర్థి అత్యధిక మెజార్టీ గెలుపు

రాజానగరం/దివాన్‌చెరువు, జూన్ 4: సార్వత్రిక ఎన్నికల్లో ఒకే పేరు గల అభ్యర్థులను బరిలో దించి ప్రయోజనం పొందవచ్చని ప్రత్యర్థులు వేసిన ఎత్తులను ఓటర్లు చిత్తు చేశారు. ఓటర్లంటే మీరు అనుకునేంత అమాయకులం కాదంటూ తాము నిర్ణయించుకున్న అభ్యర్థికి ఆచితూచి ఓటు వేశారు. తామూ సిద్ధహస్తులమే అంటూ రాజానగరం నియోజకవర్గ ఓటర్లు నిరూపించుకున్నా రు. తూర్పుగోదావరి జిల్లా రాజానగరం టీడీపీ-బీజేపీ-జనసేన కూటమి అభ్యర్థిగా బత్తుల బలరామకృష్ణ బరిలో నిలిచారు. వీరికి గాజు గ్లాసు గుర్తును ఎన్నికల అధికారులు కేటాయించారు. అలాగే ఇదే పేరు గల స్థానికేతరులైన వేర్వేరు అభ్యర్థులు పోటీ చేశారు. ఈవీఎంలో కూటమి అభ్యర్థికి వరుస సంఖ్య 5లో గాజు గ్లాసు గుర్తు కేటాయించగా, మిగిలిన ఇద్దరు బలరామకృష్ణులకు వరుసగా 6, 7 క్రమంలో గాజు గ్లాసును పోలిన గుర్తులు కేటాయించారు. దీంతో ఓటర్లు తికమక పడి తమకు ప్రయోజనం చేకూరుతుందని ప్రత్యర్థులు భావించారు. కానీ పోలింగ్ జరిగిన మూడు వారాల అనంతరం మంగళవారం జరిగిన ఓట్ల లెక్కింపును పరిశీలిస్తే ప్రత్యర్థులకు నిరాశే మిగిలింది. ఇద్దరు అభ్యర్థుల్లో జాతీయ జనసేన పార్టీ తరపున పోటీ చేసిన బత్తుల బలరామకృష్ణకు 844 ఓట్లు, అలాగే నవరంగ కాంగ్రెస్ పార్టీ తరపున బరిలో నిలిచిన మరో బత్తుల బలరామకృష్ణకు 1091 ఓట్లు లభించాయి. అలాగే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన బత్తుల వెంకటలక్ష్మికి 1075 ఓట్లు వచ్చాయి. అయితే కూటమి అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ ఓట్ల లెక్కింపు మొదటి రౌండ్ నుంచి చివరి రౌండ్ 16 వరకు ప్రతీ రౌండ్‌లోనూ తన ఆధిక్యతను కనబరుస్తూ 34,048 ఓట్లు మెజార్టీతో బత్తుల విజయం సాధించారు. ఇదిలా ఉండగా నోటా కూడా ప్రతి రౌండ్‌లోనూ కొన్ని ఓట్లను సాధిస్తూ వచ్చింది. ఓట్ల లెక్కింపు పూర్తయ్యే సరికి 2975 ఓట్లను సాధించింది. ప్రధాన పార్టీలైన వైసీపీ, కూటమి అభ్యర్థులను మినహాయిస్తే ఎన్నికల బరిలో నిలిచిన మిగిలిన అభ్యర్థులెవరికీ ఇన్ని ఓట్లు లభించకపోవడం గమనార్హం.






విజయానందం : రాజమహేంద్రవరం రూరల్ అభ్యర్థి గోరంట్లకు స్వీట్ తినిపిస్తున్న కుమార్తె శిరీష, రాజమహేంద్రవరంలో ఆదిరెడ్డి శ్రీనివాస్ జైత్రయాత్ర


ప్రజాగ్రహ సునామీలో కొట్టుకుపోయిన నియంత : ముప్పాళ్ల

రాజమహేంద్రవరం, జూన్ 4(ఆంధ్రజ్యోతి): ప్రజా గ్రహ సునామీలో నియంత కొట్టుకుపోయాడని ప్రముఖ న్యాయవాది, ఏపీ పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షు డు ముప్పాళ్ల సుబ్బారావు పేర్కొన్నారు. ప్రజా చైతన్యంతో జగన్ పాలన అంతమైందన్నారు. నాయకుడిగా పనికిరావ ని ఆయనకు ఓటర్లు గుణపాఠం చెప్పారన్నారు. అరాచక పరిపాలన చేసిన ఏ నాయకుడూ ప్రపంచంలో నిలబడల ేదని..ఆంధ్రాలోనూ అదే జరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం బతికిందన్నారు. ఐదేళ్లుగా భయం గుప్పి ట్లో బతికిన ప్రజలు వజ్రాయుధం వంటి ఓటుతో అరా చక పాల కులకు బుద్ధి చెప్పారన్నారు. రూల్ ఆఫ్ లా అమలు జరగకుండా రాజ్యాంగానికి, చట్టాలకు అతీతుల మంటూ విర్రవీగిన వైసీపీ పాలకులకు జనం ఓటుతో గట్టిగా బుద్ధి చెప్పారన్నారు. మంగళవారం వచ్చిన ప్రజా తీర్పు నిశ్శబ్ద విప్లవానికి నిదర్శనమని ముప్పాళ్ల పేర్కొన్నారు.


నీట్ -2024 ఫలితాల్లో తిరుమల ప్రభంజనం



పి.శివ సంపత్ నాయుడు



ఎన్.రాధాకృష్ణ



పి.బేబి అబిజ్ఞ

రాజమహేంద్రవరంరూరల్, జూన్ 4: కేంద్రప్రభు త్వం దేశ వ్యాప్తంగా నిర్వహించిన మెడికల్ ప్రవేశ పరీ క్ష నీట్‌లో రాజమహేంద్రవరం తిరుమల ఐఐటీ అండ్ అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధిం చారని తిరుమల చైర్మన్ నున్న తిరుమలరావు తెలి పారు. విద్యార్థిని పి.బేబి అబిజ్ఞ 720కి 715 మార్కులు సాధించి జాతీయస్థాయిలో 27వ ర్యాంక్, పి.శివ సంపత్ నాయుడు 715 మార్కులతో 46వ ర్యాంక్, ఎన్.రాధాకృష్ణ 710 మార్కులతో 116వ ర్యాంక్, ఇ.లోహిత్ కుమార్ 122వ ర్యాంక్, ఎన్.అనుదీప్ 217వ ర్యాంక్, ఆర్.లహరి 435వ ర్యాంక్, ఎ.హరితేజ 510వ ర్యాంక్, ఎస్.హేమంత్ 557వ ర్యాంక్, జి.ఓంకార్ 670వ ర్యాంక్, వి.రామకృష్ణారెడ్డి 991వ ర్యాంక్, ఎస్.సాకేత్ రాఘవ్ 1004వ ర్యాంక్ ను వివిధ కేటగిరీలలో కైవసం చేసుకున్నారని తెలిపా రు. వెయ్యిలోపు 46 మంది, పది వేలలోపు 89 మంది , 20వేల లోపు 162 మంది, 30 వేలలోపు 212 మంది ర్యాంకులు సాధించారని ,240 మంది పైబడి విద్యార్థులు ఎంబీబీఎస్ సీట్లు సాధించారన్నారు. ర్యాంక్‌లు సాధించిన విద్యార్థులను అకడమిక్ డైరెక్టర్ జి. సతీష్ బాబు, ప్రిన్సిపల్ వి.శ్రీహరితో కలిసి అభినందించారు.

2014, 2019 ఎన్నికల్లో పోలైన ఓట్ల శాతం

	2014			2019			
అసెంబ్లీ	పోలైన ఓట్లు	టీడీపీ/బీజేపీ ఓట్లు/శాతం	వైసీపీ ఓట్లు/శాతం	పోలైన ఓట్లు	టీడీపీ ఓట్లు/శాతం	వైసీపీ ఓట్లు/శాతం	జనసేన ఓట్లు/శాతం
1. కాకినాడ సిటీ	1,39,557	76,467(54.79%	52,467 (37.59%)	1,69,950	59,779 (35.17%)	73,890 (43.47%)	30,188 (17.76%)
2. కాకినాడ రూరల్	1,65,338	61,144 (36.98%)	52,096 (31.50%)	1,82,932	65,279 (35.68%)	74,068 (40.48%)	39,247 (21.45%)
3. పిఠాపురం	1,68,613	15,299 (0.09%)	50,431 (0.29%)	1,84,243	68,467 (37.16%)	83,459 (45.29%)	28,011 (15.20%)
4. పెద్దాపురం	1,49,549	75,914 (50.0%)	65,251 (43.61%)	1,60,856	67,393 (41.89%)	63,366 (39.39%)	25,816 (16.04%)
5. ప్రత్తిపాడు	1,48,075	60,280 (40.70%)	63,693 (43.01%)	1,62,836	72,492 (44.51%)	77,103 (47.35%)	6,958 (4.27%)
6. జగ్గంపేట	1,65,417	72,214 (43.65%)	88,146 (53.28%)	1,81,290	70,131 (38.68%)	93,496 (51.57%)	10,649 (5.87%)
7. తుని	1,59,970	66,182 (41.37%)	84,755 (52.98%)	1,74,789	68,443 (39.15%)	92,459 (52.89%)	6,413 (3.66%)
8. రాజమండ్రి సిటీ	1,57,195	79,531 (50.59%)	53,154 (33.81%)	1,66,235	83,702 (50.35%)	53,637 (32.26%)	23,096 (13.89%)
9. రాజమండ్రి రూరల్	1,67,483	87,540 (52.26%)	69,482 (41.48%)	1,87,206	74,166 (39.61%)	63,762 (34.05%)	42,685 (22.80%)
10. రాజానగరం	1,59,873	81,476 (50.96%)	72,589 (45.40%)	1,74,585	58,908 (33.74%)	90,680 (51.94%)	20,847 (11.94%)
11. అనపర్తి	1,73,693	83,398 (48.01%)	82,025 (47.22%)	1,84,596	56,564 (30.64%)	1,11,771(60.54%)	12,842 (6.95%)
12. కొవ్వూరు	1,43,056	74,661 (52.19%)	61,916 (43.80%)	1,50,446	54,644 (35.37%)	79,892 (53.10%)	-
13. నిడదవోలు	1,62,505	81,591 (50.20%)	75,232 (46.29%)	1,66,403	59,313 (35.64%)	81,001(48.67%)	23,073 (13.86%)
14. గోపాలపురం	1,85,003	95,299 (51.51%)	83,759 (45.27%)	1,95,466	74,324 (38.02%)	1,11,785 (57.18%)	-
15. అమలాపురం	1,49,063	76,444 (55.80%)	64,031 (42.95%)	1,67,376	46,349 (27.69%)	72,003 (43.01%)	45,200 (25.62%)
16. ముమ్మిడివరం	1,72,632	98,274 (56.92%)	68,736 (39.81%)	1,89,745	72,975 (38.45%)	78,522 (41.38%)	33,334 (17.56%)
17. కొత్తపేట	1,87,436	87,644 (46.75%)	88,357 (47.13%)	2,01,942	78,607 (38.92%)	82,645 (40.92%)	35,833 (17.74%)
18. రాజోలు	1,34,374	66,960 (49.83%)	62,277 (46.34%)	1,48,192	45,592 (30.77%)	49,239 (33.22%)	50,053 (33.77%)
19. పి గన్నవరం	1,42,024	74,967 (52.78%)	61,462 (29.18%)	1,53,742	45,166 (28.37%)	67,373 (43.82%)	36,259 (23.58%)
20. మండపేట	1,70,859	100,113 (58.59%)	64,099 (37.51%)	1,84,845	78,029 (42.21%)	67,429 (36.47%)	35,173 (19.02%)
21. రామచంద్రపురం	1,59,164	85,254 (53.56%)	68,332 (42.93%)	1,67,428	70,197 (41.92%)	75,365 (45.55%)	18,529 (11.06%)
22. రంపచోడవరం	1,13,158	43,934 (38.82%)	52,156 (46.09%)	1,97,259	59,112 (29.96%)	98,318 (49.84%)	-

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
తూర్పుగోదావరి
జిల్లా వార్తలు
బుధవారం 5 జూన్ 2024 | 1




తూర్పుగోదావరి జిల్లా



గోరంట్ల బుచ్చయ్యచౌదరి	ఆదిరెడ్డి శ్రీనివాస్	నల్లమిల్లి రామకృష్ణారెడ్డి	కందుల దుర్గేష్	బత్తుల బలరామకృష్ణ	ఎం.వెంకటేశ్వరరావు	మద్దిపాటి వెంకటరాజు	వనమాడి కొండబాబు	జ్యోతుల నెహ్రూ	పంతం నానాజీ
రాజమండ్రి రూరల్ : టీడీపీ	రాజమండ్రి : టీడీపీ	అనపర్తి : బీజేపీ	నిడదవోలు : జనసేన	రాజానగరం : జనసేన	కొవ్వూరు : టీడీపీ	గోపాలపురం : టీడీపీ	కాకినాడ : టీడీపీ	జగ్గంపేట : టీడీపీ	కాకినాడ రూరల్ : జనసేన
మెజార్టీ : 64,090	మెజార్టీ : 71,404	మెజార్టీ : 20,850	మెజార్టీ : 34,799	మెజార్టీ : 34,049	మెజార్టీ : 33,946	మెజార్టీ : 26,784	మెజార్టీ : 55,478	మెజార్టీ : 52,775	మెజార్టీ : 71,822

కాకినాడ జిల్లా

కొణిదెల పవన్ కల్యాణ్
జనసేన అధినేత
అసెంబ్లీ : పిఠాపురం
మెజార్టీ : 70,279



నిమ్మకాయల చినరాజప్ప
పెద్దాపురం : టీడీపీ
మెజార్టీ : 40,815

వరుపుల సత్యప్రభ
ప్రత్తిపాడు : టీడీపీ
మెజార్టీ : 38,768

యనమల దివ్య
తుని : టీడీపీ
మెజార్టీ : 15,861

కోనసీమ జిల్లా

ఐ.ఆనందరావు
అమలాపురం : టీడీపీ
మెజార్టీ : 38,628

బండారు సత్యానందరావు
కొత్తపేట : టీడీపీ
మెజార్టీ : 56,479

వేగుళ్ల జోగేశ్వరరావు
మండపేట : టీడీపీ
మెజార్టీ : 44,435

దాట్ల సుబ్బరాజు
ముమ్మిడివరం : టీడీపీ
మెజార్టీ : 38,736

వాసంశెట్టి సుభాష్
రామచంద్రపురం : టీడీపీ
మెజార్టీ : 26,291



దగ్గుబాటి పురంధేశ్వరి - రాజమండ్రి ఎంపీ
పార్టీ : బీజేపీ - మెజార్టీ : 2,39,139



గంటి హరీష్ మాధుర్ - అమలాపురం ఎంపీ
పార్టీ : టీడీపీ - మెజార్టీ : 3,42,196



తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్ - కాకినాడ ఎంపీ
పార్టీ : జనసేన - మెజార్టీ : 2,29,491



కూటమి సునామీ..

గోదారి ఓట్ల వరదలో ఫ్యాన్ గల్లంతు

- అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో వైసీపీని ఛీకొట్టిన జనం
- ఉమ్మడి తూ.గో. జిల్లాలో 22 సీట్లలో ఘోర పరాజయం
- ఎక్కడా కనీస పోటీ కూడా ఇవ్వలేక చతికిలపడ్డ ఫ్యాన్
- కూటమి క్లీన్‌స్వీప్..శపథం నిలబెట్టుకున్న పవన్
- తొలి రౌండ్ నుంచి కూటమి అభ్యర్థుల దూకుడు
- పిఠాపురంలో పవన్‌కు 70వేల పైచిలుకు మెజార్టీ
- తొలిసారి ఎమ్మెల్యేలుగా నెగ్గిన పది మంది అభ్యర్థులు
- మంత్రులు విశ్వరూప్, వేణు, రాజా, వనిత ఓటమి
- ఎంపీ సీట్లు మూడుకు మూడు కూటమి ఖాతాలోనే



గిడ్డి సత్యనారాయణ
పి.గన్నవరం : జనసేన
మెజార్టీ : 33,367

దేవ వరప్రసాద్
రాజోలు : జనసేన
మెజార్టీ : 39,011

ఎం.శిరీషాదేవి
రంపచోడవరం : టీడీపీ
మెజార్టీ : 9,139



ఆనందమానందమాయే : రాజమహేంద్రవరంలో మహిళా కార్యకర్తల పసుపు పండుగ

(కాకినాడ, రాజమహేంద్రవరం, అమలాపురం-ఆంధ్రజ్యోతి)

వైసీపీని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఓటర్లు ఓటుతో ఊచకోత కోశారు. ఫ్యాన్ రెక్కలను కసిగా, కోపంగా విరిచి పారేశారు. పార్టీని నామరూపాల్లేకుండా తొక్కి, నార తీశారు. ఐదేళ్ల అరాచక పాలనను అంత మొందించారు. అధికారం అండతో విర్రవీగిన వైసీపీకి చరమగీతం పాడారు. అధికారంలోకి వచ్చింది మొదలు వేధించడమే పనిగా పెట్టుకున్న ఫ్యాన్‌ను ప్రజలంతా ఓటుతో ఛీకొట్టారు. వైసీపీని కట్టకట్టి బంగాళాఖాతంలో పడేశారు. మళ్లీ తిరిగి లేవకుండా భూస్థాపితం చేసేశారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఏకంగా 22 సీట్లలోనూ వైసీపీని కసిగా ఓడించారు. ప్రతి రౌండ్‌లోను వేలల్లో ఓట్ల ఆధిక్యతతో కూటమి అభ్యర్థులు వైసీపీని కమ్మేసి కుమ్మేశారు. ఫలితంగా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో మొత్తం 22 అసెంబ్లీ సీట్లలోను టీడీపీ కూటమి విజయదుంధుబి మోగించింది. క్లీన్ స్వీప్ చేసేసింది. ఫలితాల ప్రభంజనంలో మంత్రులు విశ్వరూప్, చెల్లుబోయిన వేణు, దాడిశెట్టి రాజా, తానేటి వనిత నలుగురూ ఘోర పరాజయంపాలయ్యా రు. సిట్టింగ్ ఎమ్మెల్యేలను మార్చినచోట సైతం వైసీపీ చిత్తుచిత్తుగా ఓడిపోయింది. అటు టీడీపీ, జనసేన అభ్యర్థులు ఉమ్మడి జిల్లా చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా విజయం సాధించారు. పిఠాపురంలో పవన్ కల్యాణ్ ఏకంగా 70వేలకుపైగా ఓట్ల మెజార్టీ సాధించారు. తొలిసారిగా ఎమ్మెల్యే అయి అసెంబ్లీలో అడుగుపెడుతున్నారు. మరో పది మంది తొలిసారి ఎమ్మెల్యేలుగా గెలిచారు. ఉమ్మడి జిల్లాలో ఏపార్టీకి ఎక్కువ సీట్లు వస్తే ఆపార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందన్న నానుడిని జిల్లా మరోసారి నిజం చేసింది. ఉమ్మడి జిల్లాలో వైసీపీకి ఒక్క సీటు కూడా రానివ్వనన్న పవన్ శపథం ఈ ఫలితాలతో నెరవేరింది.


మూడుకు మూడు...

ఉమ్మడి జిల్లాలో రాజమహేంద్రవరం, కాకినాడ, అమలాపురం ఎంపీ స్థానాలను కూటమి సునాయాసంగా గెలుపొందింది. ఆరంభం నుంచి రాజమహేంద్రవరం బీజేపీ ఎంపీగా పురందేశ్వరి భారీ మెజార్టీతో ముందుకుసాగారు. 2,39,139 ఓట్లతో అఖండ విజయం సాధించారు. కాకినాడ నుంచి జనసేన ఎంపీగా తంగెళ్ల ఉదయశ్రీనివాస్ 2,23,783 ఓట్లతో విజయ దుంధుబి మోగించారు. అమలాపురం టీడీపీ ఎంపీగా గంటిహరీష్ మాధుర్ రికార్డు స్థాయిలో 3,35,673 ఓట్లతో గెలిచారు.ఈ మూడు పార్లమెంట్ స్థానాల్లో వైసీపీ ఎంపీ అభ్యర్థులు కనీస పోటీ ఇవ్వలేకపోయారు.నాలుగోసారి కాకినాడ వైసీపీ ఎంపీ టికెట్ దక్కించుకుని బరిలోకి దిగిన చలమశెట్టి సునీల్‌కు ఈ సారి కూడా అదృష్టం కలిసిరాలేదు. వరుసగా నాలుగోసారి ఓడిపోయారు. అమలాపురం నుంచి రాజోలు అసెంబ్లీ టికెట్ ఆశించి చివరకు భంగపడ్డ రాపాక వరప్రసాద్ అయిష్టంగానే అమలాపురం ఎంపీ అభ్యర్థిగా బరిలోకి దిగి కనీస పోటీ ఇవ్వలేక చతికిలపడ్డారు. ఉమ్మడి జిల్లాలో వైసీపీ ఈసారి ఎలాగైనా గెల వాలనే లక్ష్యంతో రూ.800 కోట్ల వరకు వెచ్చించింది. డబ్బుమద్యంతో ఓటర్లను ప్రలోభపెట్టింది. వలంటీర్లను ఉపయోగించి వారి ద్వారా ఓట్లు రాబట్టాలని చూసింది. కానీ ఇవేవీ వైసీపీ దారుణ పరాజయాన్ని ఆపలేకపోయాయి.

ఊచకోత అలా ఇలా లేదు..

అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో సైకిల్ ప్రభంజనం సృష్టించింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాను కూటమిగా కలిసి స్వీప్ చేసింది. జిల్లా ఎన్నికల ఫలితాల చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా అన్ని సీట్లను కైవసం చేసుకుంది. అధికార వైసీపీని మట్టి కరిపించింది. ఓటర్లు సూటిగా, స్పష్టంగా తమ తీర్పును ఏకపక్షంగా ప్రకటించారు. కూటమిని పీఠంపైకి కూర్చోబెట్టారు. ఐదేళ్ల అరాచక పాలనకు చరమగీతం పలికారు. మంగళవారం వెలువడిన ఫలితాల్లో ప్రజల కసి,కోపం స్పష్టంగా కనిపించింది. ఐదేళ్ల కిందట ఒక్క చాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన వైసీపీ అడుగడుగునా ప్రతిపక్షాలను, ప్రజలను వేధిస్తూ, వేటాడుతూ పాలన సాగించింది. ఇన్నేళ్లు భరించిన ఉమ్మడి జిల్లా ప్రజలు ఓటుతో ఫ్యాన్‌ను ముక్కలు ముక్కలు చేసి మూలకు విసిరేశారు. ఉదయం 8.30 గంటలకు కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాల్లో ఈవీఎంల కౌంటింగ్ ప్రారంభమైనప్పటి నుంచి టీడీపీ,జనసేన అభ్యర్థులకు స్పష్టమైన మెజార్టీలు మొదలయ్యాయి. మెజార్టీలు అడుగడుగునా ప్రతి రౌండ్‌కు వేలల్లో చేరాయి.

పవన్‌కు ఓట్ల ప్రభంజనం...



పిఠాపురం నుంచి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ భారీ మెజార్టీతో విజయం సాధించారు. తనను గెలిపించి అసెంబ్లీకి పంపించాలని నియోజకవర్గంలో పలుసార్లు పవన్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో పిఠాపురంలో ఓటర్లు పవన్‌కు బ్రహ్మ రథం పట్టారు. ఏకంగా 70,279 ఓట్ల మెజార్టీతో పవన్‌ను గెలిపించారు. ఇక్కడ పవన్‌ను ఓడించడానికి అధికార వైసీపీ ఓటర్లకు రూ.3వేల చొప్పున పంపిణీ చేశారు.మద్యం ఏరులై పారించింది.కడప బృందాలను మోహరించింది. దీంతో ప్రజల్లో వైసీపీ తీరుపై ఏవగింపు కలిగింది.ఆఖర్లో ముద్రగడను ప్రయోగించడం,సీఎం జగన్ వచ్చి పిఠాపురంలో సభ ఏర్పాటు చేయడం, ఎమ్మెల్యే అభ్యర్థి వంగా గీత మొసలి కన్నీరు కార్చడం వంటివన్నీ ప్రజలు ఛీకొట్టారు.అటు సీటు త్యాగం చేసిన మాజీ ఎమ్మెల్యే వర్మ పవన్ కోసం గట్టిగా పనిచేశారు.బూత్‌స్థాయిలో పార్టీ క్యాడర్‌ను జనంలోకి వెళ్లేలా చేయడంతో పాటు తను సైతం కుటుంబంతో కలిసి ప్రచారం చేశారు.మరో పక్క తనను గెలిపిస్తే పిఠాపురాన్ని భారీగా అభివృద్ధి చేస్తానని పవన్ అజెండా ప్రకటిం చారు.ఇవన్నీ ప్రజల్లో పవన్‌కు భారీ మద్దతు లభించేలా చేసింది.

22 నియోజకవర్గాల్లోనూ కూటమే..

ఉమ్మడి జిల్లాలో ఓట్ల లెక్కింపు మొదలుకాగానే తొలి ఫలితం రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం నుంచి ప్రారంభమైంది. ఇక్కడ టీడీపీ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి తొలి రౌండ్ నుంచే సుమారు వెయ్యి ఓట్ల మెజార్టీతో విజయ ప్రస్థానం ప్రారంభించారు. 20 రౌండ్ల ఈవీఎం ఓట్ల లెక్కింపు ముగిసేసరికి 64,090 ఓట్ల ఆధిక్యతతో విజయం సాధించారు. ప్రత్యర్థి వైసీపీ మంత్రి చెల్లుబోయిన వేణు దారుణంగా ఓడిపోయారు. ఓటమి భయంతో ఈయన్ను రామచంద్రపురం సిట్టింగ్ ఎమ్మెల్యే స్థానం నుంచి తప్పించి ఇక్కడకు తీసుకువచ్చినా వేణుకు ఓటమే గతైంది. రాజమహేంద్రవరం సిటీ నుంచి టీడీపీ అభ్యర్థి ఆదిరెడ్డి వాసు 71,404 ఓట్లతో విజయం సాధించారు. అనపర్తి నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తొలిరౌండ్‌లో కొంత వెనుకబడ్డా ఆ తర్వాత 17వ రౌండ్ వరకు వెనుదిరిగి చూడలేదు. 20,850 ఓట్లతో విజయం సాధించారు. రాజానగరం నుంచి జనసేన అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ 34,049 ఓట్లతో విజయం సాధించారు. నిడదవోలు నుంచి జనసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కందుల దుర్గేష్, కొవ్వూరు నుంచి ముప్పిడి వెంకటేశ్వరరావు గెలిచారు. గోపాలపురంలో కూటమి అభ్యర్థి మద్దిపాటి వెంకటరాజు హోం మంత్రి తానేటి వనితపై విజయం సాధించారు.అమలాపురం అసెంబ్లీ స్థానంలో మంత్రి విశ్వరూప్ కూటమి అభ్యర్థి ఆనందరావు చేతిలో ఓడిపోయారు. తునిలో మంత్రి దాడిశెట్టి రాజా ఓటమిపాలయ్యారు.టీడీపీ అభ్యర్థి యనమల దివ్య ఇక్కడి నుంచి 15,861 ఓట్లతో విజయం సాధించారు. 15 ఏళ్ల తర్వాత తునిలో టీడీపీ విజయం సాధించినట్లయింది. ప్రత్తిపాడు, పిఠాపురం,జగ్గంపేట,గన్నవరం నియోజకవర్గాల్లో వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యేలను తప్పించి వారి స్థానాల్లో వేరే వారికి టికెట్లు ఇచ్చింది. తాజా ఫలితాల్లో వీరంతా దారుణ పరాజయం పాలయ్యారు. మరోపక్క మిగిలిన అన్ని నియోజకవర్గాల్లోను వైసీపీ పూర్తిగా బోల్తాపడింది. కాకినాడసిటీలో వైసీపీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డికి దారుణ పరాభవం జరిగింది. ఈయన టీడీపీ అభ్యర్థి వనమాడి కొండబాబు చేతిలో దారుణంగా ఓడిపోయారు. తొలిరౌండ్ నుంచి ఇక్కడ టీడీపీ ఆధిక్యతలో కొనసాగింది. కొండబాబు మొత్తం 55,478 ఓట్లతో భారీ విజయం సాధించారు. పంతం నానాజీ తన సమీప ప్రత్యర్థి మాజీ మంత్రి కన్నబాబుపై ఏకంగా 72,040 ఓట్ల ఆధిక్యతతో విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో టీడీపీ,జనసేన నుంచి తొలిసారి ఎమ్మెల్యేలుగా పది మంది విజయం సాధించారు. ప్రత్తిపాడు నుంచి వరుపుల సత్యప్రభ, కాకినాడరూరల్ నుంచి పంతం నానాజీ, పిఠాపురం నుంచి పవన్ కల్యాణ్, తుని నుంచి యనమల దివ్య, రాజమహేంద్రవరం సిటీ నుంచి ఆదిరెడ్డి వాసు, రాజానగరం నుంచి బత్తుల బలరామకృష్ణ, పి.గన్నవరం గిడ్డి సత్యనారాయణ, రాజోలు దేవవరప్రసాద్, రామచంద్రపురం టీడీపీ ఎమ్మెల్యేగా వాసంశెట్టి సుభాష్,రంపచోడవరం నుంచి టీడీపీ ఎమ్మెల్యేగా శిరీషాదేవి తొలి ప్రయత్నంలోనే ఎమ్మెల్యేలుగా భారీ మెజార్టీలతో విజయం సాధించారు.

కూటమి అధికారంలోకి రావడం, ఉమ్మడి జిల్లాలో మొత్తం అన్ని స్థానాలను కైవసం చేసుకోవడంతో మంగళవారం మధ్యాహ్నం నుంచే జిల్లావ్యాప్తంగా నియోజకవర్గాల్లో టీడీపీ, జనసేన నేతలు సంబరాలు చేసుకున్నారు. పెద్దఎత్తున బాణసంచా కాల్చారు. కేకులు కోసి ఆనందం పంచుకున్నారు. అటు టీడీపీ, జనసేన అభ్యర్థులు కౌంటింగ్ కేంద్రాల్లో తమ విజయం అనంతరం అనుచ రులతో కలిసి సంబరాలు చేసుకున్నారు. స్వీట్లు పంచుకున్నారు. డప్పులతో నాట్యాలు చేశారు. పిఠాపురంలో పవన్ విజయం సాధించడంతో నియోజకవర్గవ్యాప్తంగా సంబరాలు మిన్నంటాయి. గొల్లప్రోలు నివాసంలో పవన్,నాగబాబు కుటుంబ సభ్యులు ఫలితాలను టీవీలో వీక్షించారు. పవన్ విజయం సాధించిన వెంటనే అంతా సంబరాలు జరిపారు.

తూర్పుగోదావరి

• రాజమహేంద్రవరం సిటీ/ రూరల్ • రాజానగరం • అనపర్తి • కొవ్వూరు • నిడదవోలు • గోపాలపురం

గ్రామాల్లో 144 సెక్షన్

తాళ్లపూడి, జూన్ 4: ఓట్ల లెక్కింపు, ఎన్నికల ఫలితాల దృష్ట్యా మండలంలో అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఉండేందుకు గాను ఎన్నికల కమిషన్ సెక్షను 144 అమలు చేయడంతో మండలమంతా చాలా నిశ్శబ్దంగా ఉంది. అయినప్పటికీ పెద్దేవం సినిమా హాల్ సెంటరులో కొందరు పార్టీ జెండాలతో హడావుడి చేస్తున్నారనే ఫిర్యాదుతో పోలీసులు ఆ ప్రాంతానికి వెళ్లి పరిస్థితిని చక్కబరిచారు. కాగా వేగేశ్వరపురంలో ఒక పోలీస్ పికెట్ ఏర్పాటు చేయగా రెండు స్ట్రైకింగ్ ఫోర్స్‌లు పర్యటించాయి.

చిన్నమ్మకు గోదారోళ్ల పట్టం

- రాజమండ్రి ఎంపీగా పురందేశ్వరి ఘన విజయం
- తొలి నుంచీ స్పష్టమైన ఆధిక్యంతో దూసుకుపోయిన వైనం
- సమీప ప్రత్యర్థి గూడూరి శ్రీనివాస్‌పై
- 2,39,139 ఓట్లతో బంపర్ మెజారిటీ



కలెక్టర్ నుంచి ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న పురందేశ్వరి

రాజమహేంద్రవరం, జూన్ 4(ఆంధ్రజ్యోతి): చిన్నమ్మకు గోదారోళ్లు పట్టం కట్టారు. ఎన్టీఆర్ కుమార్తెపై ఉన్న అభిమానం ఓట్ల వెల్లువైంది. రాజమండ్రి ఎంపీగా దగ్గుబాటి పురందేశ్వరికి గోదావరి తీరం అద్భుతమైన విజయాన్ని అందించింది. తొలి నుంచి స్పష్టమైన ఆధిక్యం చూపుతూ పురందేశ్వరి దూసుకుపోయారు. ఎక్కడా మడమ తిప్పలేదు. కమలం చరిత్రను తిరగరాసింది. గతంలో రాజమండ్రి పార్లమెంట్ నియోజకవర్గం నుంచీ ఎవరూ సాధించలేని ఆధిక్యాన్ని తన ఖాతాలో వేసుకున్నారు. ఓట్ల లెక్కింపులో భాగంగా సుమారు 35 సార్లు అప్‌టేడ్ చేస్తూ రాగా ఏ ఒక్కసారి కూడా చిన్నమ్మ వెనక్కు తగ్గలేదు. ఆమె ఓట్ల పరుగును సమీప వైసీపీ ప్రత్యర్థి గూడూరి శ్రీనివాస్ ఏ దశలోనూ అందుకోలేకపోయారు. ప్రతిదశలోనూ వేలల్లో ఓట్లు పురందేశ్వరికి జత కలుస్తూ వచ్చాయి. పురందేశ్వరి విజయం ముందు నుంచీ ఊహించిందే అయినా బంపర్ మెజార్టీతో విజయం ఖుషీ అయ్యింది. మహిళగా 1989లో జమున(కాంగ్రెస్) తర్వాత మళ్లీ ఇన్నాళ్లకు పురందేశ్వరి రాజమండ్రి పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల గొంతుకను ఢిల్లీలో వినిపించనున్నారు. అయితే జమున కంటే చిన్నమ్మకు ఇప్పుడు సుమారు ఐదు రెట్ల మెజార్టీ ఎక్కువగా వచ్చింది. పార్టీపరంగా చూస్తే 1998లో గిరజాల వెంకట స్వామి నాయుడు, 1999లో ఎస్‌బీపీబీకే సత్యనారాయణ తర్వాత మళ్లీ 2024లో కమలం చిరునవ్వు చిందించింది.

పురందేశ్వరి జైత్రయాత్ర

ఫలితాల సరళిని పరిశీలిస్తే.. 2014లో తన సమీప అభ్యర్థి బొడ్డు వెంకట రమణ చౌదరి(వైసీపీ)పై మాగంటి మురళీమోహన్(టీడీపీ) 1,67,434 ఓట్లతో విజయం సాధించారు. 2019లో మాగంటి రూప (టీడీపీ)పై మార్గాని భరత్ రామ్(వైసీపీ) 1,21,634 ఓట్లు సాధించారు. వాటన్నిటినీ పురందేశ్వరి తుడిచి పెట్టేశారు. సమీప ప్రత్యర్థి గూడూరి శ్రీనివాస్‌పై 2,39,139 ఓట్ల ఆధిక్యం సాధించారు. చారిత్రాత్మక రాజమహేంద్రవరం పార్లమెంట్ నియోజకవర్గంలో ఇదో చరిత్ర అని చెప్పవచ్చు. ఉదయం ఓట్ల లెక్కింపు మొదలైన కాసేపటికే 5 వేల పైచిలుకు అధిక్యంతో పురందేశ్వరి జైత్రయాత్ర మొదలు పెట్టారు. 10గంటల సమయానికి సమీప ప్రత్యర్థిపై 50 వేలు దాటేసి 11.15 గంటలకు 1,07,031 నమోదు చేసుకున్నారు. మరో గంట అంటే 12 గంటలకు 1,53,210 ఆధిక్యంతో పరుగు సాగించారు. ఆమె ఫలితాల సునామీని చూసి అప్పటికే విజయం ఖాయమనే భరోసా వచ్చేసింది. మధ్యాహ్నం ఒంటి గంటకు మెజార్టీ 2లక్షలు దాటిపోయింది. సాయంత్రం 5గంటల సమ యానికి పుందేశ్వరికి విజయం దక్కిందని ప్రకటించారు. మొత్తం 13,25, 297 ఓట్లు పోలవగా పురందేశ్వరికి 7,26,515(54.82%) 4,87,376 (36.77%) ఓట్లు దక్కాయి. ఇతరులకు 54463, నోటాకు 24435 ఓట్లు పడ్డాయి.

ఎవరికెన్ని ఓట్లు

రాజమండ్రి పార్లమెంట్ నియోజకవర్గంలో నోటాతో కలిపి మొత్తం 13 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. మొత్తం 13,25,297 ఓట్లు పోలయ్యాయి. దగ్గుబాటి పురందేశ్వరి(బీజేపీ) 726515, డా.గూడూరి శ్రీనివాస్ (వైసీపీ) 487376, గిడుగు రుద్రరాజు(కాంగ్రెస్) 32508, గణేశ్వరరావు పరమట(బీఎస్పీ) 20409, బత్తుల బాలరామకృష్ణ(నవరంగ్ కాంగ్రెస్ పార్టీ) 17008, సాలోపంతుల రాఘవేంద్రరావు (స్వతంత్ర) 3278, డా.మేడిసి రత్నారావు(స్వతంత్ర) 3115, మోహనరావు సింగులూరు(జై భారత్ నేషనల్ పార్టీ) 2833, మేడా శ్రీనివాసరావు(ఆర్‌పీసీ సెక్యులర్) 2429, బొమ్మనబోయిన వీఎస్ఆర్ మూర్తి(స్వతంత్ర) 2179, భానుచంద్ర కురువెల్ల (స్వతంత్ర) 1958, జల్లి బాల నవీన(స్వతంత్ర) 1254 ఓట్లు దక్కించుకోగా.. నోటాకు 24,435 ఓట్లు పడ్డాయి. మొత్తం ఓట్లలో 1.84% నోటాకు పోల్ కావడం గమనార్హం.

నేడు ముఖ్యనాయకులు, పదాధికారులతో సమావేశం



పురందేశ్వరికి స్వీటు తినిపిస్తున్న కుమారుడు, కుమార్తె

రాజమహేంద్రవరం అర్బన్, జూన్ 4: రాజమండ్రి ఎంపీగా ఘన విజయం సాధించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరికి మంగళవారం అభినందనలు వెల్లువెత్తాయి. పురందేశ్వరి తన భర్త వెంకటేశ్వరావు, కుటుంబీకులతో కలసి మంగళవారం ఉదయం నుంచి తన నివాసం వద్దనే ఎన్నికల ఫలితాల సరళిని పరిశీలించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన భారీ తెరపై పార్టీ నాయకులు, అభిమానులతో కలిసి ఫలితాలను వీక్షించారు. పోలింగ్ సరళి కూటమికి అనుకూలంగా రావడంతో అక్కడున్న వారిలో ఆనందం వెల్లివిరిసింది.ఈ క్రమంలో పురందేశ్వరికి ఆమె కుమారుడు, కుమార్తె స్వీటు తినిపించి ఆనందం పంచుకున్నారు. పార్లమెంట్ నియోజకవర్గానికి చెందిన ముఖ్యనేతలు, పదాధికారులతో బుధవారం రాజమహేంద్రవరం బీజేపీ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు సమావేశం నిర్వహించనున్నట్టు ఆమె తెలిపారు.పార్టీ నాయకులు రేలంగి శ్రీదేవి, బొమ్ముల దత్తు, అడబాల రామకృష్ణారావు, వీరాంజనేయులు, క్షత్రియ బాలసుబ్రహ్మణ్యసింగ్.. పురందేశ్వరికి అభినందనలు తెలిపారు.

దుర్గేష్ గెలుపుతో విజయోత్సవాలు



తీపర్రులో విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పెరవలి, జూన్4: ఎన్నికల ఫలితాలలో కూటమి అభ్యర్థి విజయం సాధించడంతో మండలంలోని అన్ని గ్రామాల్లో ఉమ్మడి పార్టీ కార్యకర్తలు విజయోత్సవాలు జరుపుకున్నారు. ఎక్కడా ఊరేగింపులు, బాణా సంచా కాల్చరాదని పోలీసులు చెప్పినప్పటికి పట్టించుకోకుండా చాలా గ్రామాల్లో ఊరేగింపులు నిర్వహించి బాణసంచా కాల్చారు. ఉదయం 9గంటల నుంచి టీవీలకు అతుక్కుపోయిన కార్యకర్తలు ఒక్కొక్కటిగా ఫలితాలు వెలువడటంతో కేరింతలు కొట్టారు. దుర్గేష్ కూడా ఊహించని విధంగా సుమారు 34,000 మెజార్టీ సాధించడంతో వారి ఆనందానికి హద్దే లేకుండా పోయింది. మండలంలో 10,930 ఓట్లు మెజార్టీ వచ్చింది. తీపర్రు 819, ఉసులమర్రు 418, పెరవలి 535, కొత్తపల్లి 165, నల్లాకుల వారిపాలెం 398, మల్లేశ్వరం 744, కడింపాడు 224, కానూరు అగ్రహారం 590, ఓట్లు మెజార్టీ సాధించాయి. ఇదిలా ఉండగా కూటమి అభ్యర్థి కందుల దుర్గేష్ ఓట్లను ఇంచుమించు అదే పేరుతో ఉన్న ఇండిపెండెంట్ అభ్యర్థి కంచెర్ల దుర్గేష్ కొల్లగొట్టారు. నవరంగ్ కాంగ్రెస్ తరుపున పోటీ చేసిన అభ్యర్థికి 1668 ఓట్లు దక్కాయి. ఈయన గుర్తు గాజుగ్లాస్ గుర్తుకు దగ్గరగా బకెట్ గుర్తు రావడం, ఈవీఎం బాక్సులో కందుల దుర్గేష్ పేరు పైనే ఆ అభ్యర్థి కూడా ఉండడంతో సుమారు వెయ్యి ఓట్లు వరకు ఆ విధంగా పడినట్లు భావిస్తున్నారు. దీంతో పాటు బీఎస్పీ అభ్యర్థి గుమ్మాపు చిత్రసేనుకు 1260, కాంగ్రెస్ అభ్యర్థి పెద్దిరెడ్డి సుబ్బారెడ్డికి 1490 ఓట్లు, మరో అభ్యర్థి కరుటూరి సత్యప్రసాద్‌కు 1691 ఓట్లు లభించాయి. నోటాకు 2,144 ఓట్లు లభించాయి. ఇంకా మిగిలిన ఆరుగురు అభ్యర్థులకు 500 లోపు మాత్రమే ఓట్లు దక్కాయి.

వైసీపీకి ఏడుపే

- 'తూర్పు'న కూటమి క్లీన్‌స్వీప్
- గోదావరి ఓట్ల వరదలో కొట్టుకుపోయిన వైసీపీ
- బంపర్ మెజార్టీలతో కూటమి అభ్యర్థులు గెలుపు
- ఎంపీగా ఎన్టీఆర్ కూతురు పురందేశ్వరి అఖండ విజయం
- ఏడోసారి గెలిచిన గోరంట్ల బుచ్చయ్యచౌదరి
- తొలిసారి అసెంబ్లీలోకి అడుగుపెడుతున్న
- ఆదిరెడ్డి, మద్దిపాటి, కందుల, బత్తుల
- అనపర్తి నుంచి బీజేపీ ఎమ్మెల్యేగా రామకృష్ణారెడ్డి

(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

ఇది కూటమి సునామీ. ఓటర్లు వరద గోదావరిలా వచ్చి వైసీపీని బంగాళాఖాతంలో కలిపేశారు. జిల్లాలో తెలుగుదేశం-జనసేన-బీజేపీ కూటమి అఖండ విజయం సాధించింది. ఐదేళ్ల పాటు జిల్లాను అస్తవ్యస్తం చేసిన వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు కనుచూపులో కూడా కనిపించకుండాపోయారు. జిల్లాలో మొత్తం వైసీపీ కుదేలైపోయింది. ముందుగా అంచనా వేసిన విధంగానే జిల్లాలో కూటమి అభ్యర్థులంతా విజేతలుగా నిలిచారు. రాజమహేంద్రవరం పార్లమెంట్ స్థానం నుంచి ఎన్టీఆర్ కూతురు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఈ పార్లమెంట్ చరిత్రలోనే ఎవరూ సాధించనంత భారీ మెజార్టీతో గెలుపొందారు. రాజమహేంద్రవరం రూరల్ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి అఖండ విజయం సాధించి, ఏడోసారి అసెంబ్లీలోకి అడుగు పెడుతున్నారు. ఆయన దెబ్బకు రాష్ట్ర మంత్రి చెల్లుబోయిన వేణు కుదేలైపోయారు. ఈ సారి జిల్లా నుంచి యువకులు కూడా అసెంబ్లీలోకి వెళుతున్నారు. రాజమండ్రి సిటీ నుంచి కూటమి(టీడీపీ) ఆదిరెడ్డి వాసు అఖండ విజయం సాధించారు. ఆయన తొలిసారిగా అసెంబ్లీలోకి వెళుతున్నారు. అయన వైసీపీ ఎంపీ మార్గాని భరత్‌ను ఓడించడంతోపాటు అత్యధిక మెజార్టీ సాధించారు. 2019 ఎన్నికల్లో వాసు సతీమణి ఆదిరెడ్డి భవానీ గెలిచిన సంగతి తెలిసిందే. ఆమె కంటే ఎక్కువ మెజార్టీ సాధించి రికార్డు సృష్టించారు. గోపాలపురం నుంచి కూటమి టీడీపీ అభ్యర్థి మద్దిపాటి వెంకట్రాజు కూడా తొలిసారిగా అసెంబ్లీలోకి ప్రవేశిస్తున్నారు. విద్యావంతుడైన వెంకట్రాజు వైసీపీ ప్రభుత్వంలో ఐదేళ్లు మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన తానేటి వనితను కోలుకోని దెబ్బకొట్టారు. అఖండ విజయం సాధించారు. ఇక మరో ఇద్దరు కూడా తొలిసారిగా జిల్లా నుంచి అసెంబ్లీలోకి ప్రవేశిస్తున్నారు. వారికీ రికార్డులు ఉన్నాయి. వారు కూటమికి చెందిన జనసేన ఎమ్మెల్యేలు కందుల దుర్గేష్, బత్తుల బలరామకృష్ణ. జనసేన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడిగా, పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ సభ్యుడిగా, మాజీ ఎమ్మెల్సీగా రాజకీయ అనుభవం ఉన్న కందుల దుర్గేష్ అనివార్య కారణాలు, అనేక సమస్యల మధ్య నిడదవోలు నుంచి పోటీ చేసిన సంగతి తెలిసిందే. ఆయన ఘన విజయం సాధించారు. ఆయన కూడా ఎమ్మెల్యేగా తొలిసారిగా అసెంబ్లీలోకి అడుగుపెడుతున్నారు. ఇక రాజానగరం జనసేన అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ కూడా ఓ రికార్డు సాధించినట్టే. గత ప్రభుత్వం హయాంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల వరకూ ఆయనకు రాజకీయాలతో సంబంధం లేదు. వైసీపీ తరఫున తమ సతీమణిని ఎంపీటీసీగా గెలిపించారు. కానీ కొన్ని రాజకీయ కారణాల వల్ల ఆయన జనసేనలో చేరి కొద్దిరోజుల్లోనే ఓ ఊపు తెచ్చారు. టికెట్ కూడా సాధించడంతోపాటు అక్కడి పట్టు సాధించిన ఎమ్మెల్యే జక్కంపూడి రాజాని ఓడించారు. ఆయన తొలిసారిగా అసెంబ్లీలోకి అడుగుపెడుతున్నారు. ఇంకో ప్రత్యేక విషయం ఏంటంటే జిల్లాలో తొలిసారిగా జనసేన తరఫున నెగ్గిన ఎమ్మెల్యేలుగా కందుల దుర్గేష్‌కు, బత్తుల బలరామకృష్ణకు ఓ రికార్డే. గోపాలపురం మాజీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అదృష్టవంతుడనే చెప్పవచ్చు. అయనకు గోపాలపురం సీటు లేకపోవడంతో, కొవ్వూరు దివాణం పెద్దలు ఆయనను పిలిచి, కొవ్వూరు సీటు ఇప్పించి పోటీ పెట్టారు. ఆయన ఘన విజయం సాధించారు. నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి కూడా అదృష్టం కలసి వచ్చింది. ఆయన సీనియర్ తెలుగుదేశం నాయకుడు అనే సంగతి అందరికీ తెలిసిందే. ఆయన తండ్రి నుంచి టీడీపీ కండువాతోనే ఉండేవారు. ఈ ఎన్నికల్లో కూడా టీడీపీ అధినేత చంద్రబాబు ఆయనకు అనపర్తి టికెట్ ఖరారు చేశారు. కానీ తర్వాత బీజేపీతో పొత్తు వల్ల ఆ స్థానం బీజేపీకి వెళ్లింది. బీజేపీ అక్కడ కృష్ణంరాజు అనే అభ్యర్థిని కూడా ప్రకటించింది. కానీ అన్ని వర్గాల నుంచి రామకృష్ణారెడ్డికి మద్దతు రావడంతోపాటు చంద్రబాబు సలహాతోనే ఆయన బీజేపీ అభ్యర్థిగా బరిలో దిగారు. ఇది కూడా ఆయనకు సానుభూతిని పెంచింది. అఖండ విజయం సాధించారు. జిల్లాలో కేవలం అనపర్తి నుంచి రామకృష్ణారెడ్డి మొదటి రౌండ్లలో కాస్త తక్కువ ఓట్లు వచ్చాయి. అవి కూడా పెద్ద తేడా కాదు. ఇక బిక్కవోలు, రంగంపేట, పెదపూడి మండలాల్లోకి వెళ్లే సరికి ఆయన ప్రతి రౌండ్‌లోనూ విజయపరంపర కొనసాగించారు. ఇక జిల్లాలోని మిగతా అభ్యర్థులంతా మొదటి రౌండ్ నుంచి విజయపథంలోనే ఉండడం గమనార్హం. అనేక మంది పరిశీలకులు ఎవరు గెలిచినా కొద్ది ఓట్ల తేడాతోనే గెలుస్తారని వేసిన అంచనాలన్నీ తలకిందులయ్యాయి. అందరూ బంపర్ మెజార్టీతోనే గెలిచారు.

ఆదిరెడ్డి వాసుకు 71,404 ఓట్ల మెజార్టీ

రాజమహేంద్రవరం సిటీ టీడీపీ కూటమి అభ్యర్థి ఆదిరెడ్డి వాసు అత్యధిక మెజార్టీ సాధించారు. మొత్తం 1,82,151 ఓట్లు పోలవ్వగా, వాసుకు 1,32,291 ఓట్లు లభించాయి. వైసీపీ అభ్యర్థి మార్గాని భరత్‌కు కేవలం 51,887 ఓట్లు లభించాయి. వాసుకు ఏకంగా 71,404 ఓట్ల మెజార్టీ లభించింది. ఇంత మెజార్టీ జిల్లాలో ఎవరికీ రాలేదు. రాష్ట్రవ్యాప్తంగా కూడా ఇది రికార్డేనని చెబుతున్నారు.

గోరంట్లకు 64,090 ఓట్ల మెజార్టీ

ఏడోసారి ఎమ్మెల్యేగా గెలిచిన రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే, సీనియర్ నేత గోరంట్ల బుచ్చయ్యచౌదరి కూడా ఏకంగా 64,090 ఓట్లు మెజార్టీ సాధించారు. రూరల్‌లో మొత్తం 2,02,058 ఓట్లు పోలవ్వగా, గోరంట్ల బుచ్చయ్యచౌదరికి 1,29,068 ఓట్లు రాగా, వైసీపీ అభ్యర్థి, రాష్ట్ర మంత్రి చెల్లుబోయిన వేణుకు కేవలం 64,090 ఓట్లు లభించాయి.

రామకృష్ణారెడ్డికి 20,850 ఓట్ల మెజార్టీ

అనపర్తి బీజేపీ అభ్యర్థిగా గెలిచిన నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి 20,850 ఓట్ల మెజార్టీ లభించింది. ఆయనదో రికార్డుగా చెప్పవచ్చు. రాష్ట్రవ్యాప్తంగా అనేక సర్వేలు ఆయన ఓడిపోతారని చెప్పాయి. కానీ ఘన విజయం సాధించారు. ఇక్కడ మొత్తం 1,96,754 ఓట్లు పోలవ్వగా రామకృష్ణారెడ్డికి 1,05,720 ఓట్లు లభించాయి. వైసీపీ అభ్యర్థి సత్తి సూర్యనారాయణరెడ్డికి కేవలం 84,870 ఓట్లు లభించాయి.

బత్తులకు 34,049 ఓట్ల మెజార్టీ

రాజకీయాల్లోకి కొత్తగా వచ్చిన రాజానగరం కూటమికి చెందిన జనసేన అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ కొద్దిరోజుల్లోనే ప్రజల మన్ననలు పొందారు. అక్కడి ఎమ్మెల్యే జక్కంపూడి రాజాపై ఏకంగా 34,049 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఇక్కడ మొత్తం 1,90,938 ఓట్లు పోలవ్వగా, బలరామకృష్ణకు ఏకంగా 1,05,995 ఓట్లు రాగా, వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే జక్కంపూడి రాజాకు కేవలం 71,946 ఓట్లు వచ్చాయి.



ఆదిరెడ్డి వాసుకు తీపి తినిపిస్తున్న తల్లి వీరరాఘవమ్మ



గోరంట్లకు అభినందనలు తెలుపుతున్న నాయకులు



అనపర్తి విజయోత్సవ సంబరాల్లో నల్లమిల్లి రామకృష్ణారెడ్డి



ఓంశక్తి పీఠంలో బత్తుల దంపతులకు ఆశీర్వచనం చేస్తున్న పండితులు

ముప్పిడికి 33,946 ఓట్ల మెజార్టీ

కొవ్వూరు టీడీపీ అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావుకు 33,946 ఓట్లు మెజార్టీ లభించింది. ఇక్కడ మొత్తం 1,59,111 ఓట్లు పోలవ్వగా, ముప్పిడికి 92,743 ఓట్లు రాగా, వైసీపీ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే తలారి వెంకట్రావుకు కేవలం 58,797 ఓట్లు లభించాయి.

మద్దిపాటికి 26,784 ఓట్ల మెజార్టీ

గోపాలపురం నుంచి గెలిచిన టీడీపీ అభ్యర్థి మద్దిపాటి వెంకట్రాజుకు 26,784 ఓట్లు లభించాయి. ఇక్కడ మొత్తం 2,11,659 ఓట్లు పోలవ్వగా, మద్దిపాటికి 1,14,420 ఓట్లు, వైసీపీ అభ్యర్థి, రాష్ట్ర మంత్రి తానేటి వనితకు 87,636 ఓట్లు లభించాయి.,

దుర్గేష్‌కు 34,799 ఓట్ల మెజార్టీ

నిడదవోలు నుంచి జనసేన అభ్యర్థిగా పోటీ చేసి గెలిచిన కందుల దుర్గేష్‌కు 34,799 ఓట్ల మెజార్టీ లభించింది. ఇక్కడ మొత్తం 1,82,503 ఓట్లు పోలవ్వగా, దుర్గేష్‌కు 1,04,089 ఓట్లు, వైసీపీ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే శ్రీనివాసనాయుడుకు కేవలం 69,990 ఓట్లు లభించాయి.



కొవ్వూరులో విజయోత్సవంలో పాల్గొన్న అచ్చిబాబు, ద్విసభ్య కమిటీ



దేవరపల్లిలో కేక్ కట్ చేస్తున్న జనసేన నాయకుడు సువర్ణరాజు



నిడదవోలులో కూటమి నాయకులు, కార్యకర్తలు విజయోత్సవం

కూటమి విజయం

- ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థులు గెలుపు
- కొవ్వూరు ఎమ్మెల్యేగా ముప్పిడి వెంకటేశ్వరరావు
- వైసీపీ అభ్యర్థి తలారిపై 33,946 ఓట్ల మెజార్టీ

కొవ్వూరు, జూన్ 4: టీడీపీ కంచుకోటలో మరోసారి కూటమి జెండా రెపరెపలాడింది. సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు వైసీపీ అభ్యర్థి తలారి వెంకట్రావుపై అత్యధికంగా 33,946 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. నియోకవర్గంలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు కూటమి ప్రభుత్వానికి పట్టంగట్టారు. వైసీపీ ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత కూటమికి కలిసొచ్చింది. 2019లో గెలుపొందిన తానేటి వనిత కొవ్వూరు నుంచి గోపాలపురం, గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావును కొవ్వూరు మార్చారు. అయినప్పటికీ హోం మంత్రిగా వనిత నియోజకవర్గానికి, ప్రజలకు చేసిందేమీ లేకపోవడంతో కూటమి అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావును ప్రజలు ఎన్నుకున్నారు. రాజమహేంద్రవరం నన్నయ యూనివర్శిటీ ప్రాంగణంలో కౌంటింగ్ నిర్వహించారు. కూటమి అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావుకు 92,743 ఓట్లు, వైసీపీ అభ్యర్థి తలారి వెంకట్రావకు 58254 ఓట్లు పోలయ్యాయి. తలారి వెంకట్రావుపై ముప్పిడి వెంకటేశ్వరరావు 33946 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. పోస్టల్‌బ్యాలెట్‌లోను 480 ఓట్ల ఆధిక్యాన్ని ప్రదర్శించారు.

కూటమిని ప్రజలు ఆశీర్వదించారు: ముప్పిడి

రాష్ట్రవ్యాప్తంగా ప్రజలంతా కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించారని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. కొవ్వూరు నియోజకవర్గంలో 33,946 ఓట్ల మెజార్టీతో గెలుపొందడంతో ఆయనకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కొవ్వూరు సబ్ కలెక్టర్ ఆశుతోష్ శ్రీవాస్తవ ధ్రువీకరణ పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముప్పిడి మాట్లాడుతూ జగన్మోహనరెడ్డి ప్రజావ్యతిరేక విధానాలు, సైకో, తుగ్లక్ పరిపాలనను చూసీచూసి ప్రజలు వన్‌సైడ్‌గా తీర్పు ఇచ్చారన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు, బీజేపీ, జనసేన, టీడీపీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా కూటమి అభ్యర్థులు విజయం సాధించడంతో ద్విసభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణారావు, జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి ఆధ్వర్యంలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు స్థానిక టీడీపీ నియోజకవర్గ కార్యాలయంలో టపాసులు కాల్చారు. ఆంధ్రా షుగర్స్ జేఎండీ పెండ్యాల అచ్చుతరామయ్య (అచ్చిబాబు)కు, కూటమి అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావును సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో అర్బన్ బ్యాంకు చైర్మన్ మద్దిపట్ల శివరామకృష్ణ, సూరపనేని చిన్న, దాయన రామకృష్ణ, వట్టికూటి వెంకటేశ్వరరావు, నాదెళ్ల శ్రీరామ్, అనుపిండి చక్రధరరావు, పొట్రు శ్రీనివాసరావు, మద్దిపాటి సత్యనారాయణ, కేవీకే రంగారావు పాల్గొన్నారు.

తాళ్లపూడి నుంచే జోరు..

తాళ్లపూడి, జూన్ 4: కూటమి అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు భారీ విజయాన్ని సాధించడం తాళ్లపూడి మండలం నుంచే మొదలైంది. సార్వత్రిక ఎన్నికల లెక్కింపులో మొదటిగా తాళ్లపూడి మండలం ఓట్లను లెక్కించారు. ఇక్కడ ఆరు వేల ఓట్లకు పైగా మెజారిటీ సాధించి విజయం వైపు పరుగులు తీసింది. తాళ్లపూడి గ్రామానికి 1317 ఓట్ల మెజారిటీ దక్కింది. వైసీపీకి కంచుకోటగా ఉండే అన్నదేవరపేటలో మెజారిటీని కొల్లగొట్టి ఇరు పార్టీలకు సమాన ఓట్లు రావడంలో యువగళం టీం ప్రత్యేక పాత్ర పోషించింది.

చాగల్లు: కూటమి అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలుపొందడంతో నాయకులు, కార్యకర్తలు విజయోత్సవాలు నిర్వహించారు. చాగల్లులోని రంగా విగ్రహాల వద్ద కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంచారు. బాణసంచా పేల్చారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నాదెళ్ళ శ్రీరామ్‌చౌదరి, కరుటూరి సతీష్, కొఠారు అశోక్‌బాబా, నందిగం శ్రీను, బీజేపీ నాయకులు గ్రంధి రాంబాబు, జుట్టా గణపతి పాల్గొన్నారు. నెలటూరు శ్రీసీతారామస్వామి కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో ఆళ్ల హరిబాబు కేక్ కటింగ్ చేశారు. స్వీట్లు పంచారు. భోజనాలు ఏర్పాటు చేశారు. కేతా సాహెబ్, ఆళ్ళ ఇందిరారాణి, తాళ్ళూరి హరిశ్చంద్రప్రసాద్, నందిగం శ్రీను, యడ్లపల్లి రకారావు పాల్గొన్నారు. మల్లవరంలో జరిగిన కార్యక్రమంలో ఉపసర్పంచ్ కోడూరి కాశిగంగాధరరావు, కంటిపూడి శ్రీరామ్మూర్తి, లకంసాని వీరభద్రరావు పాల్గొన్నారు. అలాగే మండలంలోని పలు గ్రామాల్లో విజయోత్సవాలు నిర్వహించారు.

గోపాలపురంలో మద్దిపాటి విజయ దుందుభి

ప్రత్యర్థి తానేటి వనితపై 26,784 ఓట్ల మెజారిటీ

గోపాలపురం, జూన్ 4: సార్వత్రిక ఎన్నికల్లో నియోజకవర్గం నుంచి కూటమి అభ్యర్థి మద్దిపాటి వెంకట్రాజు విజయదుందుభి మోగించారు. సమీప ప్రత్యర్థి తానేటి వనితపై 26,784 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా బాధ్యతలు స్వీకరించింది మొదలు ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే వరకు అనేక వ్యతిరేకతలు ఆయనను చుట్టుముట్టాయి. మద్దిపాటిని మార్చాలంటూ సొంత పార్టీ నాయకులు, కార్యకర్తలు సాక్షాత్తు చంద్రబాబు కాన్వాయ్‌నే అడ్డుకునే పరిస్థితి నెలకొంది. వాటన్నింటిని అధిగమించి మద్దిపాటి విజయ కేతనం ఎగుర వేయడం విశేషం. నియోజకవర్గంలో మొత్తం 2,42,673 ఓట్లకు గాను 1,79,445 పోలయ్యాయి. ఇందులో మద్దిపాటి వెంకట్రాజుకు 1,14,420 ఓట్లు రాగా తానేటి వనితకు 87,636 ఓట్లు వచ్చాయి. కాగా 10మంది అభ్యర్థులు పోటీ చేయగా మొదటి 8మంది అభ్యర్థులకు డిపాజిట్లు కూడా దక్కలేదు. పోస్టల్ బ్యాలెట్‌లో మద్దిపాటికి 744ఓట్లు రాగా, తానేటి వనిత 487 ఓట్లు పోలయ్యాయి.

మంత్రిని మట్టి కరిపించి..

తానేటి వనిత 2009లో టీడీపీ తరఫున గోపాలపురం నియోజకవర్గంలో సైకిల్ మ్యాండెట్‌పై గెలిచారు. ఆపై వైసీపీలో చేరి 2019 ఎన్నికల్లో కొవ్వూరు నుంచి గెలుపొంది ఐదేళ్లు మంత్రిగా పనిచేశారు. అటువంటి ఆమెతో ప్రస్తుత ఎన్నికల్లో మద్దిపాటి పోటీకి దిగారు. మద్దిపాటి పోరాట ప్రతిమను తట్టుకోలేక అక్కడి ఎమ్మెల్యేగా ఉన్న తలారి వెంకట్రావును కొవ్వూరుకు బదిలీ చేసి అక్కడ ఎమ్మెల్యేగా గెలిచి హోంమంత్రిగా కొనసాగుతున్న తానేటి వనిత గోపాలపురం నియోజకవర్గానికి తరలించారు. ఇద్దరు ప్రత్యర్థుల మధ్య జరిగిన ఎన్నికల యుద్ధంలో మద్దిపాటి విజయం సొంతం చేసుకున్నారు.

సంబరాలు..

గోపాలపురం, జూన్ 4: సార్వత్రిక ఎన్నికల్లో గోపాలపురం కూటమి అభ్యర్థి మద్దిపాటి వెంకట్రాజు గెలుపొందడంతో పలుచోట్ల టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. గోపాలపురంలోని ఉప్పరగూడెంలో బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద మాజీ ఎంపీటీసీ కూనపం ప్రసాద్‌బాబు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేశారు. కార్యక్రమంలో కొడవటి చినవెంకటేశ్వరరావు, రాపాక ఫణికిషోర్, మల్లిపూడి సుబ్బారావు, కొడవటి గంగరాజు, కొడవటి ప్రసాద్ పాల్గొన్నారు.

దేవరపల్లి: మండలంలోని చిన్నాయిగూడెం, దేవరపల్లి, సంగాయిగూడెం గ్రామాల్లో ఎన్టీఆర్ విగ్రహాలకు నివాళులర్పించారు. దేవరపల్లిలో జనసేన నాయకుడు సువర్ణరాజు కట్ చేశారు. కేరింతలు కొడుతూ బైక్‌లపై ర్యాలీ నిర్వహించారు. ఫ్యాన్‌ను బైకులకు కట్టి ఈడ్చుకెళ్లారు. కూటమి నాయకులు మద్దిపాటికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ డి.సువర్ణరాజు, టీడీపీ మండలాధ్యక్షుడు ఆంధ్రా అనీల్, నాయకులు సుంకర దుర్గారావు, గన్నమని హరికృష్ణ, యాగంటి సాయిబాబు, కొండపల్లి దొరయ్య, గద్దే సుబ్రహ్మణ్యం, యాగంటి వెంకటేశ్వరరావు, కరుటూరి శ్రీనివాస్, రాంబాబు, అనిశెట్టి గంగరాజు, అడబాల మణికంఠ, ఓరుగంటి లక్ష్మీపతిరాజు, పెనుమత్స సుబ్బరాజు, కాట్రు బీమరాజు పాల్గొన్నారు.

నల్లజర్ల: సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో మద్దిపాటి వెంకట్రాజు నల్లజర్ల మండలంలో 8,700 ఓట్లు మెజార్టీ కైవసం చేసుకున్నారు. ఓట్ల లెక్కింపు కోసం రాజమహేంద్రవరం వెళ్లిన మద్దిపాటి విజయం సాధించి నల్లజర్ల పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. దీంతో నాయకులు, కార్యకర్తలు ఆయనకు అభినందనలు తెలిపారు. బాణసంచా కాల్చి, బైక్ ర్యాలీలో విజయోత్సవం ఘనంగా జరుపుకున్నారు. చీపురుగూడెంలో కూటమి శ్రేణులు అంబేడ్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచి, బాణసంచా కాల్చారు. ఎంపీటీసీ రావూరి వెంకటరమణ, చెల్లు పెద్దరామన్న, కూసంపూడి వెంకటేశ్వరరావు, మోదుగ సుబ్బారావు, తలంశెట్టి ప్రసాద్, మోహన్, కోరపాటి సుకన్య పాల్గొన్నారు.

కందుల దుర్గేష్ అఖండ విజయం

నిడదవోలు, జూన్ 4: సార్వత్రిక ఎన్నికల్లో కూటమి నియోజకవర్గ అభ్యర్థిగా జనసేన నుంచి పోటీ చేసిన జనసేన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు కందుల దుర్గేష్ అఖండ విజయం సాధించారు. రాజమహేంద్రవరానికి చెందిన కందుల దుర్గేష్‌ను నిడదవోలు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా కూటమి బరిలోకి దింపింది. వైసీపీ అభ్యర్థి జి.శ్రీనివాస్‌నాయుడుపై ఆయన సుమారు 32వేల ఓట్లకు పైగా మెజార్టీతో గెలుపొందారు. నిడదవోలు నియోజకవర్గం ఏర్పడిన తరువాత ఇంత మెజార్టీ సాధించి రికార్డును సాధించారు. ఆయనకు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆర్వీ రమణనాయక్ ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. ఇదిలా ఉండగా ఎన్నికల్లో దుర్గేష్ విజయం సాధించిన సందర్భంగా సాయంత్రం శేషగిరి హాస్పిటల్స్ ఆవరణలో జనసేన, తెలుగుదేశం, బీజేపీ నాయకులు దుర్గేష్ విజయానికి కృషి చేసిన డాక్టర్ కళ్యాణ్‌చక్రవర్తిని అభినందించారు. కూటమి పార్టీల విజయం ప్రజా విజయమని చక్రవర్తి అన్నారు. బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమాల్లో ఆనందం వెంకటేశ్వర్లు, సిటీకేబుల్ ఎండీ నీలం నాగేంద్రప్రసాద్, కొత్తపల్లి బాలు, మద్దుకూరి శ్రీనివాస్, బోగిరెడ్డి రామకృష్ణ, వాకలపూడి వెంకటరత్నం, మద్దుకూరి రాధ తదితరులు పాల్గొన్నారు.

ఉండ్రాజవరం: ఎన్నికల్లో విజయం సాధించిన కందుల దుర్గేష్ వేలివెన్నులో మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావును కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన, కుటుంబ సభ్యులు.. దుర్గేష్‌ను సత్కరించారు. ఉపసర్పంచ్ బూరుగుపల్లి శ్రీనివాసరావు దుర్గేష్‌ను సత్కరించారు. ఈ సందర్భంగా దుర్గేష్, శేషారావు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు 33,304 ఓట్ల ఆధిక్యతతో గెలిపించారని వారికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఎన్నికల సమయంలో అహర్నిశలు కృషి చేశారని కృతజ్ఞతలు తెలిపారు.